విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 29 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | శనివారం | 5 | అక్టోబర్ | 2024 | పేజీలు : 12 | వెల : 2/-

మాజీ అధ్యక్షుడు ట్రంప్‌పై మరో కేసు

వాషింగ్టన్ : అమెరికాలో త్వరలో అధ్యక్ష పదవికి సంబంధించిన పోటీలు జరగబోతున్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మూడవసారి అమెరికా అధ్యక్ష పదవి కోసం బరిలోకి దిగుతున్నాడు. అయితే 2020 చివరిలో జరిగిన పోటీలలో అతను ఓటమిపాలయ్యాడు. ఇక ట్రంప్ పోటీకి దిగుతున్న నేపథ్యంలో అతనిపై ఎన్నో రకాల వివాదాలు లైన్ లైట్లోకి వస్తున్నాయి. 2020 ఎన్నికల ఓటమికి ముందే డోనాల్డ్ ట్రంప్ జార్జియాలో ఫలితాలను తారుమారు చేయడానికి ప్రయత్నించారు అంటూ అతనిపై ఆరోపణ కోర్టు వరకు వెళ్ళింది. ప్రాసిక్యూటర్ వాదన ప్రకారం ఓటర్లను మోసం చేయడానికి ట్రంప్ తప్పుడు వాదనలను ఉపయోగించారు అని తెలుస్తోంది. అంతేకాదు అధికారంలో ఉండడానికి ఆయన మిగతా 2లో..

ప్రధాని పీఠం వైపుగా గడ్కరీ అడుగులు ?

న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ : కేంద్రంలో కీలక మార్పులు సంభవిస్తాయా. పదేళ్లుగా తిరుగులేని రాజ్యం చేస్తున్న నరేంద్ర మోడీ వారసుడి నీడలా ఆయన వెంటనే ఉన్నారా కేంద్రంలో కీలక మార్పులు సంభవిస్తాయా. పదేళ్లుగా తిరుగులేని రాజ్యం చేస్తున్న నరేంద్ర మోడీ వారసుడి నీడలా ఆయన వెంటనే ఉన్నారా. ఈ ప్రశ్నలను బదులు కాలమే చెబుతుంది అని అంటున్నారు. మోడీ వెంట ఉన్నది కేంద్రంలోనూ పార్టీలోనూ కీలకంగా ఉన్నది ఎవరో అందరికీ తెలుసు. ఆయనే అమిత్ షా. అయితే ఆయన కాకుండా మరో నాయకుడు నీడలాగానే ఉన్నారు. ఆయనే మహారాష్ట్రకు చెందిన నేత నితిన్ గడ్కరీ. ఆయన 2010 ప్రాంతంలోనే బీజేపీకి జాతీయ అధ్యక్షుడిగా పనిచేశారు మూడు దశాబ్దాలకు పైగా మిగతా 2లో..

రేవంత్.. మౌనం ఎందుకో!

హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ : ప్రముఖ సినీ నటుడు అక్కినేని నాగార్జున కుటుంబంపై తెలంగాణ అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఆమె వ్యాఖ్యలపై తెలుగు సినీ పరిశ్రమే కాకుండా ఇతర భాషా నటులు సైతం తీవ్ర స్థాయిలో స్పందించారు. చిన్న, పెద్దా నటులు అనే తేడా లేకుండా కొండా సురేఖ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. అంతేకాకుండా ఆమెపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు సొంత పార్టీ కాంగ్రెస్ నేతలు సైతం కొండా సురేఖపై అసహనం వ్యక్తం చేశారు. ఆమెను మంత్రి పదవి నుంచి తొలగించాలనే డిమాండ్లు చేస్తున్నారు. ఒకవైపు నాగార్జున ఆమెపై నాంపల్లి కోర్టులో పరువు నష్టం దావా వేశారు. ఇంకోవైపు బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సైతం కొండా సురేఖకు లీగల్ నోటీసులు ఇచ్చారు. ఇంత జరుగుతున్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించకపోవడం అందరిలో ఆశ్చర్యంతోపాటు విస్మయం కలిగిస్తోంది. సాధారణంగా ఆయన దూకుడు కలిగిన నేత. కాంగ్రెస్ పార్టీలోకి ప్రవేశించిన మిగతా 2లో..

ఆర్డర్.. ఆర్డర్..!

తిరుమల లడ్డూ.. సుప్రీంకోర్టు సంచలన తీర్పు!

లడ్డూ కల్తీ వ్యవహారంపై నిగ్గుతేల్చేందుకు స్వతంత్ర దర్యాప్తు చేయాలని ఆదేశాలు జారీ

దర్యాప్తు బృందంలో కేంద్రం నుంచి ఇద్దరు, రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇద్దరు అధికారులు, ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా నుంచి ఒక అధికారి ఉండాలి

రాజకీయ నాటకాలకు అనుమతి ఇవ్వబోం : సుప్రీం

అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్‌లో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వులు కలిశాయనే ఆరోపణల నేపథ్యంలో కూటమి ప్రభుత్వం సిట్ విచారణకు ఆదేశించిన సంగతి తెలిసిందే. మరోవైపు ఈ వ్యవహారంపై స్వతంత్ర దర్యాప్తు సంస్థ లేదా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, తదితరులు సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు తాజాగా సంచలన తీర్పు వెలువరించింది. ఈ మేరకు అన్ని పక్షాల వాదనలు విన్న సుప్రీంకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. లడ్డూ కల్తీ వ్యవహారంపై నిగ్గుతేల్చేందుకు స్వతంత్ర దర్యాప్తు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. సీబీఐ పర్యవేక్షణలో ఐదుగురు సభ్యులతో దర్యాప్తు చేయాలని పేర్కొంది. ఈ దర్యాప్తు బృందంలో కేంద్రం నుంచి ఇద్దరు, రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇద్దరు అధికారులు, ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా నుంచి ఒక అధికారి ఉండాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. తిరుపతి లడ్డూలో కల్తీ నెయ్యి వ్యవహారం భక్తుల విశ్వాసానికి సంబంధించిన అంశమని సుప్రీంకోర్టు ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేసింది. రాజకీయ నాటకాలకు అనుమతి ఇవ్వబోమని తేల్చిచెప్పింది. గత విచారణలో తిరుమల లడ్డూ తయారీలో ఉపయోగించిన నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసిందన్న ఆరోపణలపై ఆంధ్రప్రదేశ్ మిగతా 2లో..

జగన్-చంద్రబాబు.. డైరెక్ట్ ఎటాక్!

వైసీపీ అధినేత జగన్ కూడా నాలుగు మాసాల యోగ నిద్ర తర్వాత.. ఇప్పుడు కళ్లు తెరిచారు. తాజాగా ఆయన ఉద్యమాలకు మిగతా 2లో..

మీ వేషమేంటి పవన్ ?

ఇతర మతాలు అక్కర్లేదా ? షర్మిల చురకలు..!

అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ : ఏపీలో తిరుమల లడ్డూ వివాదం నేపథ్యంలో నిన్న తిరుపతిలో వారాహి సభ పెట్టి కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేసిన విమర్శల్ని పీసీసీ ఛీఫ్ వైఎస్ షర్మిల తప్పుబట్టారు. అధికారం వచ్చాక పవన్ వేషం, భాష మారిపోయిందన్నారు. ఉన్నత హోదాలో డిప్యూటీ సీఎంగా ఉన్న పవన్ అన్ని వర్గాలకు న్యాయం చేయాల్సిన అవసరం ఉందని, అన్ని మతాల్ని సమానంగా చూడాల్సిన అవసరం ఉందని గుర్తుచేశారు. ఒక మతమే ముఖ్యం అన్నట్లుగా పవన్ మాట్లాడుతున్నారని ఆక్షేపించారు. డిప్యూటీ సీఎంగా ఒక మతానికి చెందిన బట్టలు వేసుకుని డ్యూటీ చేస్తుంటే మిగతా మతాలకు అభద్రతా భావం కలగదా అని షర్మిల ప్రశ్నించారు. జనసేన సెక్యులర్ పార్టీ అనుకునే వాళ్లమని, కానీ ఇప్పుడు రైటిస్ట్ పార్టీ అని అర్థమవుతోందన్నారు ఆరెస్సెస్ సిద్ధాంతాన్ని బీజేపీ అనుసరిస్తుందని, మీరు కూడా అనుసరిస్తున్నారా అని మిగతా 2లో..

సీట్ల పంపకాలపై త్వరగా తేల్చండి

నాన్చొద్దు: శరద్ పవార్

ముంబై : త్వరలో రగనున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలపై అధికార, విపక్షకూటమి దృష్టి పెట్టాయి. ఇప్పటికే సీట్ల పంపకాలపై పలు దపాలు చర్చలు జరిపినా కొలిక్కి రాలేదు. ఈ నేపథ్యంలో ఎన్సీపీ అధినేత శరద్ పవార్ కీలక వ్యాఖ్యలు చేశారు. మహా వికాస్ అఘాడి కూటమి (ఎంవిఎ)లో సీట్ల సర్దుబాటును వీలైనంత తొందరగా పరిష్కరించాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. కూటమిలో ప్రస్తుత సీట్ల కేటాయింపు చర్చలలో తన ప్రమేయం లేదని స్పష్టం చేశారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సీట్ల పంపకాల చర్చల్లో తాను పాల్గొనడం లేదని తెలిపారు. కాబట్టి ఈ విషయాలపై తాను మాట్లాడటం సరికాదు' అని మిగతా 2లో..

దర్యాప్తు సంస్థపై కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ : తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పుడు రేవంత్ రెడ్డికి ఎంతో నమకస్తుడు పొంగులేటి శ్రీనివాసరెడ్డి. ఒకవిధంగా ఇప్పుడు ఆయననే ప్రభుత్వంలో నంబర్ 2 పొజిషన్‌లో ఉన్నారని సచివాలయ వర్గాల టాక్. రేవంత్ తర్వాత ఎక్కువ పనులు ఆయనే చక్కబెడుతున్నారని టాక్. కీలక పొజిషన్లో కొనసాగుతున్న పొంగులేటి ఇంటిపై ఈ మధ్య ఈడీ దాడులు నిర్వహించింది. పెద్ద ఎత్తున ఈ సోదాలు జరిగాయి. రాష్ట్ర పోలీసులకు సైతం ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఢిల్లీ నుంచి 15 ఈడీ బృందాలు వచ్చాయి. ముందుగా జూబ్లీహిల్స్‌లోని పొంగులేటి నివాసంలో సోదాలు నిర్వహించాయి. అలాగే ఆయన కుటుంబసభ్యులు, బంధువుల ఇళ్లలోనూ సోదాలు చేశారు. సీఆర్పీఎఫ్ బలగాలకు భద్రతగా ఏర్పాటు చేసుకొని మరీ సోదాలు చేశారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి కొడుకు హర్షరెడ్డికి సంబంధించిన రాఘవ గ్రూప్ కంపెనీస్ కార్యాలయాల్లోనూ ఈ తనిఖీలు జరిగాయి. రాఘవ గ్రూపాఫ్ కంపెనీస్‌తోపాటు శ్రీనివాసరెడ్డి కుటుంబసభ్యుల ఆర్థిక లావేదేవీలపై ఆరా మిగతా 2లో..

తాజా నివేదిక.. భారత్ ధని"కుల" దేశం !

న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ : భారతదేశంలో ఆర్థిక అసమానతలు గణనీయంగా పెరుగుతున్నాయనే మాట ఎప్పటినుంచో వినిపిస్తున్న సంగతి తెలిసిందే. సంపద అంతా అతితక్కువ మంది చేతుల్లోనే ఉంటుందని.. ఫలితంగా ఆర్థిక అసమానతలు విపరీతంగా పెరుగుతున్నాయని అంటారు. ఈ సమయంలో ఈ అభిప్రాయానికి బలం చేకూరుస్తూ వరల్డ్ ఇన్ ఈక్వాలిటీ ల్యాబ్ తాజాగా ఒక నివేదిక విడుదల చేసింది. సంపద అంతా అగ్రకులాల చేతుల్లోనే ఉన్నట్లు తెలిపింది. అవును... భారత్ లో ఆర్థిక అసమానతలు గణనీయంగా పెరిగాయని చెబుతూ వరల్డ్ ఇన్ ఈక్వాలిటీ ల్యాబ్ ఒక నివేదిక విడుదల చేసింది. ఇందులో భాగంగా.. దేశంలోని బిలియనీర్ సంపదలో సుమారు 90శాతం అగ్రకులాల చేతుల్లోనే కేంద్రీకృతమైందని తెలిపింది. ఇదే క్రమంలో... అంపద పంపిణీకి సంబంధించిన అంశాలను వివరించింది. దేశంలోని బిలియనీర్ల సంపదలో సుమారు 88.4 శాతం అగ్రకులాల మధ్య కేంద్రీకృతమై ఉందని.. అత్యంత అణగారిన వర్గాలలో షెడ్యూల్ తెగలకు (ఎస్టీ) చెందినవారు సంపన్న భారతీయులలో లేరని నివేదిక డేటా వివరణాత్మక విశ్లేషణను అందిస్తోంది. 2018 - 19 ఆల్ ఇండియా డెట్ అండ్ ఇన్వెస్ట్మెంట్ సర్వే ప్రకారం మిగతా 2లో..

(మొదటిపేజీ తరువాయి)

మరో కేసు

నేరపూరిత ప్రవర్తనను ఉపయోగించారు అన్న అభియోగం కూడా ఉంది. ఈ నేపథ్యంలో ఎంతో తీవ్రమైన రీకోచట్ట ఉల్లంఘన కేసును ట్రంప్ పై నమోదు చేశారు. ఓ రకంగా తీసుకుంటే ఈ సంవత్సరం కాలంలో ఇది ట్రంప్ పై నమోదైన నాలుగవ కేసు. ఇప్పటికే ట్రంప్ పై రహస్య దస్తావేజులను తన ఇంట్లో దాచి పెట్టారని, పోర్న్ స్టార్ కు డబ్బులు చెల్లించారని, క్యాపిటల్ భవనంపై తన మద్దతుదారులను ఉసిగొల్పారు అన్న ఆరోపణలతో మూడు కేసులు నమోదయ్యాయి.. అయితే ఈ అభియోగాలపై స్ట్రాంగా రియాక్ట్ అయిన ట్రంప్ బృందం.. 2024 ఎన్నికల్లో ట్రంప్ గెలుపుని జీర్ణించుకోలేక ఎటువంటి అభియోగాలు చేస్తున్నారు అని ఘాటుగా స్పందిస్తుంది. 20201 ఫిబ్రవరిలో ఎన్నికలలో జోక్యంపై ఫుల్టన్ కౌంటీ డిస్ట్రిక్ అటార్నీ దర్యాప్తు ప్రారంభించారు. ఇందులో తప్పుడు వాంగ్మూలాలు, పత్రాల సృష్టి, ఫోర్జరీ, సాక్షాల తారుమా, చట్టబుల్లంఘన లాంటి ఎన్నో విషయాలు వెలుగులోకి వచ్చాయి. మోసపోయిన వైనం.. గతంలో ఎన్నికలు ఓడిపోయిన తర్వాత ట్రంప్ నిరంతరం తప్పుడు సమాచారాన్ని స్ప్రెడ్ చేశారని.. ఈ కారణం చేత అతని మద్దతుదా రులు 2021 జనవరి 6వ తారీఖున ఎస్ క్యాపిటల్ పై దాడి చేశారని ప్రాసిక్యూటర్ వాదించారు. 2024 ఎన్నికలకు కొన్ని వారాల వ్యవధి ఉన్న సమయంలో ఇప్పుడు ట్రంప్ పైన ఈ కేసులు.. వెలుగులోకి వస్తున్న నిజాలు రిపబ్లిక్ శిబిరంలో ఆందోళన సృష్టిస్తున్నాయి. ఈసారి ట్రంప్ గెలుస్తాడా లేదా అన్న విషయం పెద్ద ప్రశ్నార్థకంగా మారింది.

అడుగులు ?

రాజకీయ జీవితం ఆయనది. కేంద్ర మంత్రిగా గత పదేళ్ళుగా కేంద్రంలో పనిచేస్తున్నారు. ఇదిలా ఉంటే 2024 ఎన్నికల తరువాత ఆయనకే ప్రధాని చాన్స్ దక్కుతుందని అంతా అంచనా వేశారు అని ప్రచారం సాగింది. కానీ మోడీ అమిత్ షా ద్వయం వేసిన ఎత్తులకు ఆయన చిత్తు అయ్యారని చెబుతారు. ఏపీ నుంచి చంద్రబాబు బీహార్ నుంచి నితీష్ కుమార్ మద్దతుని పొందడంతో మోడీ సాధించిన విజయం ఆయనకు మూడోసారి ప్రధాని పీఠాన్ని దక్కించింది అని అంటున్నారు. ఇదిలా ఉంటే గడ్కరీ ఇటీవల కాలంలో తన ఆలోచనలను బయట పెట్టుకుంటున్నారు. తనకు ప్రధాని చాన్స్ వచ్చినా విలువలకు కట్టుబడి నో చెప్పాను అని ప్రతిపక్షాలు తనకు సహకరిస్తామని చెప్పినా తాను రాజకీయ విలువలు కలిగిన నేతగా నో చెప్పాను అని కూడా తెలిపారు. ఇలా తరచుగా ప్రధాని పదవి మీద నితిన్ గడ్కరీ మాట్లాడడం ఎండీయే లోపలా బయటా చర్చగా మారింది. నితిన్ గడ్కరీ అంత నిబ్బరంగా ఈ మాటలు చెబుతున్నారు అంటే ఆయన వ్యూహం ఏమిటి వెనక ఎవరు ఉన్నారు అన్న చర్చ కూడా ఉంది. అయితే ఆయంకు నిండుగా ఆరెస్సెస్ దీవెనలు ఉన్నాయని అంటున్నారు. అందుకే ఆయన ఈ విధంగా ధాటీగా మాట్లాడుతున్నారు అని అంటున్నారు. మరో వైపు చూస్తే నితిన్ గడ్కరీని తన పని తాను చేసుకోమని ఆరెస్సెస్ రోడ్ మ్యాప్ ఇచ్చింది అని కూడా ప్రచారం సాగుతోంది. బీజేపీలో వరిష్ఠ నేత ఎల్ కే అద్వానీ, అలాగే సీనియర్ నేత మురళీ మనోహర్ జోషీలను పార్టీ నుంది దూరం పెట్టేందుకు 75 ఏళ్ల వయోపరిమితిని మోడీ ప్రధాని అయ్యాక తెచ్చారు. ఇపుడు అదే 75 ఏళ్ళ కాల పరిమితిని మోడీకే చూపించి ఆయనను తప్పుకోమని ఆరెస్సెస్ కోరే చాన్స్ ఉంది అని అంటున్నారు. 2025 సెప్టెంబర్ 17 నాటికి మోడీకి 75 ఏళ్ళు పూర్తిగా నిండిపోతాయి. దాంతో ఆయన ఆ తరువాత మాజీ ప్రధాని అవుతారా అన్న చర్చ కూడా సాగుతోంది దానికి దారి తీసే రాజకీయ పరిస్థితులు కూడా ఉంటాయని అంటున్నారు. అక్టోబర్ 8న కాశ్మీర్, హర్యానా అసెంబ్లీలకు జరిగిన ఎన్నికల ఫలితాలు వస్తాయి. ఈ రెండు చోట్లా బీజేపీకి ఆశలు లేవు అని అంటున్నారు. ఆ తరువాత జార?ండ్, మహారాష్ట్రలలో కూడా బీజేపీకి ఓటమి తప్పదని చెబుతున్నారు. ఇక ఢిల్లీ, బీహార్ లలో కనుక బీజేపీ ఓటమి పాలు అయితే మోడీ గ్లామర్ పట్ల సొంత పార్టీలోనే డౌట్లు వస్తాయని, దానికి తోడు మిత్రులలోనూ ప్రతిపక్షాలలోనూ కూడా మోడీ టార్గెట్ అవుతారని అంటున్నారు ఆ విధంగా బీజేపీ లో మోడీకి వ్యతిరేకత మొదలైతే కనుక ఆల్టర్నేషన్ గా గడ్కరీని సిద్ధంగా ఆరెస్సెస్ ఉంచింది అని అంటున్నారు. బీజేపీ ఇపుడు గడ్కరీ తో పాటు యూపీ సీఎం యోగీని కూడా లైన్ లో పెట్టింది అని అంటున్నారు. మోడీ వల్ల బీజేపీ ఒక వెలుగు వెలిగింది. ఆయన ఇమేజ్ తగ్గిపోతున్న వేళ బీజేపీని కాపాడుకునే వ్యూహంలో భాగమే ఇదని అంటున్నారు. ఏది ఏమైనా మోడీకి రానున్న రోజులు రాజకీయంగా ఇబ్బందికరమే అవుతాయని అంటున్నారు. చూడాలి మరి ఈ ప్రచారంలో ఎంత నిజం ఉందో.

మౌనం ఎందుకో!

స్వల్పకాలంలోనే తన వాగ్ధాటితో, దూకుడుతో ఏకంగా ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దూకుడుకు చెక్ పెట్టగలిగిన ఏకైక నేతగా రేవంత్ పేరు తెచ్చుకున్నారు. సాధారణంగా బీఆర్ఎస్ నుంచి హరీశ్ రావు, కేటీఆర్, కేసీఆర్.. ఇలా ఏ నేత అయినా విమర్శలు చేస్తే ఆ వెంటనే రేవంత్ రెడ్డి నుంచి కౌంటర్లు మొదలైపోతాయి. కానీ కొండా సురేఖ విషయంలో ఇంత రచ్చ రచ్చ అవుతున్నా రేవంత్ స్పందించకపోవడం హాట్ టాపిక్ గా మారింది. ఓవైపు స్వయంగా కాంగ్రెస్ పార్టీ నేతలే కొండా సురేఖ ఆ వ్యాఖ్యలు చేసి ఉండకూడదని చెబుతుంటే ముఖ్యమంత్రి రేవంత్ స్పందించకపోవడం ఏంటో ఎవరికీ అర్థం కావడం లేదు. పోనీ స్పందించకపోవడానికి తనకు సంబంధం లేదనడానికి వీలు లేదు. రేవంత్ ప్రభుత్వంలో కొండా సురేఖ ఒక మంత్రిగా ఉన్నారు. ఆమెకు మంత్రి పదవిని ఇచ్చింది రేవంత్ రెడ్డే. మరి వివాదం రోజురోజుకూ ముదిరిపాకాన పడుతున్నా దేశ స్థాయిలో ఆమె వ్యాఖ్యలు తీవ్ర వివాదం రేపినా రేవంత్ రెడ్డి స్పందన ఇంతవరకూ లేదు. ఆయనది వ్యూహాత్మక మౌనమా లేక యాదృచ్ఛిక మౌనమా అనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో సీఎం రేవంత్.. స్పందిస్తారా లేదా, స్పందిస్తే ఏం చెబుతారు? కొండా సురేఖను మందలిస్తారా? లేక మంత్రి పదవి నుంచి తప్పిస్తారా అనే చర్చ జరుగుతోంది. వివాదం మొదలై మూడు రోజులవుతున్నా ఇంతవరకు ఆయన స్పందించలేదు. ఇప్పటిదాకా దాని గురించి తెలియదన్నట్టే ఉన్నారు. ఇప్పటికైనా సీఎం రేవంత్ జోక్యం చేసుకుని నష్టనివారణ చర్యలు చేపట్టకపోతే కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా చెడ్డపేరు వస్తుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

ఆర్డర్.. ఆర్డర్..!

ప్రభుత్వం నియమించిన సిట్ దర్యాప్తునే కొనసాగించాలా.. లేక కేంద్రం విచారణ జరిపించాలా అన్న అంశంపై సుప్రీంకోర్టులో విచారణ జరిపిన సంగతి తెలిసిందే. అక్టోబర్ 4న జరగబోయే విచారణలో ఈ విషయాన్ని తేలుస్తామని సుప్రీంకోర్టు గత విచారణ సందర్భంగా ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం సిట్ విచారణను తాత్కాలికంగా నిలిపివేసింది. ఈ నేపథ్యంలో అక్టోబర్ 4న విచారణ జరిపిన సుప్రీంకోర్టు సీబీఐ పర్యవేక్షణలో స్వతంత్ర దర్యాప్తునకు ఆదేశించింది. ఈ మేరకు జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ కేవీ విశ్వనాథన్ లతో కూడిన ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. కేంద్ర ప్రభుత్వం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. తిరుమల బాలాజీకి దేశవ్యాప్తంగా భక్తులు ఉన్నారన్నారు. భక్తులకు అందించే లడ్డూకు ఎంతో ప్రాధాన్యం ఉందన్నారు. లడ్డూ కల్తీపై విచారణ జరపడానికి ఏపీ ప్రభుత్వం నియమించిన సిట్ పై తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. అయితే దర్యాప్తుపై భక్తుల్లో మరింత విశ్వాసం కలిగించేందుకు సిట్ ను సీనియర్ కేంద్ర అధికారి పర్యవేక్షిస్తే బాగుంటుందన్నారు. వైవీ సుబ్బారెడ్డి తరపున కపిల్ సిబల్ వాదనలు వినిపిస్తూ నిష్పాక్షికమైన, స్వతంత్ర దర్యాప్తునకు ఆదేశించాల్సిన అవసరం ఉందన్నారు. ఏపీ ప్రభుత్వం తరపున ప్రముఖ న్యాయవాది ముకుల్ రోహిత్గీ వాదనలు వినిపిస్తూ ఏపీ ప్రభుత్వం 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా సెప్టెంబర్ నెలలో చేసిన ప్రకటనకు, జూలైలో వెలువడిన ఈ కేసు నివేదికకు ఎలాంటి సంబంధం లేదని తేల్చిచెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తయిన సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడారని.. అయితే మీడియా కేవలం నాలుగు లైన్లు మాత్రమే సందర్భానుసారంగా తీసుకుందని ఆయన కోర్టుకు నివేదించారు.

డైరెక్ట్ ఎటాక్!

కూడా పిలుపునిచ్చారు. అన్నట్టుగా వైసీపీ అధినేత జగన్ కూడా నాలుగు మాసాల యోగ నిద్ర తర్వాత.. ఇప్పుడు కళ్లు తెరిచారు. తాజాగా ఆయన ఉద్యమాలకు కూడా పిలుపునిచ్చారు. రోడ్డెక్కాలని క్షేత్రస్థాయి నాయకులకు, కార్యకర్తలకు కూడా పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రజలకు తమ పాలన.. ప్రస్తుత కూటమి పాల నల మధ్య ఉన్న తేడాను డోర్-డోర్ తెలియ జెప్పాలని ఆయన శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ క్రమంలో కీలకమైన నాలుగు అంశాలను జగన్ లేవనెత్తుతున్నారు. వీటిలో ప్రధానంగా వార్షిక బడ్జెట్, సూపర్ సిక్స్ వంటివి వున్నాయి. వీటిని బలంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాల ని ఆయన దిశానిర్దేశం చేశారు. వాస్తవానికి చంద్రబాబు సర్కారుజూలైలోనే వార్షిక బడ్జెట్‌ను ప్రవేశ పెట్టాల్సి ఉంది. కానీ, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏమాత్రం బాగోలేదంటూ.. అప్పట్లో బడ్జెట్ సమావేశాలు అని పెట్టి కూడా.. వాటిని వెనక్కి తీసుకుని.. కేవలం వైసీపీ పాలనలో జరిగిన లోటు పాట్లపై పలు అంశాలకు సంబంధించి శ్వేత పత్రాలను చంద్రబాబు విడుదల చేశారు. వాటిపై చర్చలతోనే సరిపుచ్చారు. ఇక, అక్టోబరులో బడ్జెట్ ప్రవేశ పెడతామని చంద్రబాబు చెప్పారు. కానీ, ఇప్పుడు కూడా ఆ ఊసు ఎక్కడా వినిపించడం లేదు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదనే చంద్రబాబు చెబుతున్నారు. దీంతో ఈ సారి బడ్జట్ ఉండే అవకాశం లేదని తెలుస్తోంది. దీనిని జగన్ తనకు అడ్వాంటేజ్‌గా తీసుకునే ప్రయత్నం చేస్తున్నా రు. ఈ విషయాన్ని ప్రజలకు క్షేత్రస్థాయిలో వివరించి.. ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలన్నది ఆయన వ్యూహంగా ఉంది. దీనిని కూటమి సర్కారు ఎలా ఫేస్ చేస్తుందో చూడాలి. మరో కీలక అంశం.. సూపర్ సిక్స్. రాష్ట్ర ప్రభుత్వం వచ్చి నాలుగు నెలలైనా ఎన్నికల హామీలలో భాగంగా సూపర్ సిక్స్ హామీల అమల్లో విఫలం అయిందనేది జగన్ చెబుతున్న మాట. అయితే.. రాష్ట్రాన్ని ఊడ్చేశారని.. కాబట్టి నిధులు ఎక్కడున్నాయన్నది చంద్రబాబు చెబుతున్న మాట. ఈ రెండు వ్యవహారాలు పరస్పర విరుదమే అయినా.. రాజకీయంగా ఎదురు దాడి చేసుకునేందుకు రెండు పార్టీలకు కలిసి వచ్చిన అంశాలుగా మారాయి. ఈ క్రమంలో దీనిని కూడా ప్రజల మధ్య చర్చకు పెట్టాలనేది జగన్ వ్యూహంగా ఉంది. మరి కూటమి ఎలా ఎదుర్కొంటుందో చూడాలి.

మీ వేషమేంటి పవన్ ?

షర్మిల పవన్ ను ప్రశ్నించారు. మణిపూర్ లో బీజేపీ క్రైస్తవుల ఊచకోత చేస్తే పవన్ ఎందుకు మాట్లాడలేదని నిలదీశారు. మిగతా మతాలు అక్కర్లేదనుకుని పవన్ మాట్లాడుతున్నారన్నారు. " అప్పుడు ఏం చేసారు - తిరుమల లడ్డూ వివాదంపై షర్మిల వ్యాఖ్యలు..!!" అధికారంలోకి వచ్చాక పవన్ కళ్యాణ్ వేషం, భాష రెండు మారాయి..!!మీరా రాహుల్ గాంధీపై మాట్లాడేది అని పవన్ ను షర్మిల ప్రశ్నించారు. రాహుల్ గాంధీ దేశ ప్రజల్లో ఐక్యత, సోదరభావం పెంపొందించడానికి కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకూ భారత్ జోడో యాత్ర చేసారని, అలాంటి వ్యక్తి గురించి మాట్లాడి పవన్ తన స్థాయి దిగజార్చుకున్నారని షర్మిల విమర్శించారు. మరోవైపు తిరుమల లడ్డూ వ్యవహారంపై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నట్లు షర్మిల తెలిపారు. సీబీఐతో స్వతంత్ర దర్యాప్తు చేయించాలని ముందుగా కోరింది కాంగ్రెస్ పార్టీయే అన్నారు. దేవుడి దయతో సుప్రీంకోర్టు కూడా అదే తీర్పు ఇచ్చిందన్నారు. అలాగే సుప్రీంకోర్టు చెప్పినట్లుగా దీన్ని రాజకీయం చేయాల్సిన అవసరం లేదన్నారు.

కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు

తీశారు. అటు పొంగులేటి ఫాంహౌస్ వద్ద కూడా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఏ అంశం కూడా బయటకు పొక్కకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. గత ఫిబ్రవరి 5న హాంకాంగ్‌లో నివాసం ఉండే మహ్మద్ ఫహెర్దీన్ ముబీన్ సింగపూర్ నుంచి చెన్నై వచ్చాడు. అతని నుంచి కస్టమ్స్ అధికారులు విదేశాలకు చెందిన ఖరీదైన వాచీలను స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ రూ.1.73 కోట్లుగా నిర్ధారించారు. ముబీన్‌ను పోలీసులు విచారించగా.. మధ్యవర్తి నవీన్ పేరు చెప్పాడు. నవీన్‌ను ద్వారా పొంగులేటి కొడుకు హర్షరెడ్డికి సుమారు రూ.7కోట్ల విలువ చేసే ఏడు లగ్జరీ వాచీలను చేర్చినట్లు వెల్లడైంది. వాటికి క్రిప్టో కరెన్సీ, హవాలా రూపంలో మనీ ల్యాండరింగ్ జరిగినట్లుగా గుర్తించారు. చెన్నై కస్టమ్స్ అధికారులు నోటీసులు జారీ చేయగా.. మనీ ల్యాండరింగ్ అంశం కావడంతో వారు ఈడీకి కూడా ఫిర్యాదు చేశారు. ఇక అప్పటి నుంచి ఈ వ్యవహారం రాజకీయంగా పెను దుమారం రేపింది. ఇవి ఈడీ దాడులు కావని.. బీజేపీ దాడులని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. బీఆర్ఎస్ నేతలు మాత్రం తనిఖీల్లో వెలుగులోకి వచ్చిన అంశాలను బహిర్గతమహా పరచాలని డిమాండ్ చేస్తూ వచ్చారు. తాజాగా ఇదే అంశంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. పొంగులేటి ఇంట్లో సోదాలు చేసి ఇన్ని రోజులు అవుతున్నా ఈడీ ఇంతవరకు ప్రకటించకపోవడాన్ని తప్పుపట్టారు. మహాసంపన్న తెలంగాణ మంత్రిపై దాడుల తర్వాత ఏంటి ఈ ఈడీ మౌనం?' అని ప్రశ్నించారు. 5 రోజుల తర్వాత కూడా ఎలాంటి చేయకపోవడం ఏంటని నిలదీశారు. ఈ డ్రామా కాస్త బీజేపీ, కాంగ్రెస్ 'అజబ్ ప్రేమ్‌కి గజబ్ కహానీ'లో భాగమేనా అని ప్రశ్నించారు.

త్వరగా తేల్చండి

పేర్కొన్నారు. ఈనెల 7, 8, 9 తేదీల్లో సీట్ల పంపకాలపై జరగనున్న సమావేశాల నేపథ్యంలో పవార్ తన పార్టీ తరపున విజ్ఞప్తి చేశారు. మహారాష్ట్ర ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ఈసారి తమ కూటమి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ కూటమి కుయుక్తులు జనం తెలుసుకున్నారని పేర్కొన్నారు. వీలైనంత త్వరగా సీట్ల పంపాలను కొలిక్కి తీసుకురావాలని తమ కూటమి నేతలను ఆయన కోరారు. ప్రజల మనస్సులోని భావాలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలని ఆయన అన్నారు. ప్రస్తుత రాజకీయ వాతావరణాన్ని ఉపయోగించుకునేవిధంగా వ్యూహాత్మకంగా అడుగుల వేస్తునట్లు తెలిపారు. సీట్ల సర్దుబాటులో ఎన్‌సిపి నుండి జయంత్ పాటిల్, కాంగ్రెస్ నుండి నానా పటోలే , శివసేన-యుబిటి నుండి సంజయ్ రౌత్ వంటి నాయకులతో పాటు పలువురు కీలక నేతలు ఈ సమావేశంలో పాల్గొంటారని శరద్ పవార్ తెలిపారు. ఈ కీలక సమావేశాలలో సీట్ల పంపకాలపై ఓ కొలిక్కి వచ్చే అవకాశం ఉందని చెప్పారు. ఇప్పటికే పలు సమావేశాలు జరిగాయని, కొన్ని ఒప్పందాలు కుదిరాయని, మరికొన్ని చర్చలు పెండింగ్‌లో ఉన్నాయని వెల్లడించారు. కూటమి లక్ష్యాలకు అనుగుణంగా ఏకాభిప్రాయంతో సీటు పంపకాలు జరుగుతాయని , సమిష్టి కృషితో అధికారంలో వస్తామని ధీమా వ్యక్తం చేశారు. లోక్‌సభ ఎన్నికల సమయంలో తలెత్తిన అంతర్గత విభేదాలు, ఆందోళనలు పునరావృత్తం కాకుండా చూసుకుంటామని శరద్ పవార్ తెలిపారు. సాంగ్లీలో చిన్న సంఘటన జరిగింది వాస్తమే.. కానీ అది తమ సంకీర్ణ ఐక్యతపై ఎలాంటి ప్రభావాన్ని చూపలేదని చెప్పుకొచ్చారు. దాని గురించి సాంగ్లీ వాసులు మాట్లాడితే బాగుంటుందని దాటవేశారు. కూటమి యొక్క సమైక్యతకు కట్టుబడి ఉన్నామని, తమ మద్దతుదారులకు భరోసా ఇవ్వడమే తమ లక్ష్యంగా పెట్టుకున్నామని స్పష్టం చేశారు. లోక్‌సభ ఎన్నికలను తలపించే విధంగాలో అంతర్గత కలహాల ఆందోళనల మధ్య, పవార్ ముఖ్యమైన అసమ్మతి భావనను తోసిపుచ్చారు. సాంగ్లీలో జరిగిన ఏకాంత సంఘటనను అంగీకరించాడు కానీ సంకీర్ణ ఐక్యతపై దాని ప్రభావాన్ని తగ్గించాడు. "లోక్‌సభ ఎన్నికల సమయంలో మహా వికాస్ అఘాడిలో ఎలాంటి విభేదాలు లేవు.. ఒక్క చోటే జరిగింది.. సాంగ్లీ.. దాని గురించి సాంగ్లీ వాసులు మాట్లాడితే బాగుంటుంది. అంతే కాకుండా ఇలాంటి ఘటనేం జరగలేదు. జిల్లా లేదా తాలూకా" అని పవార్ స్పష్టం చేశారు, కూటమి యొక్క సమైక్యతపై మద్దతుదారులు మరియు వ్యతిరేకులకు భరోసా ఇవ్వడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి అజిత్ పవార్ ఎన్నికల ప్రణాళికల చుట్టూ ఉన్న ఊహాగానాలు, ముఖ్యంగా అతను బారామతి నుండి పోటీ చేస్తారా లేదా అనే ఊహాగానాలు కూడా శరద్ పవార్ స్పందించారు. అజిత్ పవార్ తీసుకున్న ఏ నిర్ణయమైనా గత చర్యలపై ఆత్మపరిశీలన ద్వారా ప్రభావితమవుతుందని సూచించారు. "లోక్‌సభ ఎన్నికల్లో కుటుంబానికి వ్యతిరేకంగా పోరాడి తాను తప్పు చేశానని భావిస్తే, దానిని అసెంబ్లీలో పునరావృతం చేస్తారా అని ఆయనను అడగండి" అని పవార్ వ్యాఖ్యానించారు.

భారత్ ధని"కుల" దేశం !

జాతీయ సంపదలో అగ్రవర్ణాల వాటా సుమారు 55% గా వెల్లడించింది. వాస్తవానికి 1980వ దశకంలో సంపద అసమానతలు పెరగడం ప్రారంభమయ్యాయని అంటారు. ఇది 2000వ సంవత్సరం నుంచి మరింత పీక్స్ కి చేరిందని చెబుతున్నారు. ఈ క్రమంలోనే 2014-15 నుంచి 2022-223 మధ్యకాలంలో ఈ అసమానతలు శిఖరాగ్రానికి చేరుకున్నాయని గణాంకాలు చెబుతున్నాయి! ఈ క్రమంలోనే టాప్ 1 మిలియనీర్ల జనాభా దేశంలోని మొత్తం సంపదలో సుమారు 40శాతానికి పైగా నియంత్రిస్తున్నట్లు తాజా నివేదిక పేర్కొంది. ఇది 1980లో 12.5 శాతంగా ఉండటం గమనార్హం!

ఢిల్లీ డ్రగ్స్ వెనుక
అంతర్జాతీయ మాఫియా
మళ్లీ వెలుగులోకి వచ్చిన వీరేంద్ర

న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :

మనదేశంలో డ్రగ్స్ ఏ రేంజ్ లో హల్చల్ చేస్తున్నాయో అందరికీ తెలిసిందే. తాజాగా దేశ రాజధాని ఢిల్లీలో పట్టుబడిన కొన్ని వేల కోట్ల రూపాయల విలువచేసే కొకైన్ స్మగ్లింగ్ వెనుక అంతర్జాతీయ ముఠా ఉన్నట్టు టాక్. దర్యాప్తులో దుబాయ్ లో ఉంటున్న వీరేంద్ర బసొయా ఈ స్మగ్లింగ్ వెనుక ఉన్న మాస్టర్ మైండ్ గా గుర్తించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా తుషార్ గోయల్ తో వీరేంద్ర ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ కేసు విషయంలో ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. ఐదో నిందితుడైన జితేంద్ర పాల్ సింగ్ యూకే కి పారిపోవడానికి ప్రయత్నిస్తున్న సందర్భంలో గురువారం అమృత్సర్లో అతన్ని అదుపులోకి తీసుకున్నారు.జితేంద్ర పాల్ సింగ్ అలియాస్ జెస్సీ గత 15 సంవత్సరాలుగా యూకే లో నివాసం ఉంటున్నాడు. అయితే తాజాగా భారత్ లోని డ్రగ్స్ బిజినెస్ కోసం అతను పంజాబ్ కు వచ్చాడు. ఢిల్లీలో డ్రగ్స్ కేసు విషయంలో జరుగుతున్న అరెస్టుల నేపథ్యంలో భయపడిన జెస్సి యూకే కి పారిపోవడానికి ప్రయత్నించాడు. ఈ నేపథ్యంలో పోలీసులకు అతను దొరికిపోయాడు. ఇటీవల పట్టుబడిన నిందితులను పోలీసులు గట్టిగానే విచారించారు.. వారి విచారణలో దుబాయిలో ఉన్న వీరేంద్ర హిస్టరీ బయటపడింది. అంతేకాదు గత సంవత్సరం పూనేలో మూడు వేల కోట్ల రూపాయల డ్రగ్స్ స్వాధీనం చేసుకున్న కేసులో కూడా వీరేంద్ర హస్తం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. కానీ తీరా పోలీసులు అతన్ని అరెస్టు చేయడానికి ఢిల్లీ, పిలాంజిలోని అతని ఇంటిపై దాడి చేసేటప్పటికి అతడు పారిపోయాడు. గతంలో వీరేంద్ర కొడుకుని కూడా పోలీసులు డ్రగ్స్ కేస్ విషయంలో అరెస్టు చేశారు. అయితే వెంటనే అతను పేల్ పై బయటకు కూడా రావడం జరిగింది. గత ఏడాది వీరేంద్ర కొడుకు పెళ్లి యూపీ కి చెందిన ఓ మాజీ ఎమ్మెల్యే కూతురుతో జరిగింది. ఇక ఢిల్లీలో లాభం లేదు అని ఫిక్సయిన వీరేంద్ర ముఖం దుబాయ్ కి మార్చి అంతర్జాతీయ డ్రగ్స్ సిండికేట్ తో కలిసి స్మగ్లింగ్ చేయడం మొదలుపెట్టాడు. ఈ నేపథ్యంలో దుబాయ్ నుంచి వచ్చే ప్రతి కొకైన్ కన్సైన్మెంట్ కు మూడు కోట్ల రూపాయల చొప్పున ఇస్తాను అని తుషార్ గోయల్ తో వీరేంద్ర ఒప్పందం కుదుర్చుకున్నాడని తెలుస్తోంది.

నస్రల్లా నలుసునూ మిగిల్చాడ్డు
ఇజ్రాయెల్ భీకర దాడి నస్రల్లా అంతానికి గత వారం హెజ్బొల్లా

ఇజ్రాయెల్ : గత వారం ఉగ్ర సంస్థ హెజ్బొల్లా అధినేత హసన్ నస్రల్లాను భీకర దాడితో హతమార్చిన ఇజ్రాయెల్ ఆ తర్వాత కొన్ని గంటల్లోనే మరో పని కూడా చేసింది. అయితే, అది ఎవరికీ పెద్దగా తెలియరాలేదు.. లేదా నస్రల్లా వంటి ఉగ్రవాదిని హతమార్చిన వేడిలో ఎవరూ పట్టించుకోలేదు.. ఇంతకూ ఇజ్రాయెల్ చేసిన ఆ పనేంటో తెలుసుకుంటే అందరూ నోరెళ్లబెడతారు. కాగా, నస్రల్లాను హతమార్చిన ప్రదేశంలో రెండు రోజుల పాటు మంటలు రేగడం గమనార్హం. అత్యంత పకడ్బందీగా చేసిన ఈ దాడిలో నస్రల్లా ఏ మాత్రం తప్పించుకోలేపోయాడు. అతడి స్థానంలోకి వచ్చిన హెజ్‌బొల్లా నాయకుడిని ఏడు గంటల్లోపే మట్టుబెట్టింది. హెజ్బొల్లా నాయకత్వ చరిత్రలో ఇంత తక్కువ సమయం పదవిలో ఉన్నది ఇతడే. అంతర్జాతీయ ఉగ్రవాదే.. నస్రల్లా అంతానికి గత వారం హెజ్బొల్లాల అడ్డా అయిన లెబనాన్ రాజధాని బీరుట్ పై ఇజ్రాయెల్ విరుచుకుపడింది. తాజాగా మరోసారి భారీ వైమానిక దాడి చేసింది. దీనికి కారణం నస్రల్లా వారసుడిగా భావిస్తున్న హషీమ్ సఫీద్దీన్. ఇతడిని లక్ష్యంగా చేసుకుని దాడికి దిగింది. దీనిపై ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ (ఐడీఎఫ్) ఇంతవరకు స్పందించలేదు. నస్రల్లా లాగే హషీమ్ ఓ బంకర్ లో దాగి ఉన్నాడు. హెజ్‌బొల్లా సీనియర్ నేతలతో అతడు సమావేశం అయిన సమయాన్ని చూసి ఇజ్రాయెల్ దాడి చేసింది. నస్రల్లా అంత్యక్రియల్లోపే.. నస్రల్లాను గత శుక్రవారం ఇజ్రాయెల్ హతమార్చింది. అయితే, అతడి అంత్యక్రియలను ఈ శుక్రవారం జరగనున్నాయి. బీరుట్ లోనే దీనికి ఏర్పాట్లు చేశారు. ఈ లోపే నస్రల్లా వారసుడిగా భావిస్తున్న హషీమ్ సఫీ అల్ దిన్ నూ చంపేసింది ఇజ్రాయెల్. అయితే, హషీమ్ గాయపడ్డాడా? అసలు పరిస్థితి ఎలా ఉంది? అన్నది స్పష్టత రావాల్సి ఉంది. హషీమ్.. నస్రల్లాకు దగ్గరి బంధువు. 2017లోనే ఇతడిని అంతర్జాతీయ ఉగ్రవాదిగా ప్రకటించింది. హెజ్‌బొల్లా రాజకీయ వ్యవహారాలను పర్యవేక్షించే హషీమ్ హెజ్‌బొల్లాకు చెందిన జిహాద్ కౌన్సిల్‌లోనూ సఫీ అల్ దిన్ సభ్యుడు. అన్నింటికి మించి నస్రల్లాకు బంధువు. ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ అధిపతి అయిన హషీమ్.. హెజ్బొల్లా అధిపతిగా నియమితులైనట్లు కథనాలు వచ్చినా.. అధికారికంగా ప్రకటన వెలువడలేదు. కాగా, బీరుట్ ప్రధాన ఎయిర్ పోర్టు సమీపంలో శుక్రవారం తెల్లవారుజామున వరుసగా భారీ పేలుళ్లు సంభవించాయి. దుబాయి నుంచి వచ్చిన విమానం ల్యాండ్ కొద్దిసేపటికే ఇలా జరిగింది. బీరుట్‌లోని దాహియా ప్రాంతంలోని హెజ్‌బొల్లా కేంద్ర కార్యాలయంపై ఇజ్రాయెల్ యుద్ధ విమానాల భీకర దాడిలో నస్రల్లానే కాక.. ఇరాన్ డిప్యూటీ కమాండర్ జనరల్ అబ్బాస్ నీలోఫర్సన్, హెజ్‌బొల్లా సీనియర్ కమాండర్ అలీ కర్కి, మరికొంత మంది కమాండర్లూ ప్రాణాలు కోల్పోయారు. దీనికి ప్రతీకారంగా ఇరాన్ 200 బాలిస్టిక్ మిస్సైళ్లతో ఇజ్రాయెల్ మీద విరుచుకుపడింది. కాగా, నస్రల్లాతో పాటే అతడి కుమార్తె కూడా చనిపోయింది. గతంలోనే నస్రల్లా కుమారుడూ ప్రాణాలు కోల్పోయాడు. ఇప్పుడు సమీప బంధువు హషీమ్ నూ ఇజ్రాయెల్ మట్టుబెట్టింది. హెజ

ఎడిటర్ వాయిస్

పోరాటమే మార్గం

కాంట్రాక్టు కార్మికులను తొలగించడానికి వీల్లేదంటూ ఐక్యంగా పోరాడిన విశాఖ ఉక్కు కార్మికులు ఘన విజయం సాధించడం హర్షణీయం. ప్రైవేటీకరణలో భాగంగా కాంట్రాక్టు కార్మికులను భారీగా తగ్గించడానికి యాజమాన్యం చేసిన కుట్రను ఐక్య పోరాటం ద్వారా అడ్డుకున్నారు. వేలాదిమంది కాంట్రాక్టు సిబ్బందితో పాటు రెగ్యులర్ కార్మికులు రెండు రోజుల పాటు కదం తొక్కడం, వారికి మద్దతుగా వివిధ కార్మిక, ప్రజా సంఘాలు భుజం కలపడంతో ఈ విజయం సాకారమైంది. నినాదాలు, ఆందోళనలు, రాస్తారోకోలతో బుధవారం ఉద్యమించిన కార్మిక ప్రవాహాన్ని అదుపు చేయడానికి పోలీసుల సహాయంతో యాజమాన్యం చేసిన ప్రయత్నాలు విఫలం కాక తప్పలేదు. ఎట్టకేలకు దిగివచ్చిన యాజమాన్యం కార్మిక సంఘాలతో చర్చలు జరిపి 'ఎవరినీ తొలగించం, అందరినీ విధుల్లో కొనసాగిస్తాం' అని లేబర్ కమిషనర్ సమక్షంలో రాతపూర్వకంగా ఒప్పుకోవడంతో కార్మికుల్లో హర్షాతిరేకాలు వ్యక్తం కావడమేగాక వారి ఆత్మ విశ్వాసమూ పెరిగింది. సుదీర్ఘ చర్చల అనంతరం కాంట్రాక్టు కార్మికులను ఎవరినీ తొలగించబోమని, ఇప్పటివరకు ఆన్‌లైన్‌లో తొలగించిన 3,700 మంది కాంట్రాక్టు కార్మికుల లేబర్ పాస్‌లను, అలాగే సిస్టంలో బయోమెట్రిక్ డేటాబేస్‌ను కూడా పునరుద్ధరిస్తామని చెప్పింది. పాత పద్ధతిలోనే గేట్ పాస్‌లను కొనసాగించడానికి అంగీకరించక తప్పలేదు. కేంద్ర లేబర్ కమిషనర్ మహంతి మాట్లాడుతూ కార్మికుల ఉపాధి పరిరక్షణ, స్టీల్‌ప్లాంట్ ఉత్పత్తి పెంపుదల వంటి అంశాలపై యాజమాన్యం దృష్టి సారించాలని సలహా చెప్పింది కార్మికుల పోరాట శక్తిని ఆయన గుర్తించినందునేనని అవగతం చేసుకోవాలి. ఇదే స్ఫూర్తితో ప్రైవేటీకరణను అడ్డుకుంటామని, సెయిల్‌లో విలీనాన్ని సాధిస్తామని కార్మిక సంఘాలు, విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రకటించడం కార్మికవర్గ విజయోత్సాహానికి ప్రతిబింబం. విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ప్రభుత్వ వాటాలు అమ్మేసి ప్రైవేటుకు అప్పగిస్తామని కేంద్ర ప్రభుత్వ పెట్టుబడుల ఉపసంహరణ శాఖ (దీపమ్) కార్యదర్శి ప్రకటన వెలువడినప్పటి నుండి గడచిన మూడున్నరేళ్లకు పైగా ఉక్కు కార్మికులు నిలకడగా ఐక్యంగా పోరాడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం మాత్రం మొండిగా తాను అనుకున్నట్టే ప్రైవేటీకరిస్తానంటోంది. ఉద్యోగులు, కార్మికుల జీతాలు చెల్లింపునకు కూడా ఇబ్బందులు పెడుతోంది. ఉత్పత్తిని కునారిల్లజేస్తోంది. మూడు ఫర్నేసులున్న ప్లాంటులో ఒక్క ఫర్నేస్ మాత్రమే ప్రస్తుతం పని చేస్తోంది. అది కూడా ఎన్ని రోజులు నడుస్తుందో చెప్పలేని పరిస్థితి. కోకింగ్ కోల్ నిల్వలు కూడా నిండుకుంటున్నాయి. అయితే, విశాఖతో పాటు రాష్ట్రంలోనూ ఆందోళనలు సాగుతున్న నేపథ్యంలో ప్లాంటు ప్రైవేటీకరణకు పాలకులు సాహసించలేక ముడి సరుకు చాలదనీ, వర్కింగ్ క్యాపిటల్ లేదనీ సాకులు చెప్పి ఉక్కు కర్మాగారం ఉసురు తియ్యాలని కుట్రలు పన్నుతున్నారు. అందులో భాగంగానే తాజాగా నాలుగు వేలమంది కాంట్రాక్టు కార్మికుల తొలగింపు కూడా! బుధవారంనాటి విజయం ఐక్య పోరాటం వల్లనే సాధ్యమైంది. అలాగే పట్టువదలని విక్రమార్కుల్లా గట్టిగా నిలకడగా ఆందోళన చేయడంవల్లనే అటు యాజమాన్యం ఇటు ప్రభుత్వమూ లొంగివచ్చాయి. ఎన్నో ఆందోళనల్లో 'పోరాట మార్గం- సరైన మార్గం' అన్న నినాదాలు మార్మోగుతుంటాయి. అది ఎంత నిజమో బుధవారంనాడు ఉక్కు కార్మికులు మరోసారి రుజువు చేశారు. కనుక అదే మన ముందున్న మార్గం తప్ప పైరవీలు, తెరచాటు మాటలూ కాదు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించాలని, సెయిల్‌లో విలీనం చేయాలని, ప్రైవేటీకరణ విధానాలు మానుకోకపోతే కార్మికవర్గ ఐక్యతను, తెలుగోడి సత్తాను చూపుతామని కేంద్ర బిజెపి ప్రభుత్వానికి అర్థమయ్యేలా చేయాలి. అశేష త్యాగాలతో సాధించుకున్న విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటుపరం కాకుండా కాపాడుకోవడం అందుకు ఐక్యంగా పట్టుదలగా పోరాడడమే రాష్ట్ర ప్రజల ముందున్న తక్షణ కర్తవ్యం. కార్మికోద్యమాన్ని, ప్రజల సంఘీభావ కార్యకలాపాలనూ మరింత ముమ్మరం గావించాలి.

ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

బిజెపి-జమాతె మ్యాచ్ ఫిక్సింగ్

జమ్ము కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలలో స్పష్టంగా కనిపిస్తున్న ధోరణుల గురించి, నిషేధిత సంస్థ జమ్ము కాశ్మీర్ జమాతె ఇస్లామీ-బిజెపి రహస్య ఒప్పందం గురించి సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడు మహ్మద్ యూసుఫ్ తరిగామి వివరించారు.

పదేళ్ల తర్వాత జమ్ము కాశ్మీర్‌లో ఎన్నికలు జరిగాయి. ఇక్కడ చాలా అసాధారణమైన పరిస్థితి నెలకొంది. 2018 నుంచి శాసన సభ ఉనికిలో లేదు. రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు, పౌర సమాజం, మీడియా, ఇతర సంబంధిత సంస్థలను ఏమాత్రం విశ్వాసంలోకి తీసుకోకుండానే, సంప్రదింపులు జరపకుండానే రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పించే ఆర్టికల్ 370ని 2019లో తొలగించారు. చారిత్రక రాష్ట్రమైన జమ్ము కాశ్మీర్‌ను రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించారు. స్వతంత్ర భారతదేశంలో ఏదైనా ఒక రాష్ట్రాన్ని కేంద్రపాలిత ప్రాంతంగా మార్చడం ఇదే తొలిసారి. దీంతో కేంద్రానికి, జమ్ము కాశ్మీర్ ప్రజలకు మధ్య సంబంధాలు మరింతగా దిగజారాయి. అయితే సుప్రీంకోర్టు జోక్యం, దేశ ప్రజాభిప్రాయం, లౌకిక ప్రతిపక్ష పార్టీల నిరంతర ఒత్తిడి కారణంగా బిజెపి ప్రభుత్వం ఇప్పుడు జమ్ము కాశ్మీర్‌లో ఎన్నికలను నిర్వహించాల్సి వచ్చింది. దీంతో జమ్ము కాశ్మీర్‌పై కేంద్రం పట్టు సడలింది. జమ్ము కాశ్మీర్‌లో భారీ పోలింగ్ నమోదైన మాట వాస్తవమే. ప్రజలకు తమ అభిప్రాయాన్ని చెప్పేందుకు మరో మార్గం లేకపోవడంతో పెద్ద ఎత్తున కదలి వచ్చి ఓటింగ్ ద్వారా స్పందించారు.

370 రద్దుతో ప్రజల గొంతు నొక్కేశారు కదా

2019లో ఆర్టికల్ 370 రద్దుతో బలవంతంగా రుద్దిన నిశ్శబ్దమిది. ప్రజల హక్కులపై తీవ్ర దాడి జరిగింది. పత్రికా స్వేచ్ఛను అణచివేశారు. దేశ ప్రజలకు లభించే పౌర హక్కులు జమ్ము కాశ్మీర్‌లో నిరాకరించబడ్డాయి. బిజెపి కూడా నియోజకవర్గాల పునర్విభజనను తనకు అనుకూలంగా మార్చుకునేందుకు ప్రయత్నించింది. జనాభా పెరుగుదల తక్కువగా ఉన్న జమ్మూ ప్రాంతంలో ఆరు కొత్త నియోజకవర్గాలు ప్రవేశపెట్టారు. సాపేక్షంగా అధిక జనాభా పెరుగుదల ఉన్న కాశ్మీర్‌లో కేవలం ఒక సీటు మాత్రమే జోడించారు. నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్.సి), కాంగ్రెస్ కూటమి ఏర్పడింది.

సిపిఎం పోటీ గురించి.. జమ్మూలో ఒక స్థానంలో, కాశ్మీర్‌లో రెండు స్థానాల్లో పోటీ చేయాలని సిపిఎం తొలుత నిర్ణయించింది. నేషనల్ కాన్ఫరెన్స్ నాయకుడు ఫరూక్ అబ్దుల్లాతో చర్చించిన తరువాత, కుల్గాంలో మాత్రమే పోటీ చేయాలని సిపిఎం నిర్ణయించుకుంది. బిజెపి వ్యతిరేక ఓట్లు చీలిపోకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నార. 1996 నుంచి కుల్గాం నియోజక వర్గంలో సిపిఎం ఒంటరిగా పోటీ చేసి గెలుస్తోంది. జమ్ము కాశ్మీర్ ప్రజలను అవమానించిన బిజెపి కి తగిన సమాధానం చెప్పాలంటే లౌకిక పార్టీల విస్తృత కూటమి అవసరమని సిపిఎం అభిప్రాయపడింది.

బిజెపి ఎన్నికలను ఎలా ఎదుర్కొంది : బిజెపి అధికార దుర్వినియోగానికి పాల్పడింది. ప్రజల ఐక్యతను విచ్ఛిన్నం చేసేందుకు ప్రయత్నించింది. పాత షాడో కూటమి పార్టీలతో పాటు, జమ్ము కాశ్మీర్ జమాతె ఇస్లామీ, ఇంజనీర్ రషీద్ 'అవామీ ఇత్తెహాద్' వంటి కొత్త షాడో భాగస్వాములను తోడు చేసుకుంది. జమాతె ఇస్లామీ గత కొంతకాలంగా ఎన్నికలకు దూరంగా ఉంటూ వచ్చింది. నేను 1972లో జైలులో ఉన్నాను. నేషనల్ కాన్ఫరెన్స్ నిషేధించబడింది. ఆ ఏడాది ఎన్నికల్లో పోటీ చేసిన జమాతె ఇస్లామీ ఐదు స్థానాల్లో విజయం సాధించింది. వీరిలో ఇద్దరు కుల్గాం ప్రాంతానికి చెందినవారు. 1977లో వారికి ఒక్క సీటు వచ్చింది. 1987లోనూ ఇదే పరిస్థితి. 1996 ఎన్నికలలో ఎన్.సి, సిపిఎం కు వ్యతిరేక వైఖరి తీసుకున్నారు. తర్వాత వారు పిడిపి కి మద్దతు పలికారు. ఇప్పుడు తొలిసారిగా జమాతె ఇస్లామీపై నిషేధం విధించబడింది. అయితే కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపాక చివరికి స్వతంత్రులుగా పోటీ చేసేందుకు అంగీకరించారు. అయితే అధికారికంగా నిషేధాన్ని ఎత్తివేయలేదు. జమాతె ఇస్లామీ పోటీ చేసిన స్థానాల్లో కుల్గాం ఒకటి. అక్కడ వారు తమ శక్తులన్నీ ఒడ్డారు. మిగతా చోట్ల పోటీని సీరియస్‌గా తీసుకోలేదు. నేను సిపిఎం అభ్యర్థిగా పోటీ చేసిన కుల్గాంలో కేంద్ర ప్రభుత్వం జమాతె ఇస్లామీని ప్రోత్సహించి వారికి సకల సౌకర్యాలు కల్పించింది. జమాతె ఇస్లామీ సిపిఎంకు తొలి ప్రత్యర్థి. గతంలో వారు రాజ్యాంగాన్ని తిరస్కరిస్తూ ఎన్నికల్లో పాల్గొన్న వారిపై దాడులు చేసి చంపిసేవారు. జమ్ము కాశ్మీర్‌కు స్వేచ్ఛను కల్పించి పాకిస్తాన్‌లో కలుపుతామని 1989 నుంచి చెబుతూ వచ్చారు. వారు 'భారత ఆక్రమణ' వాదనను కూడా వినిపించారు. అయితే ఇప్పుడు దానికి విరుద్ధంగా 'యూ టర్న్' తీసుకున్నారు. జమ్ము కాశ్మీర్‌లో దశాబ్దాల తరబడి సాగించిన రక్తపాతానికి స్వస్తి పలికి శాంతిని నెలకొల్పుతామని చెప్పగలుగుతారా? ఇన్నాళ్లూ సాగించిన కిరాతకమైన నేరాలకు బాధ్యత వహిస్తారా? ఉన్నపళంగా వైఖరి మార్చేసుకోవడానికి దారితీసిన పరిస్థితులేమిటి? వారు ఏ తరహా ఒత్తిళ్లను ఎదుర్కొన్నారో ప్రజలకు వివరించాల్సి వుంది.

బిజెపి అవలంభిస్తున్న ద్వంద్వ ప్రమాణాలు : సిపిఎం, ఎన్.సి, జమ్ము కాశ్మీర్ పిడిపి వంటి ప్రధాన పార్టీలను కేంద్ర ప్రభుత్వం వెంటాడి వేధిస్తోంది. అక్కడ జరుగుతున్న రక్తపాతానికి ఈ పార్టీలు బలవుతున్నాయి. మరోవైపు కేంద్రం వేర్పాటు వాదులను బుజ్జగిస్తోంది. గణతంత్ర భారత్‌కు వ్యతిరేకంగా 'జిహాద్' ప్రకటించిన వారితో అది బహిరంగంగా చేతులు కలిపింది. దీనిని దేశ ప్రజలు, ప్రజాతంత్ర శక్తులు గమనిస్తున్నారు. జమాతె ఇస్లామీ, ఇప్పుడున్న కేంద్ర ప్రభుత్వం తమ ద్వంద్వ ప్రమాణాలపై ప్రజలకు సంజాయిషీ ఇచ్చుకోవాలి. ఈ ఎన్నికలను చూసినట్లయితే%%%కుల్గాం నియోజక వర్గంలో లౌకిక పార్టీలు దీర్ఘకాల సుస్థిరత, అభివృద్ధి కార్యకలాపాలు, కార్మికుల సమస్యలను ప్రజాస్వామ్య సమస్యలను ప్రస్తావించి ప్రజల దృష్టిని ఆకర్షించే ప్రయత్నం చేశాయి. మతాన్ని రాజకీయ ఆయుధంగా వాడుతున్న వారి అసలు సిసలు రూపాన్ని ప్రజల ముందుంచాయి. జమాతె ఇస్లామీ, బిజెపి సమాంతర ఎజెండాను కూడా వారికి వివరించాయి. నేను గతంలో నాలుగుసార్లు గెలుపొందినప్పటికీ ఈ ఎన్నికలు కొత్త అనుభవాన్నిచ్చాయి. ప్రచారంలో మంచి స్పందన వచ్చింది. యావత్ జమ్ము కాశ్మీర్ ప్రజా తీర్పు కోసం వేచి ఉంది.

హెల్త్ వాయిస్

బెస్ట్ ప్రోటీన్ ఫుడ్స్!

శరీరానికి అవసరమైన మూడు స్థూల పోషకాలలో ప్రోటీన్ ఒకటి, కణజాలాల పెరుగుదల మరియు నిర్వహణ కోసం మనకు అవసరమైన విధంగా సరిగ్గా పనిచేయడానికి మన శరీరానికి పెద్ద పరిమాణంలో ప్రోటీన్ అవసరమవుతుంది. ప్రోటీన్లు వ్యాధులతో పోరాడటానికి అవసరమైన రోగనిరోధక శక్తిని అందిస్తాయి, ఇవి లేకపోతే మన శరీరం నిరంతరం అరిగిపోతుంది. ప్రోటీన్ల యొక్క ప్రయోజనాల జాబితా అంతులేనిది, ఈ మాక్రోన్యూట్రియెంట్‌ను మన ఆహారంలో చేర్చుకోవాలి. అయితే ఈ ప్రోటీన్ పర్ఫెక్ట్ గా తీసుకోవడానికి పర్ఫెక్ట్ సమయం ఏదంటే అల్పాహార సమయమే.. తద్వారా మన శరీరం రోజంతా శక్తివంతంగా ఉంటుంది.

బ్రేక్ ఫాస్ట్ లో బెస్ట్ ప్రోటీన్ అందిందే కొన్ని ఆహార పదార్థాలు

నట్స్ – నట్స్ రుచికరమైన, అధిక ప్రోటీన్ కలిగిన అల్పాహారం అని చెప్పవచ్చు. మొక్కల ఆధారిత ప్రోటీన్ యొక్క మంచి మోతాదును అందిస్తాయి. అంతే కాదు ఇవి బెస్ట్ రికమెండషన్ కూడా. తినడానికి కూడా సులభమైనవి. ప్రొటీన్లు ఎక్కువగా ఉండే గింజల్లో బాదం, వాల్‌నట్, పిస్తా, జీడిపప్పు, పైన్ నట్స్, వేరుశెనగ ఉన్నాయి. నట్స్ తీసుకోవడం వల్ల మీకు అవసరమైన ప్రొటీన్‌ను పొందడంలో మీకు సహాయపడుతుంది, ఇది ఆరోగ్యకరమైన చర్మం, కండరాలు మరియు ఎముకలకు తోడ్పడుతుంది. ప్రోటీన్ ఎక్కువసేపు నిండుగా అనుభూతి చెందేలా చేస్తుంది.

పచ్చి బఠానీలు – ప్రోటీన్ మరియు ఫైబర్ శరీరానికి అవసరమైన రెండు పోషకాలు, ఇవి బఠానీలలో పుష్కలంగా ఉంటాయి. బఠానీలు ఆకలిని నియంత్రించగలుగుతాయి, ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. ఒక కప్పు బఠానీ తీసుకుంటే అందులో విటమిన్ సిలో సగానికి పైగా ఉంటుందని నిపుణులు తెలిపారు. రోజువారీ అల్పాహారంలో బఠానీలను చేర్చడం వల్ల శరీరానికి తగిన ప్రోటీన్లను అందించవచ్చు.

క్వినోవా – క్వినోవా ఉత్తమ అల్పాహారంగా చెప్పవచ్చు. ఎందుకంటే క్వినోవాను కంప్లీట్ ప్రోటీన్‌గా సూచిస్తారు. శరీరం స్వయంగా ఉత్పత్తి చేయలేని తొమ్మిది ముఖ్యమైన అమైనో ఆమ్లాలలో ప్రతి ఒక్కటి క్వినోవా కలిగి ఉండటం దీనికి కారణం. ఇది చాలా ప్రోటీన్ మరియు ఫైబర్ కలిగి ఉంటుంది, అలాగే ఇది సంక్లిష్టమైన కార్బోహైడ్రేట్ కాబట్టి ఇది మరింత నెమ్మదిగా జీర్ణమవుతుంది.

సోయా మిల్క్ – సోయా మిల్క్‌లో ప్రొటీన్ కంటెంట్ కూడా ఎక్కువగా ఉంటుంది. సోయా పాలు ఆరోగ్యకరమైన, మొక్కల ఆధారిత ప్రోటీన్. ఇది బలమైన కండరాలు అవయవాలను నిర్వహించగలదు. మీ శరీరం స్వంతంగా ఉత్పత్తి చేయలేని "మంచి" కొవ్వులు అయిన ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు సోయా పాలలో పుష్కలంగా ఉన్నాయి.

కిడ్స్ వాయిస్

పాతబడిన లోకం

ఒకరోజు ఇన్‌స్టా గ్రాంలో ఎండ్లెస్స్ స్క్రోలింగ్ తరువాత, నా చుట్టూ ఎవరూ లేనప్పుడు, లేదా నాకేపనీ లేనప్పుడు ఫోన్ లేకపోతే నేను కిందటి ఏళ్లలో ఏం చేశానో మర్చిపోయిన క్షణాలను వెతుక్కుంటూ వెళ్లాలని అనిపించింది. ఒక రోజంతా ఫోన్ చూడకుండా, వాడకుండా గడుపుదామనుకున్నా. అనుకున్నంతలోనే ఏం చెయ్యాలో తోచక, నా రూం అంతా పీకి పారేసి మళ్లీ సర్దుకున్నాను. జుట్టు దువ్వుకుని, కొత్త హైర్‌స్టైల్ ట్రై చేశాను. అమ్మ చేసిన వంటలు రుచి చూసే సహాయం చేశాను. ఆ తరువాత ఇంకా బోరు కొట్టి, అమ్మని సరదాగా విసిగించి, అల్లరి చేశాను. టైం ఎంతయిందా అని చూసా, ఏంటి ఫోను లేని అయిదు నిమిషాల్లో ఇన్ని చేసేశానా అని ఆశ్చర్యపోయా. సరేలే అని ఇంకో నిమిషం అటూ ఇటూ తిరిగి, ఈ ఆర్టికల్ పూర్తి చెయ్యాలనే సాకుతో ఫోను తీసేయబోయా. 'హలో పాపా, ఈ సాకుతో ఫోను తీసేద్దామనే! రాయడానికి చాలా మార్గాలున్నాయి.. పో!'– అని ఆపేసింది అనవసరపు మనస్సాక్షి. అమ్మో ఏదో అనుకున్నాగానీ, ఈ ఛాలెంజ్ మామూలుగా ఉండేలా లేదు. సరే ఏదైనా రాయడానికి తీద్దామని చూస్తే ఎక్కడా ఒక్క పేపరు ముక్క ఉంటే ఒట్టు.. మరి డిజిటల్ కాలం కదా ఇది! ఒక అరగంట కష్టపడితే చిన్నప్పటి పుస్తకం ఏదో కనపడింది. అమ్మో ఇప్పుడు పెన్ను కావాలి కదరా దేవుడా, అని మళ్ళీ వెతుకుయుద్ధం మొదలుపెట్టా. నా పాత సామాన్ల షెల్ఫు వైపు వెళ్ళా, ఎదో ఒక్క పెన్సిల్ ముక్కయినా దొరకకపోదా అన్న ఆశతో. షెల్ఫు తియ్యగానే వచ్చిన పాత కమ్మటి దుమ్ము వాసన నా గుండెల్లోకి నేరుగా చేరుకుంది. వాటితో పాటు వెంట తీసుకొచ్చింది రెండు దగ్గులు, మూడు తుమ్ములు. చిన్నగా నవ్వుకుని లోపల చూడగానే, ఊపిరాడకుండా ఇరుక్కుని ఉన్న నా పాత స్లాం బుక్ కనపడింది. అబ్బా ఎన్ని రోజులు అయ్యిందో అనుకుంటూ తెరిచా. అప్పుడు ఎంతో గొప్పగా రాసేసిన పిచ్చి రాతలు, అప్పటి అమాయకపు ఆశలు, స్పెలింగ్ మిస్టేక్స్‌తో నిండివున్న గొప్ప ఆంబిషన్లు, మ్యాచింగ్ బట్టలు వేసుకున్నారని ఫ్రెండ్స్ ఫరెవర్ అని నిశ్చయించుకున్న పాత స్నేహాలు, పుస్తకం చివరి పేజీలో లిరిక్స్ రాసుకుని పాడుకున్న ఇష్టమైన పాటలు, అన్నీ ఒక్కొక్కటీ ఫ్లాషెస్‌లాగ కనపడ్డాయి. అందులో ఒక్కో పేజీ తిప్పుతూ ఉంటే వస్తున్న ఈ తాజా ఎంటర్టైన్మెంట్– గత ఎన్నో ఏళ్ళుగా నాకు ఇవ్వలేకపోయింది ఈ కొత్త లోకం. ఆ పాత షెల్ఫులో ఉన్న పాత సామాను, పుస్తకాలు ఒక్కోటీ తీస్తూ, చదువుతూ, నవ్వేసుకుంటూ ఉండిపోయాను. నా చుట్టూ అందంగా హఠాత్తుగా అల్లుకున్న ఈ లోకంలో, ఎంతసేపు గడిపానో తెలీలేదు, టైం ఎంతయిందో తెలీదు, తెలుసుకోవాలని అస్సలు అనిపించలేదు. అంతా ఆనందంగా డిజిటల్ ప్రపంచానికి కనపడకుండా కట్టుకున్న నా ఈ లోకంలో నేను ఎంజారు చేస్తుంటే, విలన్ లా సడన్ ఎంట్రీతో, లాస్ట్ మినిట్లో వచ్చి పెళ్ళి ఆపేసినట్టు వచ్చింది ఒక ఫోన్ కాల్. సడన్‌గా నన్ను రియాలిటీలోకి బలవంతంగా లాక్కొచ్చేసి నా ఛాలెంజ్‌ను భగం చేసేసింది.

భక్తి వాయిస్

దసరాలో అన్నపూర్ణాదేవిని ఎలా పూజించాలి

ఒకసారి శివుడు 'ఈ ప్రపంచం అంతా మాయ. అంతా ఈ మాయలోనే బతికేస్తున్నారు' అని ఎగతాళి చేశాడట. శివుడి భార్య పార్వతీ దేవికి ఈ ఎగతాళి నచ్చలేదు. శివుడికి ఎలాగైనా ఓ గుణపాఠం చెప్పాలనుకుంది. అంతే! ప్రపం చంలో ఉన్న ఆహారాన్నంతా మాయం చేసేసింది. ఆహారం లేక జీవులన్నీ తపించిపో యాయి. ఆఖరికి శివుడు కూడా ఆకలితో దహిం చుకుపో యాడు. అప్పుడు పార్వతీదేవే ఆయనకు స్వయంగా తన చేతులతో భిక్షను అందించింది. అలా శివునికి సైతం భిక్షను అందించిన పార్వతీదేవిని అన్నపూర్ణా దేవిగా కొలుస్తున్నారు. అందుకే కాశీలో శివునికి ఎంత ప్రాధాన్యత ఉందో, అక్కడ కొలువైన అన్నపూర్ణాదేవికి కూడా అంతే ప్రాధాన్యత ఉంది. ఇంత ప్రత్యేకత ఉంది కాబట్టే దసరాల్లో అన్నపూర్ణాదేవిని కూడా పూజిస్తారు. ఈ రోజు అమ్మవారిని గంధపు రంగు వస్త్రంతో అలం కరించాలి. అన్నపూర్ణాష్టకం చదువుతూ పొగడ పూలతో అర్చించాలి. ఈ రోజు 'హ్రీం శ్రీం క్లీం అన్నపూర్ణాయై నమః' అన్న మంత్రాన్ని కనుక వీలైనన్ని సార్లు జపిస్తే, అన్నపూర్ణాదేవి అనుగ్ర హం లభించి తీరుతుందట. మనిషికి వెంటనే ఆకలి తీరిపోవాలంటే పాలు తాగుతాడు. కడుపు చల్లగా ఉండాలంటే పెరుగన్నం తింటాడు. అందుకే అన్నపూర్ణా దేవి దధ్యోదనం కానీ పాలతో చేసిన పరమాన్నం కానీ నైవేద్యంగా స్వీకరించేందుకు ఇష్టపడుతుంది. ఈ రెండూ కుదరకపోతే కనీసం పాలనైనా నైవేద్యంగా అందించాలి. జీవుల ఆకలిని తీర్చే కూరగాయలంటే అమ్మవారికి చాలా ఇష్టం. అందుకని ఈ రోజు కూరగాయ లను తరగకుండా వాటిని గౌరవించాలని పెద్దలు చెబుతున్నారు. ఇక అన్నపూర్ణాదేవికి అన్నదానం అంటే చాలా ఇష్టం. ఇంట్లో అన్నపూర్ణాదేవిని పూజించిన తర్వాత దధ్యోదనం, పరమాన్నం, గారెలు లాంటి పదార్థాలతో కనుక అన్నదానం చేస్తే ఆ తల్లి అనుగ్రహం తప్పకుండా లభిస్తుంది. ఇదేమీ కుదరని పక్షంలో ఉత్త అన్నాన్నయినా దానం చేయాలి. ఇంట్లో ఎప్పుడూ ఆహారం ఉండాలంటే తగినంత డబ్బు కూడా ఉండాలి. అన్నపూర్ణాదేవిని ఆరాధిస్తే జీవితంలో ఆకలి బాధ అనేదే ఉండదు. ఆ ఆకలిని కలిగించే ఆర్థిక బాధలూ ఉండవు. అకలి తీర్చే తల్లికి ప్రతిరూపం అన్నపూర్ణ. అందుకనే సంతానం కావాలనుకునే వారు దసరాల్లో అన్నపూర్ణాదేవిని కనుక పూజిస్తే తప్పకుండా వారి కోరిక తీరుతుంది.

విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

శనివారం/
అక్టోబర్/5/2024

04

www.viswam voice.com

శ్రీశ్రీశ్రీ బాల త్రిపుర సుందరిదేవి అమ్మవారి దయ,కరుణ, కటక్షాలు

ప్రజలందరిపై ఉండాలి

అందరి జీవితాలు బాగుపడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా : మంత్రి కందుల దుర్గేష్

దేవిచౌక్ లో కొలువై ఉన్న అమ్మవారి రెండవ రోజు అవతారం గాయత్రీ దేవిని దర్శించుకొని పూజలు

రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ : దసరా దేవీ నవరాత్రులు సందర్భంగా దేవి చౌక్ లో కొలువై ఉన్న శ్రీశ్రీశ్రీ బాల త్రిపుర సుందరి దేవి అమ్మవారిని దర్శించుకొని రాష్ట్ర ప్రజలు సుఖసంతో షాలతో ఆరోగ్యవంతంగా అష్టైశ్వర్య భోగభాగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకోవడం జరిగిందని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. దేవీ నవరాత్రుల సందర్భంగా రెండవ రోజు శుక్రవారం గాయత్రీ దేవి అవతారంలో కొలువై ఉన్న అమ్మవారి ని మంత్రి కందుల దుర్గేష్ దర్శించుకుని పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా అర్చకులు వేదమంత్రాలతో స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించి , ఆశీర్వచనం అందచేశారు. కమిటీ సభ్యులు అమ్మవారి చిత్రపటాన్ని బహూకరించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే దేవీ నవరాత్రులు అద్భుతంగా నిర్వహించే ఉత్సవ కార్యక్రమాల్లో రాజమహేంద్రవరం దేవిచౌక్ ప్రధానమైనదే, కాకుండా ప్రత్యేకత కలిగి ఉందని పేర్కొన్నారు. రాజమండ్రి దేవిచౌక్ వద్ద 90 సంవత్స రాల పైబడి అమ్మవారి నవరాత్రి ఉత్సవాలను నిరంతరాయంగా, నిర్విఘనముగా అమ్మవారి కృపా కటాక్షాలతో నిరంతరంగా జగన్మాత కృపా కటాక్షాలు, అనుగ్రహం వల్ల మాత్రమే జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. రాజమహేంద్రవరం నేడు ఎంతో

అభివృద్ధి చెందడానికి అమ్మవారు ఆశీస్సులే కారణం అన్నారు. గత ఎన్నికలలో అమ్మ వారి ఆశీస్సులు తీసుకొనే నేను విజయం సాధించడం జరిగిందని తెలిపారు. రాబోయే రోజుల్లో దేవీ నవరాత్రి ఉత్సవాలను మరింత ఘనంగా నిర్వహిస్తూ,పర్యటక పరంగా ఆకట్టుకునే లా చర్యలు తీసుకుంటామ న్నారు. ప్రతి ఏడాది జానపద కళలు,పౌరాణిక నాటకాలు, సాంస్కృతిక కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ కార్యక్రమాలను తెల్లవార్లు నిర్వహించడం ద్వారా మన సంస్కృతిని భావితరాలకు



అందించడంజరుగుతుంని తెలిపారు. ఇక్కడ అంగరంగ వైభవంగా జరుగుతున్న ఈ ఉత్సవాలు ఈ ప్రాంత ప్రజలకు మాత్రమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాలను విశేషంగా ఆకర్షిస్తున్నాయని మంత్రి స్పష్టం చేశారు. దేవీ నవరాత్రులు నిర్వహిస్తున్న కమిటీ నిర్వాహకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్న నన్నారు. ఈ ఉత్సవాలు శత వసంతాలు మాత్రమే కాకుండా శత సహస్ర వసంతాలు ముందుకు కొనసాగాలని, విరాజిల్లాలని, మనస్ఫూర్తిగా కోరుకుంటూ, అమ్మవారి దయ కరుణ కటాక్ష వీక్షణాలు ప్రజలందరి పై ప్రచరించి అందరి జీవితాలు బాగుపడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా నన్నారు. పెద్దసంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారిని దర్శిం చుకున్నారు. 516మంది దంపతులతో కుంకుమ పూజలు నిర్వహించారు. దేవి చౌక్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు బత్తుల రాజేశ్వరరావు భక్తుల ఆధ్వర్యంలో ఏర్పాటులను పర్యవేక్షించారు.

ఎలక్ట్రిషన్ యూనియన్ కొత్త రేట్ల

విషయంలో సహకరించాలి

బొజ్జా రామకృష్ణ.. యూనియన్ రేట్ల పోస్టర్లు, పాంప్లెట్ ను మన్యం నవీన్ ఆవిష్కరణ

రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ : గోదావరి ఎలక్ట్రికల్ వర్కర్స్ ట్రేడ్ యూని యన్ ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశం స్థానిక విక్రమహాలు నందు జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా మన్యం ఎలక్ట్రికల్స్ అధినేత మన్యం నవీన్ విచ్చేసి యూనియన్ రేట్ల విషయమైన పోస్టర్లు, పాంప్లెట్ ను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా మన్యం నవీన్ మాట్లా డుతూ ప్రతి ఎలక్ట్రిషన్ కూడా యూనియన్‌కు కట్టుబడి ఉండి రేట్ల విషయంలోను నియమ నిబంధన విషయములోనూ సహకరించవల సిందిగా ప్రతి ఎలక్ట్రిషన్ కు తెలియపరిచారు. ప్రెసిడెంట్ బొజ్జ రామకృష్ణ మాట్లాడుతూ ఈ నెల నుంచి ప్రతినెల 4వ తేదీన ఎలక్ట్రికల్ పనులకు సెలవు దినంగా ప్రకటించడమైనదని అని తెలియజేశారు. తదుపరి ఎలక్ట్రిషన్లు పని నిమిత్తం రేట్లు విషయంలో పడుతున్న ఇబ్బందులు దృశ్య కొత్త రేట్ల అమల విధానాన్ని 2025 జనవరి నుండి ప్రారంభిస్తున్నట్లుగా తెలియజేశారు ఇందు నిమిత్తమై పోస్టర్లను పాంప్లీట్లను బిల్డర్లకు కాంట్రాక్టర్లకు ఇంజనీర్లకు తాపీ మేస్త్రులకు మరియు ప్రతి ఎలక్ట్రికల్ షాపు వద్ద మరియు ప్రతి ఎలక్ట్రిషన్కు అందేలాగా చూస్తామని తెలియజేశారు. ఈ రేట్ల విషయము మరియు నాలుగో తేదీ పనులు నిలుపుదల గురించి రాజమహేంద్రవరంలో ఉన్న బిల్డర్లు, ఇంజనీర్లు, కాంట్రాక్టర్లు, వినియోగదారులు మరియు ఇతర యూనియన్ల వారు అందరూ గోదావరి ఎలక్ట్రికల్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ కు సహకరించవల సిందిగా కోరుతున్నామని తెలియ జేశారు. తదుపరి యూనియన్ గౌరవ అధ్యక్షులు ఎడ్ల సూర్యచంద్ర రావు బైక్ ర్యాలీ జెండాను ఊపి స్వాడ్ల కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్వాడ్ ఆర్గనైజర్ గా నియమితులైన జాయింట్ సెక్రటరీ కొండబాబు అధ్యక్షతన స్వాడ్లు ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు కాకి రవిబాబు, సెక్రటరీ ఆసపు శ్రీనివాస్, బుజ్జి ట్రెజరర్ సుదర్శన్ ,షణ్ముగం,మాజీ ట్రెజరర్ సారవకోట లక్ష్మణరావు, స్టాండింగ్ కమిటీ చైర్మన్ ఆముదాలపల్లి కామేశ్వరరావు, కమిటీ మెంబర్లు చల్లా వరప్రసాద్, నిమ్మలపూడి రవివర్మ ,ఉత్తరాల సోమేశ్వరరావు,ఊర్ల శ్రీరాములు, అల్లంకి వీరభద్ర స్వామి,మరియు అధిక సంఖ్యలో ఎలక్ట్రికల్ సోదరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలో కాంస్య పతకం సాధించిన

మహిళా కానిస్టేబుల్ రోహిణి

అభినందించిన ఎస్పీ డి. నరసింహకిషోర్

రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ : తూర్పుగోదావరి జిల్లా పోలీసుశాఖలో సైబర్ ల్యాబ్ నందు మహిళ కానిస్టేబుల్ గా పని చేస్తున్న ఆర్. రోహిణి ఇటీవల చత్తీస్ ఘడ్ రాష్ట్రం బిలాయ్ లో జరిగిన ఆల్ ఇండియా జాతీయ స్థాయిలో యోగ చాంపియన్ షిప్ పోటీల్లో పోలీసు క్లస్టర్ 2024-25 పోటీల్లో పాల్గొని, రెండవసారి కాంస్య పతకం సాధించిన సందర్భంగా జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ని జిల్లా పోలీసు కార్యాలయం లో మర్యాద పూర్వకంగా కలవగా, జిల్లా ఎస్పీ మహిళా కానిస్టేబుల్ ను ప్రత్యేకంగా అభినందించి,ఇదే స్ఫూర్తిని భవిష్యత్తులో కూడా కొనసాగించి, జాతీయ స్థాయి మరెన్నో పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ(లా అండ్ ఆర్డర్)అల్లూరి వెంకట సుబ్బరాజు పాల్గొన్నారు.

బీసీల కులగణన

వెంటనే చేపట్టాలి

విజయవాడలో 9న బిఎస్పీ ఆధ్వర్యంలో మహాధర్నా విజయవంతం చేయండి

బిఎస్పీ జిల్లా అధ్యక్షుడు పట్నాల విజయకుమార్

రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ : ఎస్సీ, బీసీల సమస్యలపై నిరంతరం ఉద్యమాలు నిర్వహించిన బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకుడు కాన్షీరామ్ వర్ధంతి సందర్భంగా బీసీ కులగణన వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఈనెల 9వ తేదీన విజయవాడలో మహాధర్నా నిర్వహిస్తున్నట్టు బిఎస్పీ జిల్లా అధ్యక్షుడు పట్నాల విజయకుమార్ వెల్లడించారు. బుధవారం ఉదయం 10 గంటలకు విజయవాడ ధర్నా చౌక్‌లో జరిగే ఈ ధర్నాలో అన్ని జిల్లాల నుంచి బీసీలు భారీగా తరలి రావాలని విజ్ఞప్తి చేసారు. ది రాజమండ్రి ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం జరిగిన మీడియా సమావేశంలో మహా ధర్నా కరపత్రాన్ని పట్నాల విజయకుమార్, బీసీ సంఘాల నాయకుడు సానబోయిన రామారావు ఆవిష్క రించారు. పట్నాల మాట్లాడుతూ కాన్షీరామ్ చేసిన పోరాటం వల్లనే విపి సింగ్ ప్రధాన మంత్రిగా ఉన్న సమయంలో బీసీలకు 27 శాతం రిజర్వేషన్లు కల్పించారన్నారు. రాజకీయ, విద్య, ఉద్యోగ రంగాల్లో బీసీలు ప్రగతి సాధించాలంటే అసలు వారి సంఖ్య ఎంత ఉందనేది ముందుగా నిర్ధారణకు రావాల న్నారు. కులగణన చేపడితే తప్ప బీసీల జనాభా శాతం లెక్క తేలేందుకు అవకాశం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో కులగణన నిర్వహించి బీసీలకు జనాభాను బట్టి పార్లమెంట్, అసెం బ్లీలో సీట్లు రిజర్వ్ చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర స్థాయిలో కులగణన నిర్వ హించి స్థానిక సంస్థల్లో నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేసారు. సాన బోయిన రామారావు మాట్లాడుతూ బీసీలకు స్థానిక సంస్థల్లో 34 శాతం ఉండే రిజర్వేషన్‌ను గత ప్రభుత్వం 24 శాతానికి తగ్గించేసిందన్నారు. దీని వల్ల బీసీలకు రావాల్సిన పదవులు కోల్పోవాల్సి వచ్చిం దన్నారు. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన బీసీలకు జనాభా ప్రాతిపదిక వాటా దక్కడం లేద న్నారు. బిఎస్పీ ఆధ్వర్యంలో జరిగే ఈధర్నా కార్యక్రమానికి బీసీలందరూ తరలిరావాలని కోరారు. సమావేశంలో బిఎస్పీ నాయకులు ఎం.శివకుమార్, జుత్తుక రాజేష్, కొత్తపల్లి శేఖర్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

హెూండా యాక్టివా టాటాఏసీ ఢీ

ఒకరి మృతి

కోరుకొండ, విశ్వంవాయిస్ న్యూస్: రాజమండ్రి నుంచి కోరుకొండ వస్తున్న హెూండా యాక్టివ్ వాహనం కోరుకొండ నుండి రాజమండ్రి వెళ్తున్న టాటా ఏసీ వాహనం ఢీకోవడంతో జుజ్జవరపు వెంకట దీప్తి(18) తలకు బలమైన గాయం కాగా తీవ్ర రక్త స్థావరమే అక్కడికక్కడే మృతి చెందినట్లు కోరుకొండ ఎస్సై శ్యామ్ సుందర్ తెలిపారు. కోరుకొండ ఎస్సై కథనం ప్రకారం శుక్రవారం నిడదవోలు మండలం పురుషోత్తపల్లి గ్రామానికి చెందిన జుజ్జవరపు వెంకట దీప్తి బైక్ నడుపుతూ వెనుక స్నేహితురాలు మేకల అనూషతో కోరుకొండ నరసన్న దర్శనానికి వస్తున్నారు. బూరుగుపూడి గేటు సమీపంలో ఉన్న రత్న ప్లాస్టిక్ కంపెనీ వద్ద హెూండా యాక్టివా వాహనం కోరుకొండ నుంచి రాజమండ్రి వైపు వెళుతున్న టాటా ఏసీ ఢీ కోవడంతో దీప్తి అక్కడికక్కడే మృతి చెందిందన్నారు. వెనక ఉన్న అనూషకు తీవ్ర గాయాలయ్యాయన్నారు. వీరు సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ రెండవ సంవత్సరం చదువుతున్నారన్నారు. నరసన్న దర్శనానికి వస్తూ ప్రమాదవశాస్తు మృతి చెందడంతో దీప్తి కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా వినిపిస్తున్నారు. మృతురాలు తండ్రి వెంకటేశ్వరరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజమహేంద్రవరం తరలించమన్నారు.

త్వరలో అందుబాటులోకి

ప్లాస్టిక్ రీసైకిలింగ్ యూనిట్

జిల్లా కలెక్టర్ అర్.మహేష్ కుమార్

అమలాపురం టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ : మల్కిపురం /మామిడి కుదురు అక్టోబర్ 4: పర్యావరణానికి ముప్పు విఘాతం కలగ కుండా ప్లాస్టిక్ రీసైకిలింగ్ చేసే యూనిట్ త్వరలో అందుబా టులోనికి రానున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడించారు. శుక్రవారం శివకోడు లాకులు వద్ద అలైన్మెంట్లో అంతర్భాగమైన లాకు చాంబర్ జాతీయ రహదారి 216 ఏ లైన్మెంట్ విస్తరణకు సంబంధించి చేపట్టాల్సిన పనులను గూర్చి ఆరా తీశారు. అనంతరం తూర్పు పాలెం గ్రామంలో ప్లాస్టిక్ రీసైకిలింగ్ యూనిట్ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. తదుపరి క్వాయర్ పరిశ్రమలో వివిధ రకాల ఉత్పత్తులైన కోకో పిట్టు ఇతర ఉత్పత్తుల ప్యాకింగ్ ఎగుమతి, డిమాండు- సరఫరా మార్కెటింగ్ అంశాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. తదుపరి కరవాక నుండి బోటులో ప్రయాణించి ఆదుర్రు చేరుకుని పర్యాటకశాఖ ఆధ్వర్యంలో నిర్మించిన రిసార్ట్స్ స్థితిగతులను ఆయన పరిశీలించారు. అనంతరం అక్కడే ఉన్న బౌద్ధ స్తూపాన్ని పరిశీలించి బౌద్ధ స్తూపం పరిసరాల ను పరిశీలించి నిర్వహణ అంశాలను గూర్చి ఆరా దీశారు. ఈ కార్యక్రమంలో జల వనరుల శాఖ కార్య నిర్వహక ఇంజనీర్ బి శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి డి రాంబాబు, తాసిల్దారు బి మృత్యుంజయరావు, ఉప తాసిల్దార్ ఎమ్. ఎస్ రాజు రెవెన్యూ జలవనుల శాఖ సిబ్బంది సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

సద్భావన అలవర్చుకుని శాంతియుత

జీవనం సాగించాలి

శ్రీమాన్ సత్యగోపీనాథ్ దాస్ ప్రభూజి.. అంబేద్కర్ నగరంలో వైభవంగా దేవి నవరాత్ర మహోత్సవాలు

రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ : స్థానిక అంబేద్కర్ నగర్ లో బుర్రె సత్యనారాయణ (బేనర్ సత్తిబాబు) ఆధ్వర్యంలో శ్రీ దేవి నవరాత్ర మహో త్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రతిరోజూ అమ్మవారికి పూజలు, కుంకుమ పూజలు చేస్తున్నారు. ఇందులో భాగంగా సత్య గోపీనాథ్ దాస్ శుక్రవారం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఈసందర్భంగా ఆయన మాటాడుతూ భగవద్గీతలో 'పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతామ్ ...ధర్మసంస్థాప నార్థాయ సంభవామి యుగే యుగే ..' అని చెప్పినట్లు ధర్మానికి హాని కలిగినపుడు భగవంతుడు అవతారం దాల్చి దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ చేస్తాడని అన్నారు. మహిషాసురుడు సంహరింపడిన,అలాగే రావణాసురుడు సంహరింప బడిన సందర్భాన్ని పురస్కరించుకుని దసరా ఉత్సవాలు చేసుకుంటామని ఆయన చెప్పారు. సమాజంలో ఉన్న రాక్షసత్వాన్ని విడనాడి సన్మార్గంలో జీవించడానికి సమాజంలో శాంతిని నెలకొల్పే ఉద్దేశ్యంతో ఈ ఉత్సవాలను జరుపుకుంటామని ఆయన అన్నారు. అందరూ భక్తిప్రపత్తులతో ఈ నవరాత్రి ఉత్సవాలలో పాల్గొని, సద్భావనాలు తెచ్చుకుని,సద్భావనతో జీవించాలని, తద్వారా సమాజంలో శాంతి నెలకొల్పాలని సత్యగోపీనాద్ దాస్ సూచించారు. నగరబోయిన రామకృష్ణ నగరబోయిన రవణ,నెల్లివాసు, పోలవరపు వెంకన్న, రచు అచ్చారావు,ఇళ్ళా అప్పారావు,ఉద్దడ సత్తిబాబు, పోలవరప్పుడు బాబురావు,ఇళ్ళా నాగు,చుక్కా శివ,తప్ప వీరబాబు,7ఇళ్ళా వెంకట ఇప్పారావు, వన్నెం ప్రసాద్, బత్తిన గిరి ,తుట్ట అను,బండారు శివ,బత్తిన శ్రీను, లక్ష్మిగణపతి మహిళ సభ్యులు పాల్గొన్నారు.

టౌన్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఎమ్‌డి బషీర్‌కి పుట్టినరోజు శుభాకాంక్షలు

అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ : ప్రముఖ జర్నలిస్ట్ ఎలక్ట్రానిక్ మీడియా 6 టీవీ రిపోర్టర్ అమలాపురం టౌన్ అధ్యక్షులు మా మిత్రులు ఎమ్ డి బషీర్ కి జన్మదినము సందర్భంగా వారిని అమలాపురం ప్రెస్ క్లబ్లో ఘనంగా సన్మానించిన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు అమలాపురం ప్రింట్ మీడియా అధ్యక్షులు కొండేపూడి సత్యనారాయణ మాజీ అధ్యక్షులు రంబాల నాగ వెంకట సత్యనారాయణ యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొండేటి ఈశ్వర్ గౌడ్ విశ్వం వాయిస్ రిపోర్టర్ కుప్పాల బుజ్జి ఆర్టిఐ జిల్లా కన్వీనర్ అడిగిల తేజ వెంకటేష్ పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ మూడు లక్షల విరాళం

మోడరన్ విద్యాసంస్థల అధినేత

రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ : అమరావతి.. ఇటీవల వరదల వల్ల నష్టపోయిన విజయవాడ ప్రజల సహాయార్థం రామచంద్రపురం పట్టణానికి చెందిన మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయిన్ జి. వి.రావు గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసి సీఎం రిలీఫ్ ఫండ్‌గా మూడు లక్షల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు జి.వి.రావుతో కొద్దిసేపు ముచ్చటించారు. ఎన్టీఆర్ ట్రస్ట్ తో మోడరన్ విద్యాసంస్థలకు ఉన్న అనుబంధాన్ని, జి.వి.రావుకు గతంలో ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున అందజేసిన స్వరవేద పురస్కారం గురించి సీఎం చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. అనంతరం మోడరన్ ఫౌండేషన్ ద్వారా రావు చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను సీఎం అభినందించారు.ఈ సందర్భంగా జి.వి.రావు మాట్లాడుతూ తమ విద్యా సంస్థలో చదువుతున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, మోడరన్ సంస్థల శ్రేయోభిలాషులు అలాగే మోడరన్ మేనేజ్మెంట్ తరపున ఈ విరాళం సీఎం రిలీఫ్ ఫండ్‌కి అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మోడరన్ అకాడమిక్ డైరెక్టర్ ఎ.రమాదేవి, తెలుగు యువత అధ్యక్షుడు అక్కల రిశ్వంత్ రాయ్ పాల్గొన్నారు.

ఆర్థిక సహకారం ఛైర్మెన్ బోరగం శ్రీనివాసులుని మర్యాదపూర్వకంగా కలసిన గంధం పల్లంరాజు

అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ తెగల సహకార ఆర్థిక సహకారం ఛైర్మెన్ బోరగం శ్రీనివాసులు ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాన్ని అందించిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గంధం పల్లంరాజు , దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ , యర్రం శెట్టి కాశీ , చెగొండి నాని తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ-2025

జిల్లా కలెక్టర్ అర్ మహేష్‌కుమార్

అమలాపురం, విశ్వం వాయిస్ న్యూస్ : ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ-2025 కు సంబంధిం చి నిర్దేశిత అన్ని ప్రక్రియలు సమర్థవంతంగా చేపట్టి ఖచ్చి తత్వంతో కూడిన జాబితాను రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ 7నియోజకవర్గాల ఓటర్ల నమోదు అధికారులు(ఈ అర్ ఒ), సహాయ ఓటరు నమోదు అధికారులను (ఎఈ అర్ ఒ) ఆదేశించారు శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు ఈ ఆర్వోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సహాయ ఓటర్ నమో దు అధికారులను(ఎఈ అర్ ఒ)తోను ప్రత్యేక సంక్షేప్త సవరణ-2025 రివిజన్ కార్యక్రమాలైన ఇంటింటి సర్వే పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ 1500 ఓటర్లు దాటిన పోలింగ్ కేంద్రాల వివరాలు దరఖాస్తులు అభ్యంతరాలు పరిష్కార స్థితిగతులు, స్పెషల్ క్యాంపెండే నిర్వహణ,తూర్పు పశ్చిమగోదావరి జిల్లా పట్టభద్రుల ఓటరు జాబితా తయారీ అంశాలపై సమీ క్షించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వివేక్ యాదవ్ వారి ఆదేశాల మేరకు ప్రక్రియలోని అన్ని దశలను పటిష్టంగా చేపట్టి నిర్దేశిత గడువు నాటికి ముసాయిదా, తుది జాబితాలను ప్రచురితం చేయాలని ఆదేశించారు ఈనెల 29 నాటికి ముసాయిదా జాబితాను ప్రచురితం చేయాలని ఈనెల 29 నుండి నవంబర్ 28 వరకు దరఖాస్తులు, అభ్యం తరాలను సేకరించాలని నవంబరు 9, 10, 23, 24 తేదీలలో ప్రత్యేక క్యాంపెయిన్ రోజులుగా నిర్ధారించారని కావున ఆయా తేదీలలో బిఎల్వోలు తమ తమ పోలింగ్ కేంద్రాలలో ఉండి వివిధ దరఖాస్తులు స్వీకరించాలని ఆదేశించారు డిసెంబర్ 24వ తేదీన దరఖాస్తులు అభ్యంతరాలను పరిష్కరించడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. జనవరి 1, 2025 తేదీన అన్ని పారామీటర్ల వారీగా జాబితాను ప్రచుర ణకు సిద్ధం చేయడం జరుగుతుందని 2025 జనవరి 6 వ తేదీన తుది జాబితాను ప్రచురించడం జరుగుతుందన్నారు. జిల్లావ్యాప్తంగా 1644 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని వీటిలో పట్టణ ప్రాంతాలలో148 కేంద్రాలు, గ్రామీణ ప్రాంతాలను 1,496 కేంద్రాలు ఉన్నట్లు తెలిపారు. బిఎల్ఓలు, ఏ ఈ ఆర్ వో లు, వీఆర్వోలు సమన్వయంతో తమ తమ లాగిన్ కు వచ్చిన ఓటర్ నమోదు దరఖాస్తులను నిర్దేశిత కాలవ్యవధిలో పరిశీలించి తదుపరి ఓటరుగా నమోదు చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సూచనల మేరకు కళాశాలలో స్వీట్ యాక్టివిటీస్ నిర్వహిస్తూ 18-19 సంవత్సరాలు వయసుగల విద్యార్థినీ విద్యార్థులను తప్పనిసరిగా ఓటర్లుగా నమోదు చేయాల న్నారు. తూర్పు పశ్చిమగోదా వరి జిల్లా పట్టపద్దుల నియో జవర్గానికి సంబంధించి 2025 మార్చి 29 నాటికి ప్రస్తుతం పదవిలో కొనసాగుతున్న ఇళ్ల వెంకటేశ్వరరావు వారి పదవీకాలం ముగియను న్నదని దీనికి సంబంధించి పట్టభద్రుల ఓటర్

నమోదు ప్రక్రియకు ఉత్తర్వులు జారీ అయ్యాయని ఆయన స్పష్టం చేశారు. పట్టభద్రులు ఓటర్‌గా నమోదయ్యేందుకు అర్హత తేదీని ఏడాది నవంబర్ ఒకటిగా నిర్ధారించారన్నారు నవంబర్ 6వ తేదీతో దరఖాస్తుల స్వీకరణకు గడువు ముగుస్తుందన్నారు ముసాయిదా జాబితా ప్రచురణ నవంబర్ 23న ఉంటుందని దరఖాస్తులు అభ్యంతరాలు పరిష్కారానికి గడువు నవంబర్ 23 నుండి డిసెంబర్ 9 వరకు ఉంద న్నారు. డిసెంబర్ 30వ తేదీన తుది జాబితా ప్రచురించడం జరుగుతుందన్నారు. అధికారులందరూ పెండింగ్ అంశాలపై ప్రత్యేక ఫోకస్ పెట్టి నిర్దేశిత గడువుల నాటికి అన్ని ప్రక్రియలు పూర్తి చేస్తూ అత్యంత పారదర్శకంగా జాబితా ఉండేటట్లు మె ళుకువలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిషాతి, డిఆర్ఓ ఎం వెంక టేశ్వర్లు,నియోజకవర్గాల ఎన్నికల నమోదు అధికా రులు జడ్పీ సీఈఓ వి వి వి ఎస్ లక్ష్మణరావు, డి ఆర్ డి ఏ పి డి డాక్టర్ శివ శంకర్ ప్రసాద్, ఐసిడిఎస్ పిడి ఎం ఝాన్సీరాణి, ఆర్డీవో లు కే మాధవి, శ్రీకర్, ఎస్ సుధా సాగర్ తదితరులు పాల్గొ న్నారు.

తపాలా వారోత్సవాలకు సర్వం సిద్ధం

పోస్టల్ ఎస్పీ నవీన్‌కుమార్

అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ : తపాల వారోత్సవాలను ఈ నెల 7వ తేదీ నుంచి 11వ తేదీ వరకు అమలాపురం డివిజన్ వ్యాప్తంగా ఉన్నటువంటి అన్ని పోస్ట్ ఆఫీస్‌లో నిర్వహించనున్నట్లు అమలాపురం పోస్టల్ డివిజన్ సూపరిండెంట్ ఆర్ నవీన్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఐదు రోజులు పాటు ఘనంగా నిర్వహించే పోస్టల్ వారోత్సవాల్లో రోజువారి కార్యక్రమాల వివరాలను పోస్టల్ సూపరిండెంట్ నవీన్ కుమార్ మరియు అసిస్టెంట్ పోస్టల్ సూపర్డెంట్ కె శ్రీధరం లు మీడియాకు వివరించారు. 07.10.24 (సోమవారము) న మెయిల్స్ అండ్ పార్సెల్ దినోత్సవం పోస్ట్ మెన్ మరియు డెలివరీ స్టాఫ్‌కి 100 శాతం డెలివరి సాదించుటకు అవగాహన వర్క్ షాప్ మరియు కస్టమర్ మీట్ నిర్వహించబడును. అని 08.10. 2024 (మంగళవారం) ఫిలా టెలీ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు, ఖాతాదారులకు స్టాంపుల సేకరణపై అవగాహన కల్పించడం ద్వారా ఫిలటేలీ డిపాజిట్ ఖాతాలను తెరుచుట జరుపబడును. అని 09.10.2024 (బుధవారము) ప్రపంచ తపాలా దినోత్సవం పురస్కరించుకుని పోస్ట్ ఆఫీస్ ల నందు నేషనల్ పోస్టల్ వీక్ 2024 బ్యానర్లు ప్రదర్శించడం, ఫిట్ పోస్ట్, ఫిట్ ఇండియా " స్లోగన్‌తో ర్యాలి నిర్వహించ బడును. అని 10.10. 2024 (గురువార ము) అంత్యోదయ దివాస్, 11.10. 2024 (శుక్రవారము) విత్తియా సశక్తికరన్ దివాస్ తపాలా సేవింగ్స్ బ్యాంకు మరియు ఇండియాపోస్ట్ పేమెంట్స్

బ్యాంకు అందించే సేవల గురించి ఖాతాదారులకు అవగాహన సదస్సులు నిర్వహించబడును. ఇన్సూరెన్సు అవగాహన సదస్సులు నిర్వహించుట ద్వారా కొత్త పాలసీల సేకరణ, ఆపి వేయబడిన పాలసీల పునరుద్ధరణ మరియు పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్‌లను పరిష్కరించడం జరుగుతుందని పోస్టల్ ఎస్పీ ఆర్ నవీన్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా తపాలా ఉద్యోగులను సమావేశపరిచి వివిధ రోజులలో నిర్వహించ తగిన కార్యక్రమాలు, సాధించవలసిన లక్ష్యాలను నిర్దేశించారు. ఈ కార్యక్రమం లో పోస్టల్ సూపరింటెండెంట్ ఆర్. నవీన్ కుమార్, అసిస్టెంట్ పోస్టల్ సూపరింటెండెంట్ కె.శ్రీధరం మరియు తపాలా ఉద్యోగులు పాల్గొన్నారు.

శుక్రవారం బాలాత్రిపుర సుందరీ దేవి అలంకరణలో శ్రీదేవి అమ్మవారు

అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ : అమలాపురం శ్రీ దేవి మార్కెట్‌లో వేంచేసి యున్న శ్రీదేవి అమ్మవారు అంటే భక్తులకు అపార మైన నమ్మకం అమలాపురం చుట్టూ ప్రక్కల గ్రామాల వారు ఏదైనా శుభకార్యం తలపెట్టే ముందు శ్రీ దేవి అమ్మవారిని దర్శించుకోవడం ఆనవాయితీగా మారిపోయింది అమ్మవారిని దర్శించుకుని వెళితే ఏ పని అయినా సక్రమంగా నెరవేరుతుందని భక్తుల నమ్మకం ఈ సంవత్సరం విజయ దశమి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా.మొదటి రోజు స్వర్ణకవచాలంకృత దుర్గదేవి అలంకరణలో రెండవ రోజు బాలాత్రిపుర సుందరీ దేవి అలంకరణలో దర్శనం ఇస్తున్న శ్రీదేవి అమ్మవారు శ్రీదేవి మార్కెట్ అమలాపురం.

యువకుడి ఆత్మహత్య

బ్రహ్మసముద్రం, విశ్వం వాయిస్ న్యూస్: మండలంలోని చెలిమేపల్లి గ్రామానికి చెందిన టీ వన్నూరు స్వామి (28) అనే యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వన్నూరుస్వామి కూలి పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. అయితే కొద్దిరోజులుగా ఆరోగ్యం బాగలేకపోవడంతో పనులకు వెళ్లలేక రూ. 2 లక్షల దాకా అప్పులు చేశాడు.ఆరోగ్యం కుదుట పడక, అప్పులు తీర్చే మార్గం లేకపోవడంతో నిత్యం మధనపడుతుండేవాడు. ఈ క్రమంలో తీవ్ర మనస్థానికి గురైన అతను రాత్రి అందరూ పడుకున్నాక ఇంటి లో ఫ్యానకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడికి భార్య అంబిక, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

మంత్రులను కలిసిన నారాయణరెడ్డి

మార్కాపురం, విశ్వం వాయిస్ న్యూస్: రాష్ట్ర భూగర్భ గనులు, ఎక్సైజ్‌శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, సాంఘిక సంక్షేమశాఖామాత్యులు డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామిలను మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అమరావతిలోని వారి క్యాంపు కార్యాలయాల్లో కలిశారు. మంత్రి కొల్లు రవీంద్రతో ఇసుక వలన ఎదుర్కొం టున్న ఇబ్బందులు వివరించారు. మార్కాపురం ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లోని పలకల పరిశ్రమకు రాయల్టీ ఫీజులు తగ్గించాలని ఎమ్మెల్యే నారాయణరెడ్డి కోరారు.

ప్రధానంగా ఇసుక టన్నేజీ విషయంలో స్పష్టత లేకపోవడంతో టన్ను ధర రూ.2వేల వరకు పడుతోందన్నారు. దీంతో భవన నిర్మాణ పనులు నిలిచిపోతున్నాయని, పర్యవసానంగా కూలీలకు పనిదొరక్క అవస్థలు పడాల్సి వస్తోందని తెలియజేశారు. స్పందించిన మంత్రి రవీంద్ర టన్నేజీతో సంబందం లేకుండా ఇసుక తీసుకు వెళ్లేలా త్వరలోనే ఆదేశాలు ఇవ్వను న్నట్లు తెలిపారు.

పలకల పరిశ్రమకు సంబందించి రాయల్టీ తగ్గించేందుకు తప్పక చర్యలు తీసు కుంటామని హామీ ఇచ్చారు. అనంతరం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖమాత్యులు స్వామిని జిల్లా ఎమ్మెల్యేలు పలువురితో కలిసి వెళ్లి కలిశారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని పలు సమస్యలను గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి మంత్రికి తెలియజేశారు.

జగన్‌పై కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ విసుర్లు

విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్: తిరుమల లడ్డూ వివాదంపై కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ స్పందించారు. తిరుమల లడ్డూ విషయంలో సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామన్నారు. మీడియాతో మాట్లాడుతూ.. ఐదుగురు సభ్యులతో కూడిన కమిటీలో సీబీఐ నుంచి ఇద్దరు, రాష్ట్రానికి చెందిన పోలీసు విభాగం నుంచి ఇద్దరు, ఫుడ్ సేఫ్టీ విభాగం నుంచి ఒకరితో కమిటీ వేసిందన్నారు. ఈ వ్యవహారంలో నిజానిజాలు బయటకు తీయాలని సుప్రీంకోర్టు ఆదేశించిందని తెలిపారు. బీజేపీ గతంలో కూడా అనేక సార్లు గత ప్రభుత్వాన్ని నిలదీయడం జరిగిందని గుర్తుచేశారు. సీఎంగా జగన్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత అనేక హిందూ ఆలయాలపై దాడులు జరిగాయన్నారు. రథం తగులపెట్టినా, రాముడి తల తొలగించినా ఒక్కరిని కూడా జగన్ ప్రభుత్వం అరెస్టు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనేక హిందూ ఆలయాల్లో అపచారాలు చేసే విధంగా వ్యవహరించారని మండిపడ్డారు. గత ప్రభుత్వంలో తిరుమలలో సీఎం అయ్యిండి నిబంధనలను తుంగలో తొక్కారన్నారు.

స్వామివారికి పట్టువస్త్రాలను దంపతులు సమర్పించాలని హిందూ ధర్మం చెబుతుందని.. ఆయన శ్రీమతి అన్యమతాన్ని నమ్ముకు న్నందున జగన్ ఒక్కరే పట్టు వస్త్రాలు ఇచ్చారని విమ ర్శించారు. "నేను వైఎస్ బిడ్డను.. నా తండ్రి చాలాసార్లు తిరుమల వెళ్లారు, నేను కూడా వెళ్లాను అని జగన్ చెబుతున్నారు. మీ తండ్రి కూడా ఏడు కొండలను రెండు కొండలుగా చేయాలని చూసింది వాస్తవం కాదా" అని ప్రశ్నించారు. అన్యమతస్తులు తిరుమల వెళ్లడానికి డిక్లరేషన్ ఇవ్వడం ఎప్పటి నుంచో ఉందన్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు జగనే డిక్లరేషన్ తిరస్కరించారన్నారు. శాస్త్రానికి, ధర్మానికి వ్యతిరేకంగా పట్టు వస్త్రాలు సమర్పించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమల విషయంలో మొదటి నుంచి జగన్ వైఖరి సరగా లేదన్నారు. వాస్తవాలు పూర్తిగా బయటకి తీసేలా సుప్రీంకోర్టు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో సిట్ బృందాన్ని నియమించడం ఆనందంగా ఉందని కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ పేర్కొన్నారు.

డ్రోన్ కనుసన్నల్లో కుప్పం అభివృద్ధి

కుప్పం, విశ్వం వాయిస్ న్యూస్: కుప్పం పట్టణ అభివృద్ధి పనులను డ్రోన్ ద్వారా పర్యవేక్షించే వినూత్న ప్రయోగానికి కుప్పం మున్సిపాలిటీ శ్రీకారం చుట్టింది. కమిషనర్ శ్రీనివాసరావుతోపాటు కౌన్సిలర్లు గురువారం ఆర్టీసీ బస్టాండు ముందు ఎన్టీఆర్ కూడలిలో డ్రోన్‌ను ఎగురవేశారు.కుప్పాన్ని మోడల్ మున్సిపాలిటీగా అభివృద్ధి పరచాలనే సీఎం చంద్రబాబు ఆలోచనల్లో భాగంగానే ఈ కార్యక్రమం చేపట్టినట్టు కమిషనర్ తెలిపారు. టీడీపీ అధికారంలోకి రాకముందు అయిదేళ్ల పాటు మున్సిపాలిటీ దుస్థితి గురించి ఫొటోలను, వీడియోలను ఇప్పటికే తీసి ఉంచారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక మున్సిపాలిటీ అభివృద్ధిలో కదలిక మొదలైంది. అక్కడక్కడా మురుగు కాలువలు, డివైడర్లు, ట్రాఫిక్ సర్కిళ్లలో సుందరీకరణ పనులు జరుగుతున్నాయి. ప్రత్యేకించి పారిశుధ్య నిర్వహణపై కమిషనర్ శ్రీనివాసరావు దృష్టి పెట్టారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు చెత్తపన్ను రద్దు చేసిన నేపథ్యంలో ఇంటింటికీ మున్సిపల్ ట్రాక్టర్లు, చిన్న ఆటోలు పంపి, చెత్తను సేకరించే కార్యక్రమం ఇప్పటికే సాగుతోంది. కమిషనర్ స్వయంగా ఆయా వార్డులకు వెళ్లి, స్థానిక వార్డు కౌన్సిలర్లను కలుపుకుని చెత్తరహిత మున్సిపాలిటీ నిర్మాణంపై ప్రజలకు అవగాహన సదస్సులు కూడా నిర్వహించారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన ఈ వంద రోజుల్లో జరిగిన అభివృద్ధిని డ్రోన్ ద్వారా ఫొటోలు, వీడియోలు తీసి ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్నారు.

మర్రిగూడెం పంచాయతీలో నూతన బోర్ ప్రారంభం

కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్ : అల్లూరి సీతారామ రాజు జిల్లా కూనవరం మండలం మర్రిగూడెం గ్రామపంచాయ తీలోని కుమారస్వామి గాగూడెం గ్రామంలో జల్ జీవన్ మిషన్స్ స్కీం ద్వారా సర్పంచ్ సోందే రామయ్య గారు చేతుల మీదుగా బోరు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ జేఈ భాను ప్రకాష్ గారు మరియు ఆర్డబ్ల్యూఎస్ నాగరాజు వార్డ్ మెంబర్ బొల్లె చిట్టమ్మ, గ్రామస్తులు, శ్రీమంతుల వెంకటరమణ గారు, అరవ శ్రీను గారు, అరవ రమేష్ గారు, బుల్లి రామారావు గారు,బోదాని కుమారస్వామి గారు, ఏ శ్రీను గారు,భూదాని రంగయ్య గారు, తదితరులు పాల్గొన్నారు.

కోతుల గుట్ట ప్రభుత్వ ఆసుపత్రి, చింతూరు ఆసుపత్రిల ఆఫ్‌గ్రేడ్‌కి చర్యలు

కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్ : కూనవరం మండలం కోతుల గుట్ట ప్రభుత్వ ఆసుపత్రి ని 30పడకల నుండి 50 పడకలకు, చింతూరు ప్రభుత్వ ఆసుపత్రి 50పడకల నుండి 100పడకల స్థాయి కి పెంచేందుకు రాష్ట్ర వైద్య మంత్రి శ్రీ సత్యకుమార్ గారి ఆదేశాలు ఇచ్చారు. బిజెపి చింతూరు డివిజన్ కమిటీ లేఖపై ఈ ఆదేశాలు ఇచ్చారు త్వరలో టీడీపీ. బిజెపి. జనసేనకూటమి స్థానిక శ్రీమతి మిరియాల శిరీష దేవి కృషి తో త్వరలో ఆసుపత్రులు అఫ్ గ్రేడ్ చేస్తూ ఆదేశాలువచ్చే అవకాశం ఉంది అని బిజెపి జిల్లా ప్రధాన కార్య దర్శి పాయం వెంకయ్య తెలిపారు.

రైతులకు ఎరువుల పంపిణీ

కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్ : మండలంలోని పెదర్కూర్ గ్రామం లొ వ్యవసాయ శాఖ అద్వర్యంలొ ఎరువులు రైతులకు పంపిణీ చేశారు పంపిణీ లొ పాల్గొన్న మాజీ పాయం వెంకయ్య. స్థానిక ఎంపీటీసీ అమ్మాజి,సర్పంచ్ నాగమణి. వార్డ్ మెంబెర్, పూనెంసురేష్. స్థానిక వ్యవసాయ అధికారి వంశీ, పి. సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వన్‌స్టాప్ సెంటర్ సేవలపై విస్తృత ప్రచారం

ఏలూరు అర్బన్, విశ్వం వాయిస్ న్యూస్: వన్‌స్టాప్ సెంటర్ అందించే సేవలపైన విస్తృత ప్రచారం చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ తెలిపారు. సూచించారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధి కార సంస్థ ఛైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తం కుమార్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వాసుపత్రి ప్రాంగణంలోని వన్ స్టాప్ సెంటర్‌ను రత్నప్రసాద్ సందర్శించారు. వన్‌స్టాప్ సెంటర్‌లో నిర్వహిస్తున్న రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఫిర్యాదుల ను ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను అనుసరించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే వన్‌స్టాప్ సెంటర్‌లో ఉన్న బాధితులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. బాధితులకు అవసరమైన పక్షంలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని తెలిపారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన పోటీలు

చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్: అల్లూరి జిల్లా చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కళాశాల విద్యాశాఖ కమిషనర్ జారీ చేసిన స్వర్ణాంధ్ర 2047 ఉత్తర్వులను అనుసరిస్తూ 12 ప్రధాన అంశాలపై విద్యార్థులకు క్విజ్, డిబెట్, వ్యాసరచన, గ్రూప్ డిస్కషన్ పోటీలను నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. కె.రత్నమాణిక్యం తెలిపారు. స్వర్ణాంధ్ర 2047 పట్ల విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించటం రాష్ట్ర అభివృద్ధి లక్ష్యాలను సాధించాటానికి వారి సూచనలను ఆహ్వానిచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థిని, విద్యార్థులందరూ ఆసక్తిగా పాల్గొని స్వర్ణాంధ్ర 2047ను సాకారం చేసుకోవడాన్కి ప్రతిపాదించిన 12 అంశాలపై తమ ఆలోచనలను ఈ పోటీల ద్వారా అందించారు. ఈ పోటిలలో వివిద అంశాల లో మొదటి, ద్వితీయ, తృతీయ, స్థానాల లో నిలిచిన 9 మంది విద్యార్థులకు ప్రశాంస పత్రాలు మరియు బహుమతులు అందజేశారు. ఈ పోటిలలో పాల్గొన్న78

మంది విద్యార్థులందరికి ప్రశాంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో యన్. యస్. యస్. యూనిట్ అధికారి జి. సాయికుమార్, వైస్ ప్రిన్సిపాల్ యం. శేఖర్, జి. వెంకటరావు, సి. హెచ్. నాగేశ్వరరావు, జి. హరతి, శ్రీనివాస్, మరియు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

డాక్టర్ విద్యార్థిని సున్నం జోషితకు ఘన సన్మానం

- ఆట ఎటపాక మండల కమిటీ ఆధ్వర్యంలో

ఎటపాక, విశ్వం వాయిస్ న్యూస్ : నీట్ – 2024 లో ఆల్ ఇండియా స్థాయి లో మంచి ర్యాంకు సాధించిన ఆదివాసీ ఉద్యమనేత సున్నం వెంకటరమణ – రాజ్యలక్ష్మి దంపతుల పెద్ద కుమార్తె సున్నం జోషితను శుక్రవారం మండలం లోని పాండురంగాపురం గ్రామంలో ఆట మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ క్రమంలో ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి పూసం శ్రీను మాట్లాడుతూ నీట్ 2024 మొదటి ఫేజ్ లోనే సీటు సాధించి ప్రముఖ వైద్య కళాశాల పిన్నమనేని సిద్ధార్థ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఫౌండేషన్ ,గన్నవరం ,విజయవాడ నందు సీటు పొందడం ఆదివాసీ సమాజానికి ఎంతో గర్వకారణమని అన్నారు. వెంకట రమణ ఆదివాసి సమస్యలపై అనేక ఉద్యమాలు చేస్తూ తన ప్రభుత్వ ఉద్యోగాన్నే తృణప్రాయంగా వదులుకున్నారని ఆర్థికంగా ఇబ్బంది ఉన్న ఆదివాసీల సమస్యలపై రాజీలేని పోరాటాలు చేస్తూ, ఒక పక్క కుటుంబ బాధ్యతలు చూస్తూ , ఇద్దరు కుమార్తెలను భారంగా భావించకుండా , కొడుకులుగా భావించి చదువులో ఎక్కడ నిర్లక్ష్యం చేయకుండా ఒక ప్రణాళిక బద్ధంగా వాళ్ళని ముందుకు తీసుకెళ్లి వారి లక్ష్యం సాధించడంలో కృషి చేశారని అన్నారు. కుమారి జోషిత వైద్య విద్యను పూర్తి చేసి , ఆదివాసి గ్రామాలకు వైద్య సేవలు అందించాలని అలాగే నేటి ఆదివాసి యువత జోషితను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఆట జిల్లా ప్రధాన కార్యదర్శి కణితి రామకృష్ణ , మండల అధ్యక్షులు కాక రాజు , జిల్లా కార్యదర్శి పాయం ప్రసాద్ , ఇరకం కాంతారావు , డాక్టర్ తుర్రం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నాటి యూనివర్శిటీ మిత్రుడైన

నేటి మంత్రి డాక్టర్ రామన్నను కలిసిన డాక్టర్ హర్షన్న

- యూనివర్శిటీ చదువుల నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్న ఇద్దరు మిత్రులు

తెనాలి, విశ్వం వాయిస్ న్యూస్ : కులం ఏదైనా, మతం ఏదైనా ఆ ఇద్దరూ యూనివర్శిటీ కాలం నాటి చిరకాల మిత్రులు. నాటి యూనివర్శిటీ రోజుల్లో ఆ ఇద్దరూ కలిసి యూనివర్శిటీ ప్రతినిధులుగా ఎన్నికైన వారే.అయితే ఆంధ్రా యూనివర్శిటీ నుంచి డాక్టరేట్ డిగ్రీలను అందుకున్న ఆ ఇరువురూ నేటికీ చిరకాల మిత్రులే. ఆ ఇద్దరూ ఎవరో కాదు రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల.రామా నాయుడు (రామన్న), ఆయన యూనివర్శిటీ చదువుల కాలం నాటి మిత్రులు డాక్టర్ మండే.హర్ష ప్రీతం దేవ్ కుమార్ (హర్షన్న).ఏ దేశమేగినా, ఎందు కాలిడినా, ఏ పీఠమెక్కినా, ఎవ్వరెదురైనా, పొగడరా ఈ తల్లి భూమి భారతిని, లేదురా ఇటువంటి మైత్రి ఈ భూమి యందు అన్నట్లుగా ఈ ఆంధ్రా యూనివర్శిటీ మిత్రులు మరలా కలుసుకొని తమ కాలేజి కాలం నాటి జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకొని కాసేపు ముచ్చటించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా ఉన్న తన చిరకాల మిత్రుడు డాక్టర్ నిమ్మల రామానాయుడును ఆయన యూనివర్శిటీ కాలం నాటి మిత్రుడు,నేడు ఆంధ్ర కేసరి యూనివర్శిటీలో ఎన్.ఎస్.ఎస్. సమన్వయకర్తగా పని చేస్తున్న డాక్టర్ మండే.హర్ష ప్రీతం దేవ్ కుమార్ అమరావతిలోని మంత్రి ఛాంబర్ లో గురువారం కలుసు కున్నారు. వివరాలలోకి వెళితే పశ్చిమ గోదావరి జిల్లా, పాలకొల్లు ప్రాంతానికి చెందిన డాక్టర్ నిమ్మల. రామా నాయుడు విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్శిటీలోని శ్రీకృష్ణ దేవరాయల హాస్టల్ లో ఉంటూ ఎం.ఫార్మసీ చదివిన అనంతరం అదే హాస్టల్ లో ఉంటూ పిహెచ్.డి చేసారు. ఆయన యూనివర్శిటీ లో చదువుకునే రోజుల్లో ఆంధ్రా యూనివర్శిటీ లోని శాతవాహన హాస్టల్ నందు ఉంటూ పీజీ సోషల్ వర్క్ చదువుతున్న గుంటూరు జిల్లా తెనాలి ప్రాంతానికి చెందిన మండే. హర్ష ప్రీతం దేవ్ కుమార్ తో స్నేహం ఏర్పడింది. హర్ష ప్రీతం దేవ్ కుమార్ కూడా అదే హాస్టల్ లో ఉంటూ పిహెచ్.డి పూర్తి చేసారు. అప్పటి నుంచి ఇప్పటి వరకూ వారిద్దరూ సందర్భం వచ్చినప్పుడల్లా యూనివర్సిటీ కళాశాల కాలం నాటి జ్ఞాపకాలు అప్పుడప్పుడూ గుర్తుకు తెచ్చుకొని కాసేపు ముచ్చటించుకోవడం జరుగుతోంది. ఆనాటి రోజుల్లో ఈ " ఇద్దరు మిత్రులు" యూనివర్శిటీ కాలం నాటి ఎన్నికల్లో తాము సూచించిన ప్యానల్ లోని వ్యక్తులను గెలిపించుకునే వారు. ఆంధ్రా యూనివర్శిటీ విద్యార్థులు, అధ్యాపకుల పరంగా చాలా యూనివర్సిటీ అయినా కూడా వీరి రాజకీయ ఎత్తుగడల ముందు ప్రత్యర్థుల ప్యానల్‌లోని పోటీ దారులకు ఓటమి తప్పేది కాదు. అటువంటి రాజకీయ వ్యూహాలను అమలు చేయడంలో చిన్నతనం నుంచే అనగా కళాశాల రోజుల నుంచే మంచి ధృడ సంకల్పం కలిగిన డాక్టర్ రామా నాయుడు పాలకొల్లు నుంచి పోటీ చేసిన ప్రతిసారి గెలుస్తూనే ఉన్నారు. ఈ నేపథ్యంలో తన చిరకాల మిత్రుడు డాక్టర్ నిమ్మల రామా నాయుడుకి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రి పదవిని కేటాయించారు. డాక్టర్ హర్ష శుక్రవారం తన కాలేజీ కాలం నాటి మిత్రుడైన డాక్టర్ రామన్నను కలుసు కొని, బొకెను ఇచ్చి హృదయ పూర్వక అభినందనలు తెలిపారు. తన మిత్రుడు డాక్టర్ నిమ్మల రామా నాయుడు భవిష్యత్ లో ఇంకా ఉన్నత స్థాయిలో మంచి పదవులను పొందాలని తాను భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు డాక్టర్ మండే.హర్ష ప్రీతం దేవ్ కుమార్ శుక్రవారం విలేఖరులకు తెలిపారు.

జంతువులు కూడా అమూల్యమైన సంపదే

కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్: జంతువులతో మానవజాతి సంబంధాలు చాలా విలువైనవని, మన జీవితాన్ని సుసంపన్న చేసే అమూల్యమైన సంపద అని న్యాయవాది రవిశంకర్ పట్నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రపంచ జంతు దినోత్సవం పురస్కరించుకుని జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. జంతువుల హక్కులు, సంక్షేమం కోసం 1925 నుండి ప్రతి ఏటా అక్టోబర్ 4న ప్రపంచ జంతు దినోత్సవం గా జరుపుకుంటున్నామని అన్నారు. జంతువుల పట్ల క్రూరత్వంలో ప్రపంచ వైఖరి లో మార్పు కోసం ఈ దినోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా జంతు సంక్షేమ ఉద్యమాలను సమన్వయం చేయడం దీని లక్ష్యమన్నారు. ప్రకృతి జీవావరణ సమతుల్యతకు పర్యావరణ వ్యవస్థలలో అన్ని జాతులు సహజీవనం చేస్తాయని అన్నారు. అందులో భాగమైన జంతువులను రక్షించాలని, గౌరవించాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణకు, మానవ శ్రేయస్సు కు జంతువులు గణనీయంగా దోహదపడుతున్నాయని అన్నారు. జంతువులను వేటాడటం, వాటి పట్ల క్రూరత్వం తగదన్నారు. జంతువులను పెంచుకోవడం, వాటికి ఏమైనా గాయం అయితే మెరుగైన చికిత్స చేయించాలని పట్నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, రేలంగి బాపిరాజు, శిరీష, రాజా తదితరులు పాల్గొన్నారు.

కూనవరం రేంజర్‌గా ఎం.కరుణాకర్

కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్ : బదిలీలో భాగంగా కూనవరం రేంజ్ ఆఫీసర్‌గా పని చేస్తున్న పిమోహిని విజయ లక్ష్మి ఏలూరు వైల్డ్ లైఫ్ కి బదిలీ కాగా ఆమె నుండి జిల్లా రంప చోడవరం అటవీ మండలం ఫోక్స్ పేట రేంజ్ నందు పనిచేసి కూనవరం రేంజ్ ఆఫీసర్ గా ది 4.10.2024 (శుక్రవారం)బాధ్యతలు స్వీకరించారు. రేంజ్ సిబ్బంది భాగస్వామ్యంతో సబ్ డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ కూనవరం కెవిఎస్ రాఘవరావు మరియు డీఎఫ్ఓ చింతూరు వారి ఆదేశాల మేరకు అటవీరక్షణ వన్యప్రాణి సంరక్షణ పర్యావరణహితకై కృషి చేస్తాను అని అటవీ నేరాలను పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తానని ఈ సందర్భంగా తెలిపినారు. కలప అక్రమ రవాణాపై 7989785623 నెంబర్ కు ఎవరైనా సమాచారం ఇవ్వవచ్చు అని తెలిపారు

అమ్మను పూజిస్తే విశేష ఫలితాలు

కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్: చరాచర సృష్టి అంతా శక్తి ప్రధానంగా సాగుతోందని, ఈ నవరాత్రుల్లో అమ్మవారిని నిష్టతో పూజిస్తే విశేష ఫలితాలు లభిస్తాయని ఆధ్యాత్మికవేత్త రవిశంకర్ పట్నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం సర్పవరం జంక్షన్ లో అలియన్స్ క్లబ్ శ్రీ అభ్యుదయ ఆధ్వర్యంలో దేవీ నవరాత్రులను పురస్కరించుకుని వృద్ధులకు నూతన వస్త్రాలు పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవకోటి సృష్టికి మూల కారణం స్త్రీ కనుక ఆదిపరాశక్తిని స్త్రీ రూపంలో పూజించాలన్నారు. నవరాత్రుల మహోత్సవాలలో పేదలకు నూతన వస్త్రాలు పంపిణీ చేసిన క్లబ్ సభ్యులు అభినందనీయులని పట్నాయక్ తెలిపారు. క్లబ్ అధ్యక్షులు సంధ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అలియన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ కే. ముని రెడ్డి, ప్రాంతీయ చైర్మన్ సిహెచ్ వరప్రసాద్ , సింగంశెట్టి పద్మ, అడబాల రత్న ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా జరిగిన ఏ.కే.యూ స్పోర్ట్స్ బోర్డు సమావేశం

రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు ఆధ్వర్యంలో జరిగిన సమావేశం

ప్రకాశం, విశ్వం వాయిస్ న్యూస్ : ఉమ్మడి ప్రకాశం జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేయబడిన ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన స్పోర్ట్స్ బోర్డు సమావేశం శుక్రవారం ఏ.కే.యూ. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు అధ్యక్షతన రిజిస్ట్రార్ ఛాంబర్ నందు నిర్వహించారు. ఈ సమావేశం ఏ.కే.యూ. ఉప కులపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి ప్రత్యేక అనుమతితో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు నిర్వహించారు. ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ప్రొఫెసర్ల తోబాటు ఏ.కే.యూ. పరిధి లోని వివిధ కళాశాలల తరుపున బోర్డు సభ్యులుగా ఉన్న ప్రిన్సిపాల్, వ్యాయామ అధ్యాపకులు, ఇతర యూనివర్సిటీలకు చెందిన ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు ప్రొఫెసర్లు పాల్గొని ఈ సమావేశంలో పలు అంశాలపై సుధీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో 2024 – 25 విద్యా సంవత్సరానికి సంబంధించి స్పోర్ట్స్ విధానాలను పూర్తిగా అభివృద్ధిపరచడం, ఇంటర్ యూనివర్శిటీ టోర్నమెంట్స్, ఇంటర్ కాలిజియేట్ టోర్న మెంట్స్ నిర్వహణ, ఖేలో ఇండియా పోటీల నిర్వహణ, ఆటల పోటీలలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభా పాటవాలను ప్రదర్శించిన విద్యార్థులకు అదనపు మార్కులు ఇవ్వటం తదితర అంశాల గురించి ఈ సమావేశంలో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసిన శ్రీ వేంకటేశ్వర యూనివర్శిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు డైరెక్టర్ ప్రొఫెసర్ ఎం.శివ శంకర్ రెడ్డి, యోగి వేమన యూనివర్శిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు డైరెక్టర్ డాక్టర్ కే.రామ సుబ్బా రెడ్డి, జే.ఎన్.టి.యూ.కాకినాడ ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు డైరెక్టర్ డాక్టర్ జి. శ్యామ్ కుమార్ తదితరులు పలు విషయాలను ఏ.కే.యూ. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు దృష్టికి తీసుకొని వెళ్లారు.నూతనంగా ఏర్పడిన ఆంధ్ర కేసరి యూనివర్శిటీ నందు స్పోర్ట్స్ బోర్డు ద్వారా సుశిక్షితులైన క్రీడా కారులను తయారు చేయడమే తమ ప్రధాన లక్ష్యమని,ఇందు కోసం తాము యూనివర్శిటీ పరంగా శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు బోర్డు సభ్యులకు సూచన ప్రాయంగా వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఆంధ్ర కేసరి యూనివర్శిటీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.రాజ మోహన్ రావు, సిడీసి డీన్ ప్రొఫెసర్ జి.సోమ శేఖర, కనిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల వ్యాయామ అధ్యాపకులు డాక్టర్ బి రమేష్ బాబు, చీరాల లోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.ఎన్. మురళి తదితరులు పాల్గొన్నారు. చివరగా ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు డిప్యూటీ డైరెక్టర్, సమావేశపు కార్యదర్శి డాక్టర్ ఐ.దేవీ వర ప్రసాద్ వందన సమర్పణతో సమావేశం ఘనంగా ముగిసింది.

నూతన ఎంపీడీవో బాధ్యతలు స్వీకరణ

చిప్పగిరి, విశ్వం వాయిస్ న్యూస్: చిప్పగిరి మండల నూతన ఎంపీడీవో గా టి అల్లా ప్రకాష్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన రాకను పరిపాలన అధికారి శ్రీనివాసులు, యువ ఆర్డి బాలన్న ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు స్వాగతిస్తూ ఆయనను శాలువా వేసి పూల బోకే తో ఘనంగా సన్మానించారు. ఆలూరులో విధులు నిర్వహిస్తున్న అల్లా బకాష్ సాధారణ బదిలీలలో భాగంగా చిప్పగిరికి వచ్చినట్లు ఆయన తెలిపారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం నిర్వహించి మాట్లాడారు. మీకందరికీ కూడా నేను సుపరిచితుడేనని అన్నారు. విధులలో పారదర్శకంగా పని చేయాలన్నారు. ముఖ్యంగా గ్రామాలలో పారిశుద్ధ్య పనులపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచి అంటువ్యాధులు ప్రబలకుండా దోమల నివారణకై బ్లీచింగ్ పౌడర్, ఫాగింగ్ చేయిస్తూ చర్యలు చేపట్టాలన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మనమందరం విధులలో అలసత్వం వహించకుండా సమయానికి కార్యాలయాలకు వెళ్లేలా చూసుకోవాలన్నారు. పలువురు సర్పంచులు ఎంపీడీవోకు పుష్పగుచ్చం అందజేశారు. అలాగే మండల కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా శ్రీనివాస్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఏపీవో మాధవ శంకర్ పంచాయతీ కార్యదర్శులు సిసింద్రీ, నరేంద్ర, జైరామ్ నాయక్, రామాంజనేయులు, ప్రమీల, శ్రీ ప్రియ, శ్రీదేవి పాల్గొన్నారు.

బాప్తిస్తు పవన్ కళ్యాణ్ రష్యా కుట్ర గెలుస్తుందా !

- సనాతన హిందూ ధర్మం శక్తి గెలుస్తుందో త్వరలో రష్యా కుట్ర దారులు తెలుసుకుంటారు
- మేడా శ్రీనివాస్ హెచ్చరిక

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: ఈ సంధర్భంగా మేడా శ్రీనివాస్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ సనాతన హిందూ ధర్మానికి ఎంత అపచారం జరుగుతుంది. మౌనం మత్తుతో శాపానికి గురి కాబోతున్న భక్తులు ఎవరు..! రాజకీయ స్వలాభం కోసం సనాతన ధర్మం అంటు అన్యమతస్తుడు అయిన రష్యా బాప్తిస్తు పవన్ కళ్యాణ్‌తో ఉపన్యాసాలా ! హిందూ ధర్మా నికి సూక్తులా ! అపచారం .. పవన్ కళ్యాణ్‌తో హిందూ ధర్మనికి మకిలి పట్టిస్తే తరతరాలు ఆ పాపం వెంటాడుతూనే ఉంటుంది తస్మాత్ జాగ్రత్త. శ్రీ కలియుగ వేంకటేశ్వరస్వామి వారి లడ్డు ప్రసాదాన్ని రాజకీయం చేసిన పవన్ కళ్యాణ్ ఎప్పటికి క్షమార్హుడు కాడు హిందూ ముసుగులో అన్యమతస్తుడు పవన్ కళ్యాణ్ తో సనాతన ధర్మం కోసం హిందువులను రెచ్చకొట్టడమే యుగాంతా నికి తొలి సాంకేతమా ! మన సనాతన హిందూ ధర్మంలో అత్యం త విశిష్ట ప్రాధాన్యత గల "గో " మాతను తినండి ,నేను తింటు న్నాను అని ఉన్మాదాన్ని ప్రేరేపించిన పవన్ కళ్యాణ్ కు స్వచ్ఛమైన హిందువులు గుణపాఠం చెప్పి సనాతన హిందూ ధర్మం యొక్క ఆశీస్సులు పొందాలి. "గో"మాతను తినమని చెప్పిన హైందవ ఉగ్రవాది పవన్ కళ్యాణ్ వెంట హిందువులు నడిస్తే శతాబ్దల దరిద్రం వెంటాడటం ఖాయం. కొంతమంది హిందూ భక్తులు కొన్ని భలహీనతలతో పవన్ కళ్యాణ్ కు జై కొట్టడం ఆ నాటి రాక్షస సంతతి ఖర్మ నేటి కలి యుగంలో నెత్తిన పెట్టుకుని మోయటం వంటిది. ప్రపంచం లో అనేక కుట్ర లను హిందూ వ్యతిరేక శక్తులను తట్టుకుని నిలబడిన అత్యంత శక్తి వంతమైన హిందూ సనాతన ధర్మం కు పవన్ కళ్యాణ్ రష్యా కుట్ర పెద్ద లెక్క కాదు అని హిందూ భక్తులు గ్రహించి పవన్ కళ్యాణ్ కు దూరంగా ఉండటం శ్రేయస్సు కారం అని గుర్తించండి. రావాణాసురుడు అత్యంత శివ భక్తుడైనప్పటికి రాక్షస సంతతికి చెందిన వాడు, రాక్షస గుణంతో రాజ్యాన్ని నాశనం చేస్తున్నాడు కాబట్టే దైవ స్వరుపుడైన శ్రీ రాముడు చేత అంతమొందింపబడ్డాడు . నేడు రాక్షస స్వరూప గుణంతో పవన్ కళ్యాణ్ హిందూ సంతాన ధర్మం పై కుట్రకు పూనుకున్నాడు. మన కన్ను మనతోనే పొడి పించటానికి కంకణం కట్టు కున్న పవన్ కళ్యాణ్ కు యావత్ హిందువులు గుణపాఠం చెప్పకపోతే మత కలహాలతో భారతదేశం శాంతి భద్రతల సమస్యలు ఎదుర్కొంటుంది. సనాతన హిందూ ధర్మం శక్తి ముందు పవన్ కళ్యాణ్ రష్యా కుట్ర గెలవడం కష్టం అని తెలియచేస్తున్నాము. అఖండ భారతదేశం యొక్క చరిత్ర గమనిస్తే రాక్షసులు ఎంత మంది వున్నా సనాతన ధర్మం యుద్ధ యోధుడు శ్రీ రామచంద్ర మూర్తి దే విజయం అని మరువరాదు . కౌరవ దౌర్జన్యం తో రాజ్యాన్ని అల్లకల్లోలం చేసిన దుర్యోదనుడు ఆగడాలు శ్రీ కృష్ణ భగవానుడు ముందు చెల్లలేదని రష్యా కుట్రను అమలు చేస్తున్న పవన్ కళ్యాణ్ గ్రహించాలి . అంతిమ విజయం సనాతన హిందూ ధర్మందే అని పవన్ కళ్యాణ్ రష్యా కుట్రకు త్వరలోనే అర్థంమైతుందని హెచ్చిరిస్తున్నాము. పవన్ కళ్యాణ్‌కు " గో "మాత శక్తి, సనాతన హిందూ ధర్మం యొక్క శక్తి త్వరలో తెలిసే రోజులు యావత్ ప్రపంచానికి మరి ముఖ్యంగా రష్యా కుట్ర దారులకు తెలుస్తుంది. సనాతన హిందూ బందువులారా మన సనాతన ధర్మాన్ని సినిమా మత్తులో బాప్టిస్ట్ రష్యా కుట్రలకు తలోగ్గొద్దు. ప్రాణాలైన అర్పించి హిందూ సనాతన ధర్మాన్ని కాపాడటమే ప్రతి హిందువు అంతిమ కర్తవ్యం.. శ్రీ శ్రీ కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి లడ్డు ప్రసాదం పై రాజకీయ కుట్ర జరిపిన ,ప్రసాద పవిత్రతకు కారకులకు,అందు కుట్రకు గల కీలక బృందానికి త్వరలో సరైన సనాతన హిందూ శాపానికి గురి కాబడుతున్నారని సనాతన హిందూ ధర్మం భక్తుడిగా హెచ్చిరిస్తున్నాము. బాప్తిస్తు పవన్ కళ్యాణ్ రష్యా కుట్రకు కొన్ని కార్పొరేట్ మీడియా సంస్థలు సహకరించటం కూడా సనాతన హిందూ ధర్మం కు చేస్తున్న ద్రోహం గానే భావించాలి,తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు..అని మేడా శ్రీనివాస్ హెచ్చరించారు.

కూటమి ప్రభుత్వంలో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు ప్రాధాన్యత ఇస్తున్నాం

- నైపుణ్యత కలిగిన, ఔ త్సాహిక పారిశ్రామిక వేత్తలకు రుణాలు మంజూరు చేయాలి
- వ్యవసాయ, అనుబంధ రంగాలకు , ఎఫ్ పి వో ల ప్రోత్సాహం అందివ్వాలి
- బ్యాంకుల్లో రుణాలు అందించడంలో ఆర్థికంగా వెనుకబడిన వారికి బలహీన వర్గాలకు, యువతకు ప్రాధాన్యత ఇవ్వాలి
- మంత్రి కందులు దుర్గేష్ , జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: బ్యాంకర్లు వ్యవసాయ అనుబంధ రంగాల్లో రుణాలు ఇచ్చేందుకు బ్యాంకర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఫారం ప్రొడ్యూస్ ఆర్గనైజేషన్ (ఎఫ్ పి వో) ప్రోత్సహం అందించాల్సి ఉందనీ రాష్ట్ర పర్యటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ కోరారు. శుక్రవారం కలక్టరేట్ లో బ్యాంకర్ల జిల్లా సంప్రదింపుల కమిటీ సమావేశం మరియు జిల్లా స్థాయి సమీక్షా సమావేశం కలెక్టరు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం బ్యాంకర్లు మొదటి త్రైమాసికంలో అన్ని విభాగాలలో సాధించిన మొత్తం వృద్ధి బాగుందనీ పేర్కొన్నారు. సందర్భంగా ముఖ్య అతిథి, పర్యటక శాఖ మంత్రి కందులు దుర్గేష్ మాట్లాడు తూ, ముఖ్యమంత్రి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందనీ, ఆ క్రమంలో యువతకు, స్వయం సహాయక సంఘాల మహిళలు రుణాలు ఇచ్చేందుకు సరళీకృతం గా వ్యవహరించాల్సి ఉంటుందన్నారు. ఆక్వా కల్చర్, అనుబంధంగా యూనిట్స్ ఏర్పాటు చెయ్యాలని పేర్కొన్నారు. బ్యాంకింగ్ రంగంలో ఆర్థిక నిధులు ప్రధాన పాత్ర పోషిస్తు అత్యంత ప్రాధాన్యత కలిగి ఉందని, బ్యాంకింగ్ రంగం సామాన్యులకి అందుబాటులో ఉండేలా నేడు మోడీ నాయకత్వం లో ఎన్నో ఆవిష్కరణలు జరిగా యని పేర్కొన్నారు. స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు బ్యాంకులు చొరవ చూపాలని, అల్పాదాయ, ఆర్థిక బలహీన వర్గాల వారికీ చేదోడుగా ఉండేలా రుణాలు ఇచ్చేందుకు చర్యలను తీసుకోవాలని కోరారు. సగటు మనిషి జీవన స్థితిగతులు మార్పు తీసుకుని రావడంలో బ్యాంకింగ్ రంగం ద్వారా రుణాలు అందించటంలో నిబద్ధత చూపాల్సి ఉంటుందన్నారు. లక్ష్య సాధనలో నిర్ణాయక పాత్ర పోషించక పోవడం చూస్తున్నామన్నా రు. సమన్వయం చేసుకోవడం ద్వారా మాత్రమే సాధికారిత దిశగా అడుగులు పడతాయనడం లో ఎటువంటి సందేహం లేదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లడుతూ, వార్షిక ఋణ ప్రణాళిక లక్ష్య సాధనలో వెనుకబడిన బ్యాంకర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం యూనిట్స్ గ్రౌండింగ్ చెయ్యలన్నారు. ఎమ్ ఎస్ ఎమ్ ఈ యూనిట్స్ గ్రౌండింగ్ విషయంలో వ్యాలు ఎడిషన్ కి తోడ్పాటు అందించే దిశగా ఉండాలన్నారు. జిల్లాలో ఒక లక్ష మంది రైతులకు సీసీఆర్సీ కార్డుదారులను జారీ చేశామని, ఆమేరకు రుణాలు ఇచ్చేందుకు చర్యలను తీసుకోవాలని తెలిపారు. భూ యజమానులకి ఇచ్చే రుణాలను సాగు రుణాలు గా ఏవిధంగా పరిగణనలోకి తీసుకుంటారు అని ప్రశ్నించారు. క్రాప్ రుణాలు ఇచ్చేందుకు ముందుకు రాని బ్యాంకుల నుంచి స్వయం సహాయక సంఘాల ఖాతాలను మార్పు చెయ్యాల్సి ఉంటుందనీ స్పష్టం చేశారు. మేప్మా ఆద్వర్యంలో ప్రతిపాదించే మార్కెటింగ్ ఆధారుత్స్ రుణాలను పిఎం స్వనిది, సఖి తదితర పథకాలను వర్తింప చేసేలా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాల ని ఆదేశించారు. ఎఫ్ పి ఓలు ఏర్పాటు చేసే దిశలో ప్రకృతి వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించాల్సి ఉందని పేర్కొన్నారు. అగరాబత్తి యూనిట్స్ మార్కెటింగ్ ప్రోత్సహం అందించే క్రమంలో

దృష్టి పెట్టాలని సూచించారు. బ్యాంకర్లు ఇబ్బందులను తెలుసు కుని పరిష్కారం చేసేందుకు చక్కటి వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. అవసరమైన వ్యక్తులకు సరైన సమయంలొ రుణాలు మంజూరు చేస్తే ఫలితాలు రావడం జరుగుతుందని అన్నారు. అందుకు ఉదాహరణ స్వయం సహాయక సంఘాల రుణాలు అన్నారు. వ్యవసాయం చేసే కౌలు రైతులకు మాత్రమే రుణాలు మంజూరు కు బ్యాంకర్లు చొరవ చూపాలన్నారు. కౌలు రైతులకు, వ్యవసాయం చేసే వారికే ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. చేనేత కార్మికులు కూడా అదే విధంగా రుణాలు ఇవ్వాలని కోరారు. బలహీన వర్గాలకు రుణాలు ఇచ్చేం దుకు బ్యాంకర్లు ముందుకు వస్తే రుణాలు వసూలు చేసే దిశగా ప్రభుత్వ యంత్రాంగం సహకారాన్ని అందించడం జరుగుతుంది అని స్పష్టం చేశారు. ఔత్సాహిక, యువ పారిశ్రామిక వేత్తలకు రుణాలు ఇచ్చేందుకు ముందుకు రావలని కోరారు. మండల స్థాయిలో సంయుక్త బ్యాంకర్లు, సమన్వయ శాఖల కమిటి సమావేశాలు నిర్వహించి, క్షేత్ర స్థాయిలో బలోపేతం చేయడానికి సాధ్యం అవుతుందని కలెక్టరు ప్రశాంతి పేర్కొన్నారు. సిడ్బి అధ్వర్యంలో మహిళా పారిశ్రామిక వేత్తలను గుర్తించి నైపుణ్యం కలిగి సరైన మార్కెటింగ్ సదుపాయాలు కల్పించడం కోసం తగిన ప్రణాళికలు రూపొందిస్తున్నారనీ, వాటిని వాల్యూ యాడెడ్ సర్వీస్ ను అనుసంధానం చెయ్యాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అప్పుడే తగిన మార్కెటింగ్ ప్రోత్సహం లభిస్తుందన్నారు. గత ఏడాది 2023-24లో వివిధ కేటగిరిలలో రూ.16,284 కోట్ల మేర లక్ష్యాలకు గాను 20,388 కోట్లు (125.20%) సాధించడం జరిగిందని యు బి ఐ రీజనల్ హెడ్ / కన్వినర్ ఏ. విశ్వేశ్వర రావు తెలియ చేశారు. ప్రస్తుత 2024-25 కు గానూ నిర్ణయించిన రూ.18899 కోట్ల కు గానూ జూన్ తో ముగిసిన తొలి త్రై మాసికానికి 7,646 కోట్లు (40.45%) శాతం సాధించి నట్లు తెలిపారు. ఈ సమావేశంలో నాబార్డ్ ఏ జి ఎమ్ వై ఎస్ నాయుడు ,అర్బిఐ ప్రతినిధి నాగ ప్రవీణ్,ఎల్ డి ఎమ్ డి వివి ప్రసాద్, బ్యాంకర్లు,ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రఘుదేవపురంలో బాలయోగిని పరామర్శించిన నీరుకొండ వీరన్న చౌదరి

సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్: తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం రఘుదేవపురం గ్రామంలో అనారోగ్యం తో బాధపడుతున్న బాలయోగిని రాజానగరం నియోజకవర్గ బిజెపి కన్వీనర్ నీరుకొండ వీరన్న చౌదరి పరామర్శించారు. అనంతరం బిజెపి నాయకులు ప్రకాశరావు ఇంటి వద్ద కార్య కర్తల ముఖ్య సమావేశం జరిగింది. కార్యక్రమంలో నీరుకొండ వీరన్న చౌదరి మాట్లాడుతూ మోడీ ఆశయాలకు ఆకర్షితులై ప్రముఖ దళిత నేత సీనియర్ నాయకులు మద్దాల కొండలరావు బిజెపిలో చేరారని వారు చేరడం పార్టీకి శుభ పరిణామమని ఆయన ఆనందాన్ని వ్యక్తం చేశారు. శక్తి వంచన లేకుండా శ్రద్ధ తో పార్టీ కోసం పని చేయాలని కోరారు. దళిత నేత కొండల రావు మాట్లాడుతూ శక్తివంతం లేకుండా పార్టీ కోసం పని చేస్తానని అన్న నందమూరి తారకరామారావు కుమార్తె రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు పురందరేశ్వరి ద్వారా కండువా వేసుకున్న నేను నా మాట నిలబెట్టుకుంటానని అన్నా రు. బిజెపి నాయకులను కార్యకర్తలను కలుపుకుంటూ పార్టీకి సేవలందిస్తానని ఆయన అన్నారు. ఈ శుభ సందర్భంగా నాయకులు కార్యకర్తలు సీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమం లో బిజెపి రాజానగరం నియోజకవర్గ కన్వీనర్ నీరుకొండ వీరన్న చౌదరి, బిజెపి మండల ఉపాధ్యక్షులు బోడపాటి జయరాం, దాసరి సుబ్బారావు, మండల ఉపాధ్యక్షులు సత్యం రామకృష్ణ, దళిత నాయకులు మద్దాల కొండలరావు, మండల బిజెపి జనరల్ సెక్రటరీ పెరుగు శ్రీనివాసరావు, జిల్లా యూత్ వింగ్ ఖండవల్లి సాయి, కాంద్రేగుల సూర్య ప్రకాశరావు, మండల ఎస్సీ సెల్ వీది దుర్గాప్రసాద్,రాపాక వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

నూజివీడు ఆర్‌డిఒగా వాణి బాధ్యతలు

నూజివీడు టౌన్, విశ్వం వాయిస్ న్యూస్: నూజివీడు ఆర్‌డిఒ గా నియమితులైన ఎం.వాణి కలెక్టర్ కె.వెట్రిసెల్విని మర్యాదపూర్వకంగా కలుసుకొని పూల మొక్కను అం దించారు. అనంతరం నూజివీడు ఆర్‌డిఒగా బాధ్యతలు స్వీక రించారు. మచి లీపట్నం రెవెన్యూ డివిజనల్ అధికారిగా పని చేసి సాధారణ బదిలీలో భాగంగా నూజివీడు బదిలీ అయినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెడతానని తెలిపారు. ఇప్పటివరకు నూజివీడు ఆర్‌డిఒగా పని చేసిన భవానీశంకరి తాడేపల్లిగూడెం ఆర్‌డిఒగా బదిలీ అయ్యారు.

విద్యార్థినులు ఆత్మస్థైర్యం... మనోధైర్యంతో ఉండాలి

- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ హితవు
- ఎస్‌కెఆర్ మహిళ కళాశాలలో మీ భద్రత మా బాధ్యత కార్యక్రమంలో విద్యార్థులతో ముఖాముఖి

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: విద్యార్థినులు ఆత్మస్థైర్యం.. మనో ధ్యైర్యంతో ఉండాలని, ఆత్మ రక్షణ కోసం మార్షల్ ఆర్ట్స్ వంటి విద్యలను నేర్చుకోవా లని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ హితవు పలికారు. స్థానిక ఎస్‌కె ఆర్ మహిళ కళాశాల ఆవరణలో విద్యార్థి నుల్లో ధ్యైర్యం నింపేందుకు.... అలాగే గంజాయి... బ్లేడ్ బ్యాచ్ల నిర్మూలనలో భాగంగా మున్సిపల్ కార్పోరేషన్, పోలీసు, ఎక్సయిజ్ సంయుక్త ఆధ్వర్యంలో "మీ భద్రత - మా బాధ్యత" కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం వల్ల విద్యార్థులకు రక్షణగా ఉంటుందన్నారు. సమాజంలో ప్రస్తుతం జరుగుతున్న సంఘటల నేపధ్యం లో విద్యార్థినలు ప్రతి విషయం పట్ల అవగాహన కలిగి సమయస్ఫూర్తిగా వ్యవహరించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఎప్పుడు అండగా ఉంటుందని, మహిళల గౌరవ మర్యాధు లకు ఎవరు విఘాతం కలిగించినా.. వారు ఎంతటి వారైనా చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి వెనుకాడేది లేదని ఆయ న అన్నారు. ముఖ్యంగా యువత మహి ళల పట్ల గౌరవంగా ఉండాలని, అదే విధంగా సమాజంలో బాధ్యతయుతమైన పౌరులుగా తమ బాధ్యతలు నిర్వహిస్తూ సమాజాభివృద్ధికి తోడ్పడాలని ఆయన హితవు పలికారు. కొంతమంది యువకు లు గంజాయి ఇతర మత్తు పానీయాలకు బానిసల్కె తమ బాధ్యతలను మర్చిపోతు న్నారని, ఇందుమూలంగా వారు చెడు మార్గాన వెళ్లే అవకాశం ఉందన్నారు. మహిళా శక్తి అమోఘమైనదని వారు ఎటు వంటి కార్యక్రమం తలపెట్టిన విజయ వంతం అవుతుందన్నారు. మహిళల భద్రత అనేది సమాజంలోని అనేక అంశాలను ప్రభావితం చేసే క్లిష్టమైన అంశం అన్నారు. మహిళలు, బాలికల

భద్రతకు సంబంధించి అన్ని విధాల తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందు కోసం మహిళా రక్షక్ అని నూతన కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ ఆవిష్కరించడం జరిగిందని అన్నారు. మహిళలు, బాలికల రక్షణ కొరకు జిల్లా పోలీసు వారు అందు బాటులో పర్యవేక్షిస్తున్నట్లు ఆయన తెలి పారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి యర్రా వేణు గోపాల రాయుడు మాట్లాడుతూ మహిళలు బాలికలపై నేరాలకు పాల్పడే వారిని తమ ప్రభుత్వం ఎట్టి పరిస్థితులోనూ ఉపేక్షించది, అట్టి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు పోలీస్‌లు తీసుకుంటారన్నారు. ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం ఎప్పుడు మహిళలకు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం లో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్,రాజమండ్రి పార్లమెంట్ డాక్టర్స్ సెల్ అధ్యక్షులు యాళ్ల ప్రదీప్, నాయకు లు, అధికారులు పాల్గొన్నారు.

విజయవాడ వరద బాధితులకు నూతన వస్త్రాలు పంపిణీ

- సి.సి.యమ్.చారిటబుల్ ట్రస్టు దాతృత్వం
- వరద బాధితులకు సి.సి.యమ్ చారిటబుల్ ట్రస్టు క్రైస్ట్ గాస్పెల్ చర్చ్ మూడవసారి సహాయం
- 500 మంది వరద బాధితులకు దుప్పట్లు,చీరలు వితరణ

విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్: రాజమండ్రికి చెందిన సి.సి.యమ్. చారిట బుల్ ట్రస్టు ఆర్థిక సహాయ సహకారముతో విజయవాడలో వరద బాధితులకు అండగా నిలిచారు. వరదలలో చిక్కుకుని, సర్వం కోల్పోయి ఇబ్బందులు పడుతున్న 500మంది వరద బాధితులకు అండగా దుప్పట్లు, చీరలు అందజేశారు. ఈ సంద ర్భంగా సి.సి.యమ్.చారిటబుల్ ట్రస్టు చైర్మన్ డా.ద్వారపూడి శ్రీను మాట్లాడుతూ విజయవాడలో కండ్రిగ, వాంబే కాలనీ వరద బాధితులకు అండగా మూడవసారి చీరలు, దుప్పట్లు, పంచడం చాల సంతో షంగా ఉంది అనిఅన్నారు. ఈ కార్యక్రమం లో దుప్పట్లు, చీరలు నిమిత్తం సి.సి.య మ్. ట్రస్టుకు ఆర్థికంగా సహకరించిన దాతలు రాజమండ్రి సురేష్, సౌదీ అరేబియాలో ఉంటున్న జాన్ వెస్లీ,కువైట్ లో ఉంటున్న మార్క్ మేరి ,సువర్ణలత మరియు యేసుతో సహవాసము వాట్సప్ గ్రూపు సభ్యులు, జీసస్ గాడ్ గ్రూపు వాట్సప్ గ్రూపు సభ్యులు, మరియు క్రైస్ట్ గాస్పెల్ చర్చ్ నిర్వహకుడు పాస్టర్ జాన్, వారి సంఘ సభ్యులందరికి మరి ముఖ్యం గా మూడుసార్లు విజయవాడ వరద బాధితులకు ఆర్థికంగా సహాయం చేసిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. పాస్టర్ జాన్ మాట్లాడుతూ పొరుగు వారిని ప్రేమించి సహాయం చేయడంలో ఉన్న ఆనందం చాల గొప్పది. మూడవసారి వరద బాధితులకు సహాయం చేయడం దేవుడిచ్చిన భాగ్యమని అన్నారు. ఈ సేవాకార్యక్రమంలో ఆర్థికం గా, ప్రత్యక్షంగా మాకు వాహనాన్ని ఉచి తంగా అందించిన వేల్పూరు సంఘా కాపరి జి రవి,మరియు సహాయ సహకా రాలు అందించిన ప్రతిఒక్కరికీ ధన్యవాదా లు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో సి.సి.యమ్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, క్రైస్ట్ గాస్పెల్ టీం సభ్యులు దుప్పట్లు, చీరలు అందించడంలో చాలా బాగా సహకరించారు.

రెండవ రోజుకు చేరిన సత్యసాయి సిబ్బంది నిరవధిక దీక్ష

సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్: మాకు బకాయి పడిన 16 నెలల జీతాలు ఇప్పించాలని సత్యసాయి కార్మికులు యూనియన్ తలపెట్టిన నిరవధిక దీక్ష రెండో రోజు చేరింది. ప్రభుత్వ అధికారులు గానీ కాంట్రాక్టర్లు గానీ మా పరిస్థితిని అర్థం చేసుకోలేదని కుటుంబాలు పోషించుకోవడం చాలా భారంగా ఉందని ఎన్నిసార్లు మొర్రపెట్టిన పట్టించుకోవడంలేదని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అయినా మా బాధను అర్థం చేసుకొని మాకు రావలసినటువంటి 16 నెలల బకాయి జీతాలు పిఎఫ్, ఈఎస్ఐ ఇప్పించవలసిందిగా కార్మిక యూనియన్ ప్రెసిడెంట్ కట్టమూరి వీరబాబు, జనరల్ సెక్రటరీ ఉందుర్తి ఇస్సాకు ప్రభుత్వాన్ని కోరారు. ఈ నిరవధిక దీక్షలో సత్యసాయి కార్మిక యూనియన్ సిబ్బంది పాల్గొన్నారు.

లోకేష్‌ని కలిసిన గన్ని

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ ఈరోజు మర్యాదపూర్వకంగా కలి శారు. అమరావతిలో నారా లోకేష్ ను కలిసిన గన్ని ప్రస్తుత రాజకీ యాల మీద చర్చించారు. కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలనపై ప్రజల్లో వస్తున్న స్పందనను తెలియజేశారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం హామీలు నెరవేరుస్తూ ఇది మంచి ప్రభుత్వంగా వెళుతుందని, కూటమిలోని ప్రతి కార్యకర్త గర్వపడేలా పరిపాలన జరుగుతుందని నారా లోకేష్ కు తెలిపారు.

ధాన్యం కొనుగోలులో సమస్యలు రాకూడదు

ఏలూరు, విశ్వం వాయిస్ న్యూస్: ఖరీఫ్ ధాన్యం కొనుగోలులో రైతులకు ఎటువంటి సమస్యలూ ఉత్పన్నం కాకూ డదని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి స్పష్టం చేశారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని గోదావరి సమావేశ మందిరంలో ఖరీఫ్ ధాన్యం కొనుగోలుపై రైస్‌మిల్లర్లు, ట్రాన్స్‌పోర్టర్లు, పౌర సరఫరాల శాఖాధికారులతో జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డితో కలిసి ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ రైస్‌మిల్లును సంప్రదించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.

గతుకుల రహదారులకు ఎట్టకేలకు మోక్షం

కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్: జిల్లాలో ఏ ప్రధాన రహదారి చూసినా గుంతలే గుంత లు.. అడుగు తీసి అడుగు వేయాలంటే నరకం.. బైక్‌లు, కా ర్లు, బస్సులు ఎందులో ప్రయాణించినా గుంతల్లో పడి ప్ర మాదాలు జరగని రోజంటూ లేదు.. ఒకరకంగా చెప్పాలంటే అవి రోడ్లో.. చెరువులో కూడా తెలియని పరిస్థితి. వీటిపై ప్ర యాణించడానికి జనం పడుతున్న బాధలు అన్నీ ఇన్నీ కావు. అయినా గత జగన్ ప్రభుత్వం ఇవేవీ పట్టించుకోలేదు. ప్రజ లు ఎన్ని ఇబ్బందులు పడుతున్నా ఏరోజు వీటిని బాగు చే యించాలని ప్రయత్నమే చేయలేదు. దీంతో జనం రోడ్లపైకి రావాలంటే బెంబేలెత్తిపోతున్న పరిస్థితులు. ఈ నేపథ్యంలో ఛిద్రమై ఏమాత్రం ప్రయాణించడానికి వీల్లేకుండా మారిన రహదారులన్నింటినీ తిరిగి బాగు చేయించాలని కూటమి ప్ర భుత్వం నిర్ణయించింది. వర్షాలు తగ్గడంతో అత్యవసరంగా వీ టికి మరమ్మతులు చేయాలని ఆదేశించింది. ఈ మేరకు నిధుల విడుదలకు ఆదేశాలు జారీ చేసింది. దీంతో కాకినాడ, పెద్దాపురం డివిజన్‌ల పరిధిలో రూ.5.79కోట్లతో పలు రహ దారులను మురమ్మతులకు ఆర్‌అండ్‌బీ నిర్ణయిం చింది. ఈ మేరకు టెండర్లు పిలిచింది. ఈనెల 20వతేదీ తర్వాత పనులు మొదలుకానున్నాయి. జిల్లాలో ఎక్కడికక్కడ రహదారులు ఛిద్రమయ్యాయి. అడుగు తీసి అడుగు వేయలేని దుస్థితి. పెద్ద పెద్ద గుంతలతో కార్లు, లారీలు, బస్సులు, ద్విచక్ర వాహనాలు ఏమాత్రం ప్రయాణించలేని పరిస్థితి. చీకటైతే చాలు ఎక్కడ ఏగొయ్యిలో పడతామో అనే భయంతో వాహనదారులు బిక్కుబిక్కుమం టూ ప్రయాణిస్తున్నారు. గ్రామాల్లో పరిస్థితి అయితే చెప్పక్కర్లేదు. వీటిపై ప్రయాణించడం కంటే నడకే మేలు అన్నట్లు తయారయ్యాయి. అయినా గడచిన అయిదేళ్ల లో గత వైసీపీ సర్కారు ఇదేదీ పట్టించుకోలేదు. కొత్తగా నిర్మించడం కాదు కదా కనీసం మరమ్మతులకు చిల్లి గవ్వ కూడా ఇవ్వకుండా ప్రజల బాధలను గుంతలకు వదిలేసింది. వాస్తవానికి జిల్లాలో 21 మండలాల పరిధిలో వందలాది కిలోమీటర్ల మేర స్టేట్ రోడ్లు, జిల్లా రహదారులు ఉన్నాయి. భారీ వర్షాలు, తుఫానకు వీటిలో 80శాతానికిపైగా దాదాపు ధ్వంసమయ్యాయి. ప్రయాణించడానికి వీల్లేని విధంగా మారిపోయాయి. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ రహదారుల నిర్వహణను పూర్తిగా గాలికి వదిలేసింది.

ఎక్కడా కనీసం మరమ్మతులు కూడా చేయలేదు. అయిదేళ్లలో ఏనాడు వీటి గురించి ఆలోచించలేదు. దీంతో అనేకసార్లు గతు కుల రోడ్లలో ప్రయాణించిన జనం ప్రమాదాలకు గురై మర ణించిన సంఘటనలు కూడా ఉన్నాయి. గతేడాది కాకినాడ నుంచి సామర్లకోట మీదుగా రాజమహేంద్రవరం వెళ్లడానికి ప్రైవేటు కారు ట్రావెల్స్ సైతం నిరాకరించాయి. అయినా గత జగన్ సర్కారు ఇదేదీ పట్టించుకోలేదు. పలుసార్లు ప్రజలు ఆందోళనలు చేస్తే మరమ్మతులకు టెండర్లు పిలిస్తే కాంట్రా క్టర్లు రారనే భయంతో రహదారులన్నింటినీ గాలికి వదిలేసింది. తాజాగా కూటమి ప్రభుత్వం అధికారం లోకి రావడంతో రహదారులకు మళ్లీ మంచి రోజులు వచ్చిన ట్లయింది. ఎక్కడికక్కడ తీవ్రంగా దెబ్బతిన్న రోడ్లను గుంతల ను పూడ్చి ప్రయాణాలు సాఫీగా జరిగేలా మార్చాలని ఆర్ అండ్‌బీ అధికారులను ఆదేశించింది. ఈ మేరకు జిల్లాలో ఏయే రహదారులకు అత్యవసరంగా మరమ్మతులు చేయా లో నివేదికలు రప్పించుకుంది. వీటన్నింటినీ పరిశీలించి తా జాగా పరిపాల నాపరమైన అనుమతులు జారీ చేసింది. దీం తో కాకినాడ, పెద్దాపురం డివిజన్ల పరిధిలో రూ.5.79కోట్లతో రహదారుల మరమ్మతులకు అధికారులు టెండర్లు పిలిచారు. రెండు నెలల కిందటే మరమ్మతుల పనులు చేయాలని ప్ర భుత్వం నిర్ణయించింది. కానీ వరుసగా వర్షాలు భారీగా కుర వడంతో ముందుకు వెళ్లలేని పరిస్థితి. వాతావరణం అను కూలంగా ఉండడంతో యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టబోతోంది. కాకినాడ డివిజన్ పరిధిలో అత్యధికంగా స్టేట్ హైవే రహ దారులు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ప్రధానంగా జూలైలో కురిసిన భారీ వర్షాలకు రూపురేఖలు మరింత కోల్పోయాయి. దీంతో రూ.5.11కోట్లతో మరమ్మతులు చేయబోతున్నారు. వీటిలో ఉం డూరు బ్రిడ్జి నుంచి పటవల, చేదువాడ, మంజేరు రహదారి మరమ్మతుకు రూ.40లక్షలు, కోరంగి కాలువ నుంచి అద్దంపల్లి మీదుగా పెనుమళ్ల రహదారికి రూ.28లక్షలు, పిల్లంకనుంచి యానాం రోడ్డులోని ఇంజరం వరకు రూ.39.5 లక్షలు, కేఎన్ఎఫ్ నుంచి చెందుర్తివరకు రూ.40లక్షలు, అమీనాబాద్‌నుంచి యు.కొ త్తపల్లి రోడ్డుకు రూ.40లక్షలు, ఎండపల్లి జంక్షన్‌నుంచి రావివర పాడు, నాగులాపల్లికి రూ.40లక్షలు, ద్వారపూడి- యానాంరోడు కు రూ.40లక్షలు, సామర్లకోట- ఉప్పాడ రహదారికి రూ.37 లక్ష లు, రామేశ్వరం రహదారికి రూ.21లక్షలు, తాళ్లరేవు-గాడి మొగ రూ.10లక్షలు, కేవై రోడ్డునుంచి భైరవవాని పాలెం రూ.12లక్షలు, కత్తిపూడి-పామర్రు రోడ్డు రూ.8లక్షలు, రామ చంద్రపురం రోడ్డు లోని నడకుదురు నుంచి గురజనాపల్లి వరకు రూ.7లక్షలు, కత్తిపూడి-పామర్రు రోడ్డునుంచి పిఠాపురం పట్టణం పరిధి వర కు రూ.21లక్షలు, ఏ.విజయనగరం నుంచి దుర్గాడ రోడ్డుకు రూ.25లక్షలు, కత్తిపూడి-పామర్రు రోడ్డుకు సంబంధించి గొల్లప్రో లు పట్టణం సరిహద్దు వరకు రూ.10లక్షలు, రావికంపాడు, రమణక్కపేట రోడ్డుకు రూ.12లక్షలు, వాకలపూ డినుంచి ఈద టం రోడ్డుకు రూ.15లక్షలు, పైన రహదారికి రూ.10లక్షలు, గొల ప్రోలు- రాజుపాలెం రోడ్డుకు రూ.13లక్షలు, వాకలపూడి-ఈద టం రోడ్డుకు రూ.22లక్షలు, జార్జిపేట-యానాం రోడ్డుకు రూ.10 లక్షల చొప్పున కాకినాడ ఆర్‌అండ్‌బీ డివిజన్ పరిధిలో రూ.5.11 కోట్లతో మర మ్మతులకు టెండర్లు పిలిచారు. ఈనెల 15వతేదీ ఆఖరి తేదీగా నిర్ణయించారు. టెండర్లు ఖరారు చేసి ఈనెల 20 తర్వాత మరమ్మతు పనులు ప్రారంభించను న్నారు. పెద్దాపురం ఆర్‌అండ్‌బీ డివిజన్ పరిధిలో తుని-కత్తిపూడి, తుని-నర్సీపట్నం 21.80లక్షలు, పెద్దాపురం-బూరుగుపూడి, సామర్లకోట-ప్రత్తిపాడు రహదారికి రూ.7.70లక్షలు, సామర్లకోట-గోకవరం, కాట్రావుల పల్లి-నరసాపురపేటకు రూ.16.50లక్షలు, గొల్లప్రోలు - రాజుపాలెం రహదారికి రూ.16 లక్షలతో మరమ్మతులు చేయనున్నారు.

ప్రజా ఉద్యమాల అగ్రనేత ఏచూరి

ఆదోని, విశ్వం వాయిస్ న్యూస్: ప్రజా పోరాటాల అగ్రనేతగా కామ్రేడ్ సీతారామయ్య ఏచూరి చిరస్థాయిగా మిగిలిపోతారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ప్రభాకర్ రెడ్డి కొనియారు సంస్మరణ సభ ఆదోని పట్టణంలోని రెవిన్యూ భవన్ నందు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాధాకృష్ణ అధ్యక్షతన జరిగింది. ముందుగా సీతారాం ఏచూరి చిత్రపటా నికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దేవి శెట్టి ప్రకాష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అజయ్ బాబు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మల్లి కార్జున, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటేశులు, సీనియర్ నాయకులు ఈరన్న, మహానంద రెడ్డి, సిపిఎం పట్టణ, మండల కార్యదర్శిలు లక్ష్మన్న ,లింగన్న సిపిఐ పట్టణ,మండల కార్యదర్శిలు సుదర్శన్, రాజు తదితరులు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సంస్మరణ సభ నుద్దేశించి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ప్రభాకర్ రెడ్డి మాట్లాడు తూ.. విద్యార్థి దశ నుండే మా ర్క్సిస్టు సిద్దాంతంకు ఆకర్షితుడై నాటి నుండి అంచెలంచెలుగా ఎదుగుతూ అన్ని విషయాలలో తన ప్రత్యేకతను చాటుతూ 2015 లో సి.పి.యం.పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికై తుదిశ్వాస వరకు ఆ పదవిలో ఉన్నారని వివరించారు. అదే విధంగా మతోన్మా దానికి వ్యతిరేకంగా లౌకిక వాదాన్ని కాపాడుకోవడం కోసం, దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టే ప్రైవేటీకరణ,ప్రపంచీకరణ విధానాలకు వ్యతిరేకంగా నిరంతరం జరిగే పోరాటాలకు దిక్సూచిగా సీతారాం ఏచూరి మిగిలారన్నారు . భవిష్యత్తులో ప్రజా పోరాటాలు ఉధృతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్, తిప్పన్న,ముక్కన్న మండల కార్యదర్శి వర్గ సభ్యులు రామాంజనేయులు, ఉచిరప్ప నాయకులు వీరేష్, వెంకటేశులు, ఖాన్, నాగరాజు, క్రిష్ణమూర్తి వెంకటేష్, నాగేంద్ర, తిక్కప్ప, తిక్కన్న, క్రిష్ణమూర్తి, నాగరాజు, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో ఇసుక రీచ్‌ను ఏర్పాటు చేయాలి: సిపిఎం

ఎమ్మిగనూరు, విశ్వం వాయిస్ న్యూస్: ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేయాలని, నియోజకవర్గంలో ఇసుక రీచ్ ఏర్పాటు చేయాలని సిపిఎం పట్టణ నాయకులు బి రాముడు డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బిల్డింగ్ కార్మికుల తో కలిసి తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. 36 రకాల పనులు చేస్తున్నటువంటి బిల్డింగ్ కార్మికులకు గత కరోనా సమయం నుండి నేటి వరకు పనులు లేక ఇతర రాష్ట్రాలకు, ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారు. గత ప్రభుత్వం హయాంలో ప్రకృతి నుండి లభించే ఇసుకను కార్మికుల కడుపు కొట్టి విధంగా ఇసుక ట్రాక్టర్ ధర రూ. 5000 నుండి రూ. 8000 రూపాయలకు విక్రయించడం జరిగింద న్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం నాయకత్వంలో కూటమి ప్రభు త్వం అధికారంలోకి వచ్చి వంద రోజులు పూర్తి అయినప్పటికీ, ఉచిత ఇసుక విధానం ప్రకటించిన అవకతవకలతో పాత ధర కంటే ఇసుక ధర ఇంకా ఎక్కువగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సిఐటియు బిల్లింగ్ కార్మికులు రాజు, లాలూ భాష, బడే సాబ్మా, ణిక్యం, జైపాల్రా, ఘవేంద్ర, ఎం రాజు, రమేష్సా, సాలె సాబ్ ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల అతి ఆలోచనలే మానసిక అనారోగ్యం

- ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షురాలు డా.హిప్నో పద్మా కమలాకర్

హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్: మహిళల అతి ఆలోచనలే మానసిక అనా రోగ్యానికి దారి తీస్తాయిని ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షురాలు డా.హిప్నో పద్మా కమలాకర్ తెలిపారు.డా.హిప్నో కమలాకర్స్ మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్ హాల్ లో "మహి ళలు మానసిక అనారోగ్యం" పై సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మహి ళల ఆరోగ్యంపై చైతన్యం పెంచడానికే ఈ కార్యక్రమని తెలిపారు.అక్టోబర్ 10,2024న జరుపుకునే ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం ప్రధాన థీమ్ "పని ప్రదేశాల్లో మానసిక ఆరోగ్యం"ఈ సంవత్సరం ప్రత్యేకంగా వృత్తిపరమైన మానసిక ఆరోగ్యంపై దృష్టి సారిస్తోంది న్నారు. కోవిడ్-19 అనంతరం, ఉద్యోగా లలో ఒత్తిడి, ఆందోళన, బర్నౌట్ చాలా ఎక్కువగా పెరిగాయని తెలిపారు.మానసిక ఆరోగ్యం అనేది ప్రతి ఒక్కరి జీవితంలో ముఖ్యమైన భాగమని చెప్పారు.అతి ఆలోచనలు అనేవి ఒకే ఆలోచన లేదా పరిస్థితిపై ఎక్కువగా దృష్టి పెట్టడం, దానిపై మళ్లీ మళ్లీ ఆలోచించడం మహి ళల్లో ఇది ఎక్కువగా కనిపించే లక్షణ మన్నారు. ప్రతి ముగ్గురిలో ఒకరు మానసిక సమస్యలతో బాధపడుతున్నా రన్నారు.మహిళలు తరచూ సామాజికంగా వృత్తిపరంగా,కుటుంబ పరంగా,వ్యక్తిగత జీవితంలో ఎదురయ్యే బాధ్యతలతో సతమతమౌతుంటారన్నారు. దీనివల్ల వారు తమ మానసిక శాంతిని కోల్పోయి అనేక రకాల మానసిక సమస్యలను ఎదుర్కొంటున్నారని చెప్పారు. పూర్వపు సాంప్రదాయాలు, లింగ సమానత్వం లోపం, కొన్నిసార్లు ఆర్థిక సమస్యలు మహిళలను ఒత్తిడిలోకి నెడుతాయని చెప్పారు. వివాహం, పిల్లల పుట్టుక మహిళలు ఎదుర్కొనే ప్రధాన మానసిక సమస్యలన్నారు. మహిళలు అతి ఆలోచన లను గమనించి, వాటిని తగ్గించేందుకు ప్రయత్నిస్తే, వారు శారీరకంగా, మానసి కంగా ఆరోగ్యంగా ఉంటారన్నారు.అదే సమయంలో వారి కుటుంబ,వృత్తి జీవితా ల్లోనూ మెరుగైన ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. చిన్న చిన్న టేక్నిక్స్ ద్వారా అతి ఆలోచనలను ఎలా కంట్రోల్ చేసుకోవాలో తెలియజేశారు.

మానసిక ఆరోగ్యం వారోత్సవాలు:

ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నవభారత లయన్స్ క్లబ్‌లి ఆధ్వర్యంలో వారం రోజుల పాటు (4 నుంచి 10)వ తేదీ వరకు విద్యార్థులకు, కార్యాలయాలు, పత్రికా విలేఖరులుకు, ఉద్యోగాలకు, రామకృష్ణ మఠం, స్లమ్ ఏరియాలో, హెూమ్స్, వృద్ధాశ్రమంలలో అవగాహన కల్పించడం కోసం వారం రోజుల పాటు మానసిక ఆరోగ్య వారోత్స వాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమాలలో ముఖ్య అతిథులుగా మానసిక వైద్యుల డా.రవ్వహరి కుమార్,1 వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డా.జి. మహేంద్రకుమార్‌రెడ్డి, యోగా గురు సరోజని రామారావు, లయన్స్ సి.హెచ్. గోపాల్ కృష్ణ, జి.కృష్ణ వేణి, పి.స్వరూపా రాణి, కె.శోభా రాణి, జ్యోతి రాజా తదితరులు పాల్గొంటారన్నారు. వివరాలకు ఏ 9390044031 నెంబర్ కు సంప్రదించగలరు.

పేదరికంలో మానవత్వం.. వరద బాధితులకు సహాయం

ఎమ్మిగనూరు రూరల్, విశ్వం వాయిస్ న్యూస్: అక్టోబర్ 2వ తేదీన గాంధీ జయంతి, పెద్దల అమావాస్య సందర్భముగా, దసరా నవరాత్రుల ప్రారంభం కానున్న నేపథ్యంలో మా తల్లిదండ్రుల దీవెనలతో అంటూ డాక్టర్ బారికి చంద్రశేఖర్ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ జిల్లా కన్వీనర్ సహాయ క్యాంప్ కార్యక్రమం నిర్వహించారు. దాదాపుగా 78 వేల రూపాయలు విలువ చేసే సరుకులు ప్రతి కుటుంబానికి చీర, లంగా-జాకెట్, లుంగీ - షార్ట్ పీస్ - టవల్, 5 కేజీల బియ్యం - అర కేజీ పప్పు ధాన్యాలు, పిల్లలకు బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ డాక్టర్ బారికి చంద్రశేఖర్ కుటుంబం స్నేహితులతో కలిసి పంపిణీ చేశారు.స్నేహితులు జనసేన పార్టీ చేనేత రాష్ట్ర నాయకులు కె.రవిప్రకాష్, ప్రోత్సాహం అందించారు.

సామాన్యులకు అందుబాటులో లేని ఇసుక

ద్వారకా తిరుమల, విశ్వం వాయిస్ న్యూస్: ఉచితంగా ఇసుక ఇస్తామని వాగ్దానం చేసి అధికారంలోకొచ్చిన టిడిపి కూటమి ప్రభుత్వం నాలుగు నెలలైనా నేటికీ ఆ హామీ అమలు చేయడం లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.లింగరాజు అన్నారు. ఉచిత ఇసుక వాగ్దానాన్ని అమలు చేయాలని, భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శుక్రవారం మండలంలో సిపిఎం ఆధ్వర్యంలో ర్యాలీ, తహశీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్.లింగరాజు మాట్లాడుతూ ఎక్కడా సామాన్యులకు ఇసుక అందుబాటులోకి రాలేదన్నారు. ఉచిత ఇసుకుని చిత్తశుద్ధితో అమలు చేసి సామాన్యులకు అందుబాటు లోకి తీసుకురావాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ సుబ్బారావుకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు కట్ట భాస్కరరావు, ఆదికృష్ణ, బండారు శివాజీ శ్రీనివాసు పాల్గొన్నారు. ముసునూరు : మండల కేంద్రమైన ముసునూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.రాజు మాట్లాడుతూ టిడిపి కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కె.శ్రీను, కంచర్ల దుర్గారావు, కంచర్ల శ్రీను, కంచర్ల రమేష్, అనగాని వెంకటేశ్వరరావు, నిమ్మగడ్డ సాంబయ్య, కంచర్ల సాంబయ్య, పోటురు శ్రీను, కొల్లి శ్రీను, రమేష్, శ్రీను పాల్గొన్నారు.కొయ్యలగూడెం : సిపిఎం ఆధ్వర్యంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు నిరసన తెలిపారు. మండల కార్యదర్శి శు క్లబోయిన రాంబాబు మాట్లాడుతూ ఉచిత ఇసుక హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల ఉపాధిని కాపాడాలని, ధరల నియంత్రణకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జి.నాగరాజు, చిల్ల రామచంద్రం, పంది దాసు, జి.గోపీ, చెరుకూరి మరిడియా, మర్రి త్రిమూర్తులు, మర్రి సుబ్రహ్మణ్యం, ఉండి లూథియా పాల్గొన్నారు.పెదపాడు : తహసీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యాన ధర్నా నిర్వహించారు. అనంతరం అధికారులకు వినతిపత్రం అందిం చారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కె.శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఉచిత ఇసుక విధానాన్ని పేరుకే కాకుండా ఆచరణలో అమలు చేయాలని కోరారు. ఇసుక అవసరమైన వారందరికీ అందుబాటులోకి తేవాలన్నారు. భవన నిర్మాణ కార్మికుల ఉపాధిని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. భవన నిర్మాణ రంగానికి చెందిన సామాగ్రి ధరల నియంత్రణకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రెడ్డి లక్ష్మణరావు, షేక్ కరీముల్లా, పిట్టా రహేల్, ముసునూరి కొండలరావు, దుర్గారావు పాల్గొన్నారు.చింతలపూడి : మండలంలో రెవెన్యూ అధికారులకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కన్వీనర్ రామిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 120 రోజులు కావస్తున్నా నేటికీ ఉచిత ఇసుక విధానాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడం ప్రభుత్వ వైఫల్యమేనన్నారు. సిఐటియు మండలాధ్యక్షులు నత్తా వెంకటేశ్వరరావు, సిపిఎం పట్టణ కార్యదర్శి ఎస్.సూర్యకుమార్, భవన నిర్మాణ కార్మికుడు ఆర్.ధర్మారావు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు డి.సత్యనారాయణ, కె.వాసు పాల్గొన్నారు. స్థానిక చిన గాంధీ బొమ్మ సెంటర్‌లో, తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. అనంతరం ఇన్‌ఛార్జి తహశీల్దార్ సుబ్బారావుకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.రాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి ఎన్ఆర్.హనుమాన్లు, పట్టణ కమిటీ సభ్యులు శోభనాద్రి, మండల కమిటీ సభ్యులు బోసు, లక్ష్మయ్య, సిపిఎం నాయకులు వసంతరావు, సామేలు పాల్గొన్నారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసనలో సిపిఎం మండల కార్యదర్శి తెల్లం రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఉచిత ఇసుక విధానం ప్రజలకు ఏమాత్రం అనుకూలంగా లేదన్నారు. దీనిని ఉపసంహరించుకుని ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలోని సీనియర్ అసిస్టెంట్ కుంజా గంగరాజుకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు మొడియం నాగమణి, జిల్లా కమిటీ సభ్యులు ఎ.ఫ్రాన్సిస్, తామా ముత్యాలమ్మ, మండల నాయకులు కోర్స జలపాలు, పోలోజు నాగేశ్వరరావు, కారం భాస్కర్, గిరిజన జ్యోతి, అధ్యక్షులు కూరం సత్యనారాయణ పాల్గొన్నారు. ఎటువంటి ఛార్జీలు లేకుండా ప్రజలకు ఉచిత ఇసుక విధానం అమలు చేయాలని సిపిఎం ఏలూరు నగర కార్యదర్శి పి.కిషోర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఏలూరు అర్బన్ తహశీల్దార్ కార్యాలయం వద్ద ఉచిత ఇసుక సమస్యపై సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ ఇసుక పేద, మధ్య తరగతి ప్రజానీకానికి ఎటువంటి రవాణా ఛార్జీలు లేకుండా ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో సిపిఎం నగర కమిటీ నాయకులు బి.జగన్నాధరావు, కె.రామాంజనేయులు, వివిఎన్.ప్రసాద్, ఎం.అరుణకుమారి, భవన నిర్మాణ సంఘం నాయకులు చంద్రశేఖర్, బుజ్జి, బాలాజీ

పాల్గొన్నారు.ఉంగుటూరు : తహశీల్దారు కార్యాలయం వద్ద భవన నిర్మాణ కార్మికులు, సిపిఎం నాయకులు ఆందోళన చేశారు. ఇసుక నిల్వలు పెంచి ఉచితంగా అందించాలని కార్యాలయం ఎదుట ప్లకార్డులతో నినాదాలు చేశారు. అనంతరం డిటి పూర్ణచంద్రప్రసాద్‌కి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుత్తికొండ కృష్ణారావు, నారపల్లి రమణారావు, సీరా అప్పారావు, వినోద్‌కుమార్, చిలకంటి కోట భాస్కరరావు పాల్గొన్నారు. కుక్కునూరు : స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి ఎర్రంశెట్టి నాగేంద్రరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు పట్ల లక్ష్మయ్య, పూలదాస్ రమేష్, ఎస్‌కె.మహబూబ్ పాషా, ఎండి ఫుల్లు పాల్గొన్నారు.కలిదిండి : కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఉచిత ఇసుక హామీని తక్షణమే అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డిఎన్‌విడి.ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి శేషపు మహంకాళిరావు, నాయకులు వీరవల్లి భాస్కరరావు, డివి.సత్యనారాయణ, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు అబ్దుల్ అక్బర్, పోతురాజు బాలాజీ, కె.శ్రీనివాసరావు, బి.సూరిబాబు పాల్గొన్నారు.

మహిళలు పిసి ఓఎస్ సమస్య నుండి బయట పడాలంటే ఈ ఆహారాలు తినాలి..!

పిసిఓయస్ మహిళలను చాలా ఇబ్బంది పెట్టే సమస్య. ఇది హార్మోన్ సమస్యల వల్ల వస్తుంది. దీనికి జీవన శైలిలో, ఆహారంలో మార్పులు చేసుకోవడం వల్ల ఒక నిర్ణీత వైద్యం అంటూ లేకపోవడం వల్ల మహిళలు ఎక్కువగా ఈ సమస్యతో ఇబ్బంది పడుతూ ఉంటారు. భారతదేశంలో సుమారు 20శాతం మంది మహిళలు పిసిఓఎస్ సమస్యతో ఇబ్బంది పడుతున్నారని పరిశోధనలు చెబుతున్నాయి. 70శాతం మంది మహిళలకు తాము పిసిఓఎస్ సమస్యతో ఇబ్బంది పడుతున్నాం అని కానీ, పిసిఓఎస్ సమస్య గురించి కానీ తెలియదు. పిసిఓఎస్ సమస్యలో మహిళలు పీరియడ్స్ విషయంలో ఇబ్బందులు పడుతూ ఉంటారు. హార్మోన్ల స్థాయిలలో హెచ్చు తగ్గులు ఏర్పడటం వల్ల ఇది పిల్లలు కడగడంలో కూడా ఆటంకాలు కలిగిస్తుంది. పిసిఓఎస్ ఉన్న మహిళలు గర్భం దాల్చడంలో ఇబ్బందులు ఉంటాయి. అందుకే చాలామంది సంతానలేమి సమస్యతో కూడా ఇబ్బంది పడుతున్నారు ఈ కాలంలో. ఈ పిసిఓఎస్ కారణంగా మధుమేహం, రక్తపోటు, గుండె జబ్బులు వంటి అనేక తీవ్రమైన వ్యాధుల ప్రమాదం కూడా మహిళలకు పెరుగుతుంది. పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ ను తగ్గించుకోవడానికి ఆహారంలో కొన్ని మార్పులు చేసుకోవాలి. సూర్యాస్తమయం తరువాత ఆహారం తీసుకోకూడదని వైద్యులు చెబుతున్నారు. సాయంత్రం ముందు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి. ఇది కూడా తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ అంటే గ్లూకోజ్ తక్కువగా ఉన్న ఆహారం తీసుకోవాలి. దీని వల్ల శరీరంలో చక్కెర స్థాయిలు పెరగవు.

శరీరంలో చక్కెరల శాతం హార్మోన్ల మీద ప్రభావం చూపిస్తుంది. పిసిఓఎస్ నుండి మహిళలు బయట పడాలి అంటే సీజన్ ను ఫాలో అవ్వాలి. ఇప్పట్లో సీజన్ కాకపోయినా అన్ని రకాల కూరగాయలు, పండ్లు దొరుకున్నాయి. చాలామంది వీటిని కొనుగోలు చేసి వాడుతుంటారు. కానీ వీటి వల్ల శరీరంలో హార్మోన్ సమస్యలు వస్తాయి. పిసిఓఎస్ తగ్గాలంటే సీజనల్ పండ్లు, కూరగాయలు తీసుకోవాలి. ఇవి శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. శరీరంలో హార్మోన్ల సమస్య తగ్గాలంటే ఒమేగా-3 రిచ్ ఫుడ్స్ లేదా ఒమేగా-3 సప్లిమెంట్లు క్రమం తప్పకుండా తీసుకోవాలి. కేవలం ఇవి మాత్రమే మాత్రమే కాకుండా, కాల్షియం, విటమిన్-డి, విటమిన్-బి12 కూడా సమృద్ధిగా తీసుకోవాలి. వ్యాయామం చాలా సమస్యలకు పరిష్కారం ఇస్తుంది. ఎంత బిజీ లైఫ్ లో అయినా రోజులో గంటసేపు వ్యాయామానికి కేటాయించుకోవాలి. పిసిఓఎస్ పరిష్కారానికి తగిన వ్యాయామాల గురించి పలుచోట్ల చాలా వీడియోలు అందుబాటులో ఉంటాయి. వాటిని చూసి వ్యాయా మాలు కంటిన్యూ చేయవచ్చు. అనూకూలం, అవకాశం ఉన్నవారు నిపుణుల సలహా తో కూడా వ్యాయామాలు చేయవచ్చు. చాలామంది మహిళలలో పిసిఓఎస్ ఒత్తిడి, హార్మోన్ల అసమతుల్యత వల్ల వస్తుంది. ఈ ఒత్తిడి, హార్మోన్ల అసమతుల్యత కార ణంగా శరీరంలో రక్తంలో చక్కెర స్థాయిలు కూడా పెరిగే అవకాశం ఉంటుంది.

ఇది మధుమేహానికి దారితీయకూడదు అంటే 3 నెలలకు ఒకసారి బ్లడ్ షుగర్ లెవల్స్ చెక్ చేసుకోవాలి. ఇది మధుమేహం రాకుండా ఉండటంలో, జాగ్రత్తలు తీసుకోవడంలో సహాయపడుతుంది.

పిల్లల పెంపకం బాధ్యత ముఖ్యంగా స్త్రీల మీదనే ఉంటుంది ఎందుకు?

తల్లిదండ్రుల అవసరం లేకుండా పిల్లల్ని పెంచిన వారే ఉత్తమ తల్లిదండ్రులు. ప్రతి క్షణం పిల్లలకు ఏమి చేయాలో, ఏమి చేయకూడదో చెప్పే తల్లిదండ్రుల లక్షణం ఎలా ఉంటుందంటే%ా% మనం మొక్కలు పెంచేటప్పుడు ఆ చెట్టుకు కావలసిన నీరు, ఎరువులు సమకూరుస్తాం కానీ చెట్టుకు ఇలా ఎదుగు, అలా ఎదుగు అని ప్రతిక్షణం చెప్పం కదా! అలాగే పిల్లలకు ప్రేమ, స్వేచ్ఛను ఇవ్వాలే గానీ బందీలు చేయరాదు. తల్లిదండ్రులు తాము సాధించలేకపోయిన వాటిని పిల్లల నుండి సాధించుకోవాలనే ఆలోచన పెంచుకొని వారి మీద వత్తిడి పెంచుతున్నారు. అటువంటి వారు మంచి తల్లిదండ్రులు కాలేరు. పిల్లలు ఉత్తమంగా ఎదిగే వాతావరణం కల్పించేలా చేసే వారే మంచి తల్లిదండ్రులు. పిల్లల పెంపకం వ్యక్తిగతమైనదైనా తల్లి దండ్రులు ఆ పనిని సామాజిక బాధ్యతగా స్వీకరించి సమాజానికి తమ సేవను సమర్ధవంతంగా నిర్వహించడానికి దీక్షతో కృషి చేయాలి. తల్లిదండ్రులు పిల్లల దృష్టిలో పెద్దవారు. వారు చేసే పనులు గమనిస్తూ అనుసరిస్తారు. దానిని బట్టే వారి నడవడిక, ప్రవర్తన ఆధారపడతాయి. ప్రపంచంలో సర్వదోషాలకు ఈర్ష్య, స్వార్థాలు కారణం. ఇవి పెద్దల వలన పిల్లలపై ప్రభావం చూపి చెడును ప్రేరేపిస్తాయి. పిల్లలను హద్దులో పెట్టి బాగు చేసే ప్రయత్నం కన్నా పెద్దలలో మంచి మార్పు తెచ్చుకొని బాగుచేయడం మంచిది. తల్లి దండ్రులు వారి పిల్లలను భావి పౌరులుగా ఉత్పత్తి చేసి సమాజానికి అందిస్తున్నారు. ఆ ఉత్పత్తి ప్రక్రియలో నాణ్యతా లోపం చోటు చేసుకుంటే ఆ నష్టాన్ని సమాజం 60-70 సంవత్సరాల పాటు భరిం చవలసి వస్తుంది. పిల్లలను ఎలా పెంచాలి? ..ఐదు సంవత్సరాలు వచ్చే వరకూ పిల్లలను రాజకుమారుల్లా, అతి గారాభంగా పెంచాలి. ఆపై పదిహేను సంవత్సరాల వరకు సేవకుడిలా ఆజ్ఞాపించాలి. పదహారు సంవత్సరాల తరువాత మిత్రునిలాగా భావించి పెంచాలి. అప్పుడే ప్రయోజకులవుతారు. పిల్లల్ని ప్రేమతో చూడడం వేరు, గారాబంగా పెంచడం వేరు. ప్రేమతో పెంచితే ప్రయోజకులవుతారు. గారాబంగా పెంచితే మీకూ, దేశానికీ, కట్టుకున్న వారికీ సమస్య అవుతారు. చిన్నతనం నుంచీ మన తల్లి తండ్రి నుంచి మనం ఏమి కోల్పోయామో, ఏ విషయాల ద్వారా జీవితంలో ఈ స్థితికి వచ్చామో గమనించి ఆ తప్పులే మళ్ళి మనం చేయకూడదు. పిల్లలు పెరిగి ప్రయోజకులుగా మారి, మనల్ని ఉద్ధరించే స్థితిలో ఉండాలి. కానీ మనమే వారిని చూసే స్థితి వస్తే ఖచ్చితంగా మనం మన పిల్లల్ని సరైన దారిలో పెంచలేదని తెలుసుకోవాలి. చిరుప్రాయంలో తల్లి ఇచ్చే శిక్షణా విధానం పిల్లల భవిష్యత్ జీవనంపై ఎలాంటి ప్రభావం చూపుతుంది అన్న విషయంపై కొన్నేళ్ళ క్రితం ఓ సర్వే జరిగింది. ఆ సర్వేలో వెళ్ళడైన విషయం ఇది. "ఓ తల్లి పిల్లవాడికి నడక నేర్పే ప్రయత్నంలో పిల్లవాడికి కొంత దూరంలో నిలబడి తన వైపు రమ్మని ప్రోత్సహిస్తుంది. అప్పుడు పిల్లవాడు తల్లిని చేరుకోవాలని ఆశతో ముందుకు నడవడానికి ప్రయత్నించాడు.

వనిత వాయిస్

ఆ క్రికెటరే.. ఈ శాస్త్రవేత్త

సూర్యకిరణాలు భూమిని చేరనంతవరకూ చుట్టూ అంధకారమే! ఆ వెలుగు ఉంటేనే మనకు ఆహారమైనా... ఆరో గ్యమైనా! అలా మన జీవితాల్లో తమ పరి శోధనలతో వెలుగులు నింపేవారే శాస్త్రవేత్తలు. నవరాత్రుల్లో రెండోరోజు అమ్మవారు గాయత్రీదేవిగా దర్శనమిస్తుంది. ఈమె కూడా సూర్య సంబంధిత దేవతే! జ్ఞాన ప్రదాయిని కూడా. ఆ గాయత్రీదేవిలా ఆరోగ్యరంగంలో వెలుగులు నింపుతోన్న స్త్రీశక్తి చంద్రిమా సాహా. సూర్యకిరణాలు భూమిని చేరనంతవరకూ చుట్టూ అంధకారమే! ఆ వెలుగు ఉంటేనే మనకు ఆహారమైనా... ఆరోగ్యమైనా! అలా మన జీవితాల్లో తమ పరిశోధనలతో వెలుగులు నింపేవారే శాస్త్రవేత్తలు. నవరాత్రుల్లో రెండోరోజు అమ్మవారు గాయత్రీదేవిగా దర్శన మిస్తుంది. ఈమె కూడా సూర్య సంబంధిత దేవతే! జ్ఞాన ప్రదాయిని కూడా. ఆ గాయ త్రీదేవిలా ఆరోగ్యరంగంలో వెలుగులు నింపు తోన్న స్త్రీశక్తి చంద్రిమా సాహా. ఆవిడ కథే మిటంటే... 'మనసుండాలే కానీ సామాన్యంగా కనిపించే దానిలోనూ అద్భుతాన్ని చూడొచ్చు' అనేవారు నాన్న. ఆయన ఫొటోగ్రాఫర్. అమ్మేమో ఆర్టిస్ట్. పైగా స్త్రీవాది. ఊహలకు రెక్కలు తొడగమని చంద్రిమని ప్రోత్స హించే వారామె. తనలోని పరిశోధకురాలిని నిద్రలేపింది వీళ్లిద్దరే అంటారు చంద్రిమా సాహా. ఈవిడది కోల్‌కతా. నేర్చుకోవాలనే ఆసక్తి పెంచాలని అమ్మానాన్నలు ఆమెకో టెలిస్కోప్ ఇచ్చారు. అనంతవిశ్వాన్ని పరిచయం చేయా లను కుంటే... ఆమె కన్ను మైక్రోస్కోప్‌పై పడింది. చుట్టుపక్కల చెరువులు, బావులు, కాలువల నుంచి నీరు తేవడం... వాటిని మైక్రోస్కోప్ కింద పరీక్షించడం... రోజూ ఆవిడకి ఇదే పని. అదే రానురానూ ఆవిడలో బయాలజిస్ట్ కావాలన్న కోరికను పెంచాయి. కోల్‌కతా యూనివర్సిటీ నుంచి డిగ్రీ, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ బయాలజీ నుంచి పీహెచ్‌డీ పూర్తి చేశారు. అమెరికాలోని కనాసా మెడికల్ సెం టర్‌లో రెండేళ్లు పోస్ట్ డాక్టోరల్ రిసెర్చ్ చేసి, న్యూ యార్క్‌లో మరో రెండేళ్లు పనిచేశారు. స్వదేశంపై ప్రేమ తో తిరిగొచ్చి దిల్లీ లోని నేషనల్ ఇన్‌స్టి ట్యూట్ ఆఫ్ ఇమ్యూ నాలజీలో రిసెర్చర్‌గా చేరారు. ఒక చిన్న కణం... ప్రాణిగా రూపొందడం చంద్రిమకు ఆశ్చర్యంగా అనిపించేది. అందుకే తన దృష్టంతా సెల్‌బయాలజీపైనే పెట్టారామె. రోజూ మన శరీ రంలో ఎన్నో కణాలు చనిపోతాయి. మరె న్నో పుట్టుకొస్తాయి. ఆ చనిపోయే కణాల మరణానికి దారితీసే క్రమాన్ని కనుక్కోవడంపై పరిశోధనలు చేస్తున్నారు. దీనికోసం కాలా అజార్ (బ్లాక్ ఫీవర్)కి కారణమయ్యే లీష్మేనీయా అనే పారాసైట్, క్యాన్సర్ కణాలపైనా రిసెర్చ్ చేస్తున్నారామె. కణాల చావు వెనకనున్న మెకానిజాన్ని తెలుసుకుంటే క్యాన్సర్ సహా ఎన్నో దీర్ఘకాలిక అనారోగ్యాలకు మందులు కనిపెట్టొచ్చనేది ఆమె అభిప్రాయం. ఒత్తిడి సమయంలో కణాలు స్పందించే, వాతావరణ మార్పులకు అనుగు ణంగా వాటినవి మలుచుకునే తీరుపై ఆమె చేసిన పరిశోధనలు చాలా సమస్యలకు పరిష్కార మార్గాన్ని చూపాయి. తన సేవలకు గుర్తింపుగా ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రిసెర్చ్, నేషనల్ అండ్ ఇండియన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్, ద వరల్డ్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ వంటి జాతీయ, అంతర్జాతీయ సంస్థల నుంచి పురస్కారాలెన్నో అందుకున్నారు చంద్రిమ. దేశవిదేశాల్లోని ప్రతిష్ఠాత్మక సైన్స్ అకాడమీల్లో కౌన్సిల్ మెంబర్, అడ్వైజర్‌గానూ చేశారు. ఇండియన్ నేషనల్ సైన్స్ అకాడమీకి ప్రెసిడెంట్ అయ్యారు. 80ఏళ్లకుపైగా చరిత్ర ఉన్న సంస్థలో ఆ హోదాకి చేరుకున్న తొలి మహిళ ఆవిడ. 'నేను చేరిన కొత్తలో శాస్త్రవేత్తలు దాదాపుగా అందరూ మగవారే. పైగా నేనే చిన్న. షేక్‌హ్యాండ్ సరికదా... మాట కూడా కలిపేవారు కాదు. అలా లింగవివక్ష చూపడం, మన పనిని పట్టించుకోకపోవడం... వీటితో చాలావరకూ అనాసక్తి కలుగుతుంది. కానీ నాకవి ప్రేరణను కలిగించేవి. పట్టుదలను పెంచేవి. కాబట్టే విజయవంతమైన శాస్త్రవేత్తగా అందరి ముందూ నిలిచా. జీవితం ఖాళీ కాన్వాస్ లాంటిది.

80 శాతం డిస్కౌంట్‌తో

సాఫ్ట్‌వేర్ కోర్సుల్లో శిక్షణ..



నేషనల్ స్కిల్ అకాడమీ ఆధ్వర్యంలో డేటా సైన్స్, బిగ్ డేటా, ఏఐ సాఫ్ట్వేర్ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నట్లు ఎన్ఎస్ఏ ప్రోగ్రాం డైరెక్టర్ ప్రకటించారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. అయితే, ఈ శిక్షన మొత్తం ఆన్‌లైన్ విధానంలో ఉంటుందని తెలిపారు.

హైదరాబాద్, నేషనల్ స్కిల్ అకాడమీ ఆధ్వర్యంలో డేటా సైన్స్, బిగ్ డేటా, ఏఐ సాఫ్ట్వేర్ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నట్లు ఎన్ఎస్ఏ ప్రోగ్రాం డైరెక్టర్ ప్రకటించారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. అయితే, ఈ శిక్షన మొత్తం ఆన్‌లైన్ విధానంలో ఉంటుందని తెలిపారు. ఇవి మాత్రమే కాదు.. మరికొన్ని కంప్యూటర్ సాఫ్ట్వేర్ కోర్సుల్లో శిక్షణ అందిస్తున్నామని.. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు.

ఎవరు అప్లై చేసుకోవచ్చు.. ఇంటర్మీడియెట్, డిగ్రీ, పీజీ, డిప్లొమా, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చునని ప్రకటనలో తెలిపారు.

ఏయే కోర్సుల్లో శిక్షణ ఇస్తారు..

సైబర్ సెక్యూరిటీ, క్లౌడ్ కంప్యూటింగ్, ఎథికల్ హ్యాకింగ్, పైథాన్, మెషీన్ లెర్నింగ్, బిజినెస్ అనలిటిక్స్, ఫుల్ స్టాక్ డెవలప్మెంట్, ప్రాజెక్ట్ మేనేజ్మెంట్, బ్లాక్ చెయిన్, డీప్ లెర్నింగ్, సెలీనియం, సేల్స్ ఫోర్స్, జావా, ఒరాకిల్, సాఫ్ట్వేర్ ఇంజనీరింగ్, సాఫ్ట్వేర్ డెవలప్మెంట్, వెబ్ డిజైన్ మొదలైన కోర్సులలో అర్హతను బట్టి ఎంపిక చేసుకోవచ్చునని తెలిపారు.

ఫీజు ఎంత ఉంటుంది..

ఈ కోర్సుల్లో ఎస్సీ, ఎస్టీ, ఈబీసీ, ఓబీసీ, మైనారిటీ వర్గాలకు, దివ్యాంగులు, మాజీ సైనికులు, వారి పిల్లలకు స్వర్ణ భారత్ జాతీయస్థాయి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం ద్వారా 80% మేర ఫీజు రాయితీ ఉంటుందని నోటిఫికేషన్‌లో వివరించారు. ఈ కోర్సులపై ఆసక్తి గల అభ్యర్థులు www.nationalskillacademy.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. మరిన్ని వివరాల కోసం 9505800050, 9505800047 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.

టెట్ 2024 పరీక్షలు..

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నేటి నుంచి టెట్ 2024 పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ పరీక్షలు అక్టోబర్ 21వ తేది వరకు జరగనున్నాయి. రోజుకు రెండు సెషన్లలో ఈ పరీక్షలు ఉంటాయి. మొదటి సెషన్ ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉంటుంది. రెండో సెషన్ మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5గంటల వరకు ఉంటుంది. సిబిటీ విధానంలో ఈ పరీక్షలు జరగనున్నాయి. ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రానికి వెళ్లాల్సి ఉంటుంది. అభ్యర్థులు హాల్ టికెట్‌తో పాటు ఏదైనా గుర్తింపు కార్డు తమతో పాటు తప్పనిసరిగా తీసుకెళ్లాల్సి ఉంటుంది. హాల్ టికెట్‌లో ఏమైనా తప్పులుంటే పరీక్షా కేంద్రంలోని అధికారులకు చూపించి సరిచేసుకోనే అవకాశం కల్పించనున్నారు. ఈసారి టెట్ పరీక్షలకు మొత్తం 4.27లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఈ సారి ఎక్కువ మొత్తంలో దరఖాస్తులు రావడంతో అభ్యర్థులకు ఇతర రాష్ట్రాల్లోకూడా పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇతర రాష్ట్రాల్లో కలిపి మొత్తం 108 పరీక్షా కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. ఏపీలోని జిల్లాలతో పాటు హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, బరంపూర్, గంజాంలలోనూ కూడా ఏపీ టెట్ పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. టెట్ అభ్యర్థులు చాలావరకు హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకున్నారు. ఈ సారి మెగా డీఎస్సీ క్రమంలో టెట్‌కు భారీగా దరఖాస్తులు వచ్చాయి. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 4,27,300 మంది అభ్యర్థులు టెట్‌కు దరఖాస్తు చేసుకున్నారు. టెట్‌లో అర్హత సాధిస్తేనే డీఎస్సీ పరీక్షలు రాసేందుకు అర్హత ఉంటుంది. అలాగే, డీఎస్సీలో టెట్ మార్కులకు 20 శాతం వెయిటేజీ ఉంటుందనే విషయం అందరికీ తెలిసిందే. అభ్యర్థులను గంటన్నర ముందే పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారు. అభ్యర్థులు హాల్‌టిక్కెట్‌తో పాటు ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, ఓటరు కార్డుల్లో ఏదో ఒక గుర్తింపు కార్డును తప్పనిసరిగా తీసుకెళ్లాల్సి ఉంటుంది. ఎలాంటి ఎలక్ట్రానిక్ ఉపకరణాలు తీసుకెళ్లకూడదు. హాల్ టికెట్లలో ఏమైనా పొరపాట్లు ఉంటే పరీక్షా కేంద్రంలో డిపార్ట్‌మెంటల్ అధికారి వద్ద సరిచేసుకునే అవకాశం కల్పించారు. పరీక్షలు జరిగన మరుసటి రోజు నుంచే అంటే అక్టోబర్ 4 నుంచి వరుసగా ప్రైమరీ 'కీ' లు అందుబాటులో ఉంటాయి. అక్టోబర్ 5వ తేది నుంచి ప్రాథమిక కీలపై అభ్యంతరాలను స్వీకరిస్తారు. అక్టోబర్ 27వ తేదిన టెట్ తుది కీ విడుదల చేస్తారు. నవంబర్ 2న ఏపీ టెట్ - 2024 రిజల్ట్స్ ప్రకటిస్తారు. ఇతర పూర్తి సమచారం కోసం, హాల్‌టిక్కెట్ల కోసం ఏపీ టెట్ అధికారిక వెబ్‌సైట్‌ను https://aptet.apcfss.in సంప్రదించగలరు.

కెరీర్ వాయిస్

ఎస్ఎస్‌సి సీజీఎల్ టైర్ 1 ప్రాథమిక కీ విడుదల

ఎస్ఎస్‌సి అభ్యర్థులకు అలర్ట్.. స్టాఫ్ సెలక్షన్ కమీషన్ సీజీఎల్ టైర్ 1 ప్రాథమిక కీ విడుదల చేసింది. ఈ పరీక్ష రాసిన అభ్యర్థులు ఎస్ఎస్‌సి అధికారిక వెబ్‌సైట్‌లోకి వెళ్లి ప్రాథమిక కీ రిజిస్టర్డ్ లాగిన్ ఐడీ, పాస్‌వర్డ్ ఉపయోగించి సమాధానాల కీతో పాటు రెస్పాన్స్ షీట్‌ను కూడా చెక్ చేసుకోవచ్చు. ప్రాథమిక కీపై ఏమైనా అభ్యంతరాలుంటే రూ.100 రుసుంతో ఉంటే అక్టోబర్ 3 నుంచి 6వ తేదీలోగా తెలియజేయాల్సి ఉంటుంది. ఎస్ఎస్‌సి సీజీఎల్ 2024 నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ నోటిఫికేషన్ ద్వారా వివిధ కేంద్ర మంత్రిత్వ శాఖల్లోని గ్రూప్-బి, గ్రూప్-సి విభాగాల్లోని 17,727 ఖాళీలను భర్తీ చేయనున్నారు. ఇక, సీజీఎల్ 2024 పరీక్షలు సెప్టెంబర్ 9 నుంచి 26వ తేది వరకు జరిగాయి. తాజాగా ఈ పరీక్షకు సంబంధించిన సమాధానాల ప్రాథమిక కీని స్టాఫ్ సెలక్షన్ కమీషన్ విడుదల చేసింది. సీజీఎల్ పరీక్షలు సిబిటి విధానంలో జరిగాయి. సీజీఎల్ ఉద్యోగాల కోసం టైర్-1, టైర్-2 పరీక్షలు, డేటా ఎంట్రీ స్పీడ్ టెస్ట్, ఫిజికల్ స్టాండర్డ్స్ మెజర్‌మెంట్స్, ఫిజికల్/ మెడికల్ టెస్టులు, సర్టిఫికెట్ వెరిఫికేషన్ తదితరాల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

"పదో తరగతి అర్హతతో 39,481 కానిస్టేబుల్ కొలువులు.. ఇలా అప్లయ్ చేసుకోండి.." ఎస్ఎస్‌సి సీజీఎల్ ప్రాథమిక కీ 2024 చెక్ చేసుకునే విధానం.. అభ్యర్థులు ముందుగా ఎస్-ఎస్‌సి అధికారిక వెబ్‌సైట్‌ను ssc.gov.in సంప్రదించగలరు. వెబ్‌సైట్‌లోని హోమ్ పేజీలో అందుబాటులో ఉన్న ఎస్ఎస్సీ సీజీఎల్ ఆన్సర్ కీ 2024 లింక్‌పై క్లిక్ చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత అభ్యర్థులు లాగిన్ వివరాలను నమోదు చేసిన వెంటనే కొత్త పేజీ ఓపెన్ అవుతుంది. సబ్మిట్?పై క్లిక్ చేస్తే ప్రాథమిక కీ విడుదలవుతుంది. ఆన్సర్ కీని చెక్ చేసి ఆ పేజీని డౌన్?లోడ్ చేసుకోవాల్సి ఉంటుంది. తదుపరి అవసరాల కోసం దాని హార్డ్ కాపీని ప్రింట్ తీసుకోవడం మంచిది.



పీజీ అర్హత గెలిపిస్తుందా?

రాజ్యాంగంలోని ఆర్టికల్ 323(1) ప్రకారం వార్షిక నివేదిక- 2022-23ను ఇటీవలే యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్‌సీ) రాష్ట్రపతికి సమర్పించింది. దీనికి అంత ప్రాముఖ్యం ఏముంటుందని విద్యార్థులు అనుకోవచ్చు. పరీక్షకూ, సన్నద్ధతకూ దీంతో సంబంధం లేదని భావించవచ్చు. కానీ నివేదికలో వ్యక్తమైన ధోరణులను బట్టి సివిల్స్ అభ్యర్థులు తమకు ఉపయోగపడే విలువైన అంశాలు గమనించవచ్చు. వాటిని పాటిస్తే విజయానికి చేరువ కావొచ్చు! యూపీఎస్‌సీ నివేదికను గమనిస్తే.. ప్రిలిమినరీకి హాజరైనవారిలో మహిళల కంటే పురుషుల సంఖ్యే ఎక్కువ. రాజ్యాంగంలోని ఆర్టికల్ 323(1) ప్రకారం వార్షిక నివేదిక- 2022-23ను ఇటీవలే యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్‌సీ) రాష్ట్రపతికి సమర్పించింది. దీనికి అంత ప్రాముఖ్యం ఏముంటుందని విద్యార్థులు అనుకోవచ్చు. పరీక్షకూ, సన్నద్ధతకూ దీంతో సంబంధం లేదని భావించవచ్చు. కానీ నివేదికలో వ్యక్తమైన ధోరణులను బట్టి సివిల్స్ అభ్యర్థులు తమకు ఉపయోగపడే విలువైన అంశాలు గమనించవచ్చు. వాటిని పాటిస్తే విజయానికి చేరువ కావొచ్చు! యూపీఎస్‌సీ నివేదికను గమనిస్తే.. ప్రిలిమినరీకి హాజరైనవారిలో మహిళల కంటే పురుషుల సంఖ్యే ఎక్కువ. 2021లో ప్రిలిమినరీ పరీక్షకు 5,08,619 మంది హాజరైతే అందులో 3,40,671 మంది పురుషులు, 1,67,944 మంది మహిళలు. అంతిమంగా 9,214 మంది అర్హత సాధించారు. వారిలో 7,855 మంది పురుషులు, 1,359 మంది మహిళలు. సక్సెస్ రేటు పురుషుల్లో 2.31 శాతం కాగా, మహిళలది 0.81 శాతం. మహిళలతో పోలిస్తే.. పురుషుల సక్సెస్ రేటు చాలా ఎక్కువ. 1 ప్రిలిమినరీ: సివిల్ సర్వీసెస్ పరీక్షకు 2022లో దరఖాస్తు చేసిన అభ్యర్థుల సంఖ్య 11,52,566. గడిచిన సంవత్సరాలతో పోలిస్తే ఇది చాలా ఎక్కువ. గత ఏడాది 5,79,008 మంది (50.23 శాతం) మాత్రమే పరీక్షకు హాజరయ్యారు. 2021లో 46.5 శాతం మంది మాత్రమే పరీక్షకు హాజరయ్యారు. పెరుగుతున్న పోటీని 4 శాతం పెరుగుదల సూచిస్తోంది. పరీక్షపై అవగాహన పెరగడం వల్ల ప్రతి సంవత్సరం పోటీ కూడా పెరుగుతోంది. ప్రైవేటు రంగంలో వెంటనే ఉద్యోగావకాశాలు లేకపోవడం, యునైటెడ్ స్టేట్స్‌లో ఆర్థిక మాంద్యం, ఇటీవల ప్రైవేటు రంగంలో లేఆఫ్‌లు ఎక్కువ కావడం... ఇవన్నీ పోటీ పెరగడానికి కారణమయ్యాయి. ఏటా పోటీ పెరుగుతుందని అంచనా వేసుకుని దానికి అనుగుణంగా సన్నద్ధత కొనసాగించాలి. మాక్ టెస్ట్‌లకు హాజరవుతూ ప్రిలిమినరీలో తప్పనిసరిగా 50 శాతం మార్కులు సాధించడానికి ప్రయత్నించాలి. 2 పీజీ వర్సెస్ డిగ్రీ: పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తిచేసుకున్న వారి కంటే యూజీ డిగ్రీ చేసినవారి సక్సెస్ రేటు ఎక్కువ. డిగ్రీ చదివిన అభ్యర్థుల్లో 1402 మంది ఇంటర్వ్యూ దాకా వచ్చారు. వారిలో 585 మంది సర్వీసు పొందారు.

బిజినెస్ వాయిస్

ఆర్బీఐ పాలసీ కీలకం

ముంబై, బడ్జెట్ దెబ్బకు గతవారంలో కుప్పకూలిన స్టాక్ మార్కెట్లు ప్రస్తుత వారంలోనూ ఒడిదుడుకులు తప్పవని మార్కెట్ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రిజర్వుబ్యాంక్ తన చివరి పరపతి సమీక్షను ఈవారంలో ప్రకటించనుండటం, దేశ స్థూల ఆర్థికాం శాలు, కార్పొరేట్ల ఆర్థిక ఫలితాలు మార్కెట్లను ప్రభావితం చేయనున్నట్లు దలాల్‌స్ట్రీట్ వర్గాలు భావిస్తున్నాయి. 2020-21 ఆర్థిక సంవత్స రానికిగాను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ మార్కెట్ వర్గాలను భయకంపితులకు గురిచేసింది. దీంతో గత పదేండ్లలో ఇంతటి స్థాయిలో పతనమవడం ఇదే తొలిసారి. ఆరేండ్ల కనిష్ఠ స్థాయికి పడిపోయిన వృద్ధికి ఊతమివ్వడానికి ఎలాంటి చర్యలు ప్రకటించక పోవడం నిరాశకు గురిచేసిందని జియోజిట్ ఫైనాన్షియల్ సర్వీస్ హెడ్ వినోద్ నాయర్ తెలిపారు. ఈక్విటీ పొదుపు పథకాలపై ఆదాయం పన్ను మినహాయింపులు ఎత్తివే యడం మదుపరుల్లో ఆందోళనలను పెంచిందన్నారు. గురువారం ఆర్బీఐ పరపతి సమీక్షను ప్రకటించనుం డగా, తయారీ రంగ సూచీ గణాంకాలు, భారతీ ఎయి ర్‌టెల్, లుపిన్, సన్‌ఫార్మా, మహీంద్రా అండ్ మ హీంద్రాలు మూడో త్రైమాసిక ఆర్థిక ఫలితాలను ప్రకటించనున్నాయి. గతవారంలో సెన్సెక్స్ 1,877.66 పాయింట్లు పతనం చెందింది.

బ్లూచిప్‌లకు 1.89 లక్షల కోట్ల నష్టం

గతవారం బ్లూచిప్ సంస్థలకు నిరాశనే మిగిల్చింది. తొలి పది బ్లూచిప్ సంస్థల్లో ఏడు సంస్థలు ఏకంగా రూ.1.89 లక్షల కోట్ల మేర మార్కెట్ విలువను కోల్పోయాయి. వీటిలో ముకేశ్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ వాటా రూ.87,732.80 కోట్లు. గతవారంలో బీఎస్ఈ సెన్సెక్స్ 1,877.66 పాయింట్లు నష్టపోయి 40 వేల పాయింట్ల దిగువకు పడిపోయింది. పది లక్షల కోట్ల స్థాయికి దూసుకుపోయిన ఆర్ఐఎల్ మార్కెట్ విలువ గతవారంలోనే రూ.87,732.80 కోట్లు పడిపోయి రూ.8,76,906.57 కోట్లకు పరిమితమైంది. వీటితోపాటు రూ. 31,148.40 కోట్లు కోల్పోయిన హెచ్‌డీఎఫ్‌సీ విలువ రూ.3,92,618.14 కోట్లకు, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ రూ.24,746 కోట్లు పతనం చెంది రూ.6,56,888.50 కోట్లకు పరిమితమైంది. అలాగే ఐసీఐసీఐ బ్యాంక్ రూ.19,044.70 కోట్లు క్షీణించి రూ.3,26,410.37 కోట్లకు, ఎస్బీఐ రూ.18,652.40 కోట్లు పడిపోయి రూ.2,70,549.60 కోట్లుగా నమోదైంది. టీసీఎస్ విలువ కూడా రూ.7,317.15 కోట్లు పతనం చెంది రూ.8,12,428.81 కోట్లకు, ఇన్ఫోసిస్ రూ.1,149.83 కోట్లు జారుకొని రూ.3,32, 280.10 కోట్ల వద్ద ముగిసింది. కానీ, దేశీయ టెలికం దిగ్గజాల్లో ఒకటైన భారతీ ఎయిర్‌టెల్ మార్కెట్ విలువ మాత్రం రూ.2,392.15 కోట్లు అందుకొని రూ.2,71, 332.15 కోట్లకు చేరుకున్నది. కోటక్ మహీంద్రా బ్యాంక్ రూ.1,182 కోట్లు బలపడి రూ.3,15,346.61 కోట్లకు చేరుకోగా, హిందుస్థాన్ యునిలీవర్ లిమిటెడ్ (హెచ్‌యూఎల్) రూ.119.07 కోట్లు మాత్రమే పెరిగి రూ.4,48,895.43 కోట్లకు చేరింది.

కొందరికైతే లాభమే



కొత్త ఆదాయం పన్ను (ఐటీ) విధానాన్ని నిపుణులు సంక్లిష్టంగా అభివర్ణిస్తున్న నేపథ్యంలో పన్ను చెల్లిం పుదారులకు నూతన పద్ధతి తప్పక లాభదాయకమేనని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి (2020-21)గాను శనివారం పార్లమెంట్‌లో మంత్రి బడ్జెట్ ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఇప్పుడున్న పన్ను విధానాన్ని కొనసాగిస్తూనే.. మరో కొత్త విధానాన్ని ప్రతిపాదించిన సంగతి విదితమే. అయితే ఈ ప్రతిపాదనపై ఐటీ, ఆర్థిక నిపుణుల నుంచి పెదవి విరుపులు, విమర్శలు వ్యక్తమవుతు న్నాయి. ఈ క్రమంలో ఆదివారం తమ బడ్జెట్ ప్రతిపాదనపై మంత్రి స్పష్టత ఇచ్చే ప్రయత్నం చేశారు. అవసరమైతే కొత్త ఐటీ విధానంపై ప్రభుత్వమే మరింత స్పష్టత ఇస్తుందన్నారు. శనివారమే ఈ అంశంపై కొన్ని విషయాల్లో స్పష్టత ఇచ్చాం. ఈరోజు మరిన్ని అనుమానాలను నివృత్తి చేస్తున్నాం. పాత విధానం కంటే కొత్త విధానంలో పన్ను చెల్లింపుదారులు ఎక్కువ గా కట్టాల్సి వస్తే.. అసలు ఎందుకీ విధానాన్ని పరిచయం చేస్తాం అని ఇక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రశ్నిం చారు. ఈ క్రమంలోనే అందరికీ కాకపోయినా కొందరికైతే కొత్త పథకం లాభమేన న్నారు. నూతన విధానంలో ఎలాంటి మినహాయింపులుండవని పునరుద్ఘాటించిన మంత్రి.. కొన్ని మినహాయింపులను కలగలిపే కొత్త పథకాన్ని తెచ్చామన్నారు. తాజా బడ్జెట్ ప్రతిపాదనల ప్రకారం రూ.2.5 లక్షల వరకు వార్షిక ఆదాయం ఉన్నవారికి ఎలాంటి పన్ను లేదన్న కేంద్రం.. రూ.2.5 లక్షల నుంచి 5 లక్షలదాకా గతంలో మాదిరిగానే 5 శాతం పన్ను వేసింది. అయితే రూ.5 లక్షల నుంచి 7.5 లక్షల వరకు 10 శాతం, రూ.7.5 లక్షల నుంచి 10 లక్షలదాకా 15 శాతం, రూ.10 లక్షల నుంచి 12.5 లక్షల వరకు 20 శాతం, రూ.12.5 లక్షల నుంచి 15 లక్షలదాకా 25 శాతం, రూ.15 లక్షలకుపైగా ఆదాయం ఉంటే 30 శాతం పన్నును ప్రకటించారు. పన్ను చెల్లింపుదారులు ఇప్పుడున్న విధానంలోనే కొనసాగడమా?.. కొత్త విధానంలోకి మారడమా?.. అన్నదానిపై స్వేచ్ఛగా నిర్ణయం తీసుకోవచ్చని మంత్రి చెప్పారు. కొత్త విధానంతో రూ.40 వేల కోట్ల వార్షిక ఆదాయాన్ని ప్రభుత్వం కోల్పోతున్నదని గుర్తుచేశారు.

మార్చి ఆఖర్లోగా రెండో విడుత

రెండో విడుత రుణ ఆధారిత ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్ (ఈటీఎఫ్) బాండ్ల జారీ వచ్చే నెలాఖర్లోగా ఉండే అవకాశాలున్నాయని నిర్మలా సీతారామన్ తెలిపారు. తొలి విడుత ఈటీఎఫ్ బాండ్ల జారీ ఇటీవలే జరుగగా, దానికి పెద్ద ఎత్తున స్పందన లభించిన విషయం తెలిసిందే. అయితే ప్రభుత్వ సెక్యూరిటీలతో కొత్త రుణ ఈటీఎఫ్‌లను మార్కెట్‌లోకి విడుదల చేయాలని తాజా బడ్జెట్‌లో మంత్రి ప్రతిపాదించారు. ఈ క్రమంలోనే మార్చి చివర్లోగా మలి విడుత ఈటీఎఫ్ బాండ్ల జారీ ఉండొచ్చని చెప్పారు. గతేడాది డిసెంబర్‌లో భారత్ బాండ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్ లేదా భారత్ బాండ్ ఈటీఎఫ్‌కు కేంద్ర క్యాబినెట్ ఆమోద ముద్ర వేసింది. దేశంలో ఇది తొలి కార్పొరేట్ బాండ్ ఈటీఎఫ్ కావడం విశేషం.

ఎన్నారై ట్యాక్స్‌పై స్పష్టత..

ప్రవాస భారతీయుల (ఎన్నారై)పై బడ్జెట్‌లో ప్రతిపాదించిన పన్నుపై కేంద్రం స్పష్టత ఇచ్చింది. ఈ ప్రతిపాదనపై గందరగోళం నెలకొన్న నేపథ్యంలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ ఎన్నారైల విదేశీ ఆదాయంపై పన్ను వేయబోమని, అయితే భారత్‌లో వారి ఆదాయంపై పన్ను చెల్లించాల్సిందేనని చెప్పారు. అనంతరం ఆదాయం పన్ను (ఐటీ) శాఖ విడుదల చేసిన ఓ ప్రకటనలో మిడిల్‌ఈస్ట్, ఇతర పన్ను రహిత దేశాల్లో పనిచేస్తున్న బోనఫైడ్ ఎన్నారై వర్కర్లకు ఎన్నారై ట్యాక్స్ వర్తించదని స్పష్టం చేసింది. రెవిన్యూ కార్యదర్శి అజయ్ భూషణ్ పాండే సైతం పీటీఐకిచ్చిన ఇంటర్వ్యూలో పన్ను వ్యవస్థలోని లోపాలను అడ్డం పెట్టుకుని పన్ను ఎగవేతలకు పాల్పడే అక్రమా ర్కులపై కొరడా ఝుళిపించాలనే ఎన్నారై ట్యాక్స్‌ను తెచ్చినట్లు చెప్పారు. ఇక ఎన్నారైల నిర్వచనాన్నీ సవరించారు. ఇంతకుముందు 183 రోజులు లేదా 6 నెలలు దేశంలో ఉండని భారతీయులను ఎన్నారైలు అనేవారు. ఇప్పుడు 245 రోజులకు పెంచారు.

'సిప్' ఎప్పుడు ప్రారంభించాలి?

మ్యూచువల్ ఫండ్ సంస్థలు.. ఇన్వెస్టర్లకు ఎలాంటి భారం లేకుండా క్రమపద్ధతిలో పెట్టుబడి పెట్టడానికి అందుబాటులో ఉంచిన సాధనం సిప్ (సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్). ఈ సిప్ పెట్టుబడులు ఎప్పుడు ప్రారంభిస్తే మంచిదనేది చాలా మంది అడిగే ప్రశ్న. అసలు సిప్ అంటే ఏమిటి, ఇది ఇతర పొదుపు పథకాల కన్నా ఏ విధంగా మెరుగైనది అనే విషయాలను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డీజీఎం (తిరుపతి) కృష్ణబాలాజీ వివరిస్తున్నారు. సిప్‌లపై అవగాహన ఉంటే పెట్టుబడి పెట్టడం అంత కష్టమేమీ కాదు. సిప్‌నే "క్రమశిక్షణతో కూడిన పొదుపు ప్రణాళిక" అంటారు. నెలవారీగా మిగిలే సొమ్ము నుంచి క్రమం తప్పకుండా పెట్టుబడులు పెట్టే వీలు కల్పించడమే సిప్ ప్రధాన సూత్రం. ఈక్విటీ మార్కెట్ లేదా డెట్ మార్కెట్లో ఏ షేర్లు, బాండ్లు మంచివన్న అవగాహన సాధారణ ఇన్వెస్టర్‌కు ఉండదు.

టెక్కీలకు బ్యాడ్ న్యూస్

ఫెడ్ వడ్డీ రేట్ల తగ్గింపు తర్వాత చాలా మంది టెక్కీలు కొత్త ఉద్యోగ అవకాశలపై సంతోషంగా ఉన్నారు. కంపెనీలు సైతం రిక్రూట్మెంట్స్ తిరిగి స్టార్ట్ చేయటంతో క్యాంపస్ రిక్రూట్మెంట్స్ సైతం మ్నెదలయ్యాయి. ప్రైవేట్ల రిక్రూట్మెంట్లపై కూడా సానుకూల ధోరణి మార్కెట్లో మ్నెదలైంది. అయితే ఇక్కడ టెక్కీలకు పెద్ద షాకింగ్ వార్త ఒకటి ఉంది. టెక్ పరిశ్రమలో నెమ్మదిగా కొనసాగుతున్న డిమాండ్ వాతావరణం మధ్య ఖర్చులను మెరుగ్గా నిర్వహించడానికి, లాభదాయకతను కొనసాగించడానికి భారతీయ ఐటీ సేవల రంగంలోని కంపెనీలు వేతన పెంపులను ఈ ఆర్థిక సంవత్సరం మూడవ త్రైమాసికానికి వాయిదా వేస్తున్నాయి. బ్రోకరేజీలు, నిపుణుల అంచనాల ప్రకారం ఇన్ఫోసిస్, హెచ్సీఎల్ టెక్నాలజీస్, ఎల్‌టిఐఎమ్, ఎల్ అండ్ టి టెక్ సర్వీసెస్ కంపెనీలు ఇదే దారిలో ఉన్నాయని వెల్లడించాయి. ప్రస్తుత ఏడాది టెక్ కంపెనీలు వేతన పెంపుల వాయిదాలు గ్లోబల్ డిమాండ్ బలహీనతలకు అద్దం పడుతోదని నిపుణులు చెబుతున్నారు. చాలా టెక్ కంపెనీలు తమ ఉద్యోగులకు వేతన పెంపులను మూడవ త్రైమాసికం అంతకంటే ఎక్కువ కాలానికి వాయిదా వేశాయని, దీనికి మార్జిన్ల సమస్యలు ఉన్నాయని ప్రముఖ బ్రోకరేజ్ మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్సియల్ సర్వీసెస్ ప్రీ-ఎర్నింగ్స్ నోట్‌లో వెల్లడించింది. ఇదే క్రమంలో మార్జిన్లు వరుసగా 25 బేసిస్ పాయింట్లు పెరగవచ్చని జెఫరీస్ అంచనా వేస్తోంది. ఈ క్రమంలో ఇన్ఫోసిస్, విప్రో, ఎల్‌టిఐమిండ్‌ట్రీ, హెచ్‌సీఎల్‌టెక్, టెక్ మహీంద్రా 20-110 బేసిస్ పాయింట్ల మార్జిన్ పెరుగుదలను నివేదించవచ్చని అంచనా వేయగా.. దిగ్గజం టీసీఎస్, కోఫోర్జ్ 30-110 బేసిస్ పాయింట్ల మేర మార్జిన్ల తగ్గుదలను నివేదించవచ్చని జెఫరీస్ వెల్లడించింది. ఇదే క్రమంలో ఐటీ కంపెనీల పనితీరుపై మరో బ్రోకరేజ్ నోమురా స్పందిస్తూ.. ఇన్ఫోసిస్ మార్జిన్ 10 బేసిస్ పాయింట్లు పెరిగి 21.2 శాతం త్రైమాసికంలో మెరుగుపడుతుందని అంచనా వేసింది. ఇదే క్రమంలో %ఎజూవఎష్ట% భారీ 120 బేసిస్ పాయింట్ల మార్జిన్ మెరుగుదలని వరుసగా 18.3 శాతానికి నివేదిస్తుంది. అలాగే %జశీటశీతీస్త్రవ% వేతనాల పెంపుదల కారణంగా రెండవ త్రైమాసికంలో 110 బేసిస్ పాయింట్ల మార్జిన్ సంకోచాన్ని చూడవచ్చని అంచనా వేయబడింది. ప్రస్తుతం జాబ్ మార్కెట్ స్తబ్దుగా ఉందని, ఈ విషయ ఐటీ సేవల రంగంలోని కంపెనీలకు కూడా తెలుసునని నిపుణులు చెబుతున్నారు. రాజీనామాలను ప్రేరేపించే పెంపుదల లేకపోవడం గురించి కంపెనీలు ఆందోళన చెందకపోవడానికి ఇది అదనపు అంశం. అట్రిషన్ నియంత్రణలో ఉండటం, ప్రమోషన్‌లను నిలిపివేయడం వంటి అనేక ఇతర అంశాలు కంపెనీలకు పెంపుపై పట్టు సాధించేందుకు స్పష్టతనిచ్చాయని నెల్సన్‌హాల్‌లోని ప్రిన్సిపల్ రీసెర్చ్ అనలిస్ట్ గౌరవ్ పరాబ్ అన్నారు. అయితే పెద్ద కంపెనీల్లో కొన్ని డిపార్ట్మెంట్లలో మంచి డెలివరీ చూపిన చోట మాత్రం మంచి వేతన పెంపులు చూడవచ్చని తెలుస్తోంది. దేశంలోని టాప్-5 టెక్ కంపెనీలు దాదాపు 80 వేలకు పైగా టెక్కీలను ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో తీసుకునేందుకు ఓపెనింగ్స్ ఉన్నట్లు ప్రకటించినప్పటికీ అది అసాధ్యంగా కనిపిస్తోందని నిపుణులు చెబుతున్నారు.

ఐపీవో రాగానే అప్పర్ సర్క్యూట్..

భారీ పతనం తర్వాత దేశీయ స్టాక్ మార్కెట్లు తిరిగి పుంజుకున్నాయి. ఈ క్రమంలో నేడు మార్కెట్లో లిస్ట్ అయిన ఐపీవో మంచి ప్రీమియం రేటు వద్ద అడుగుపెట్టింది. దీంతో ఎస్ఎమ్ఈ ఐపీవో రాకపై ఇన్వెస్టర్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది దేశీయంగా ఐపీవోల కోలాహలం భారీగా ఉండటంతో పాటు ఇన్వెస్టర్లు సైతం జోరుగా బెట్టింగులు కొనసాగించటం సూచీలను సరికొత్త గరిష్ఠాలకు చేర్చింది. ఇప్పుడు మనం మాట్లాడుకోబోతున్నది దివ్యాధన్ రీసైక్లింగ్ ఇండస్ట్రీస్ కంపెనీ ఐపీవో గురించే. కంపెనీ షేర్లు ఒక్కోటి 31 శాతం కంటే ఎక్కువ ప్రీమియంతో రూ.84 వద్ద మార్కెట్‌లో లిస్టయ్యాయి. దీని తర్వాత దివ్యధాన్ రీసైక్లింగ్ ఇండస్ట్రీస్ షేర్లు 5 శాతం అప్పర్ సర్క్యూట్ తాకి మార్కెట్లో సంచలనం సృష్టించాయి. ఈ క్రమంలో కంపెనీ షేర్లు ఇంట్రాడేలో అత్యధికంగా రూ.88.20 స్థాయికి చేరుకున్నాయి. ఎస్ఎమ్ఈ కేటగిరీలో అడుగుపెట్టిన ఐపీవో దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి నేడు విజయవంతంగా రూ.24.17 కోట్లను సమీకరించింది. ఇదే మార్గం.. కంపెనీ తన ఐపీవోను సాధారణ ఇన్వెస్టర్ల కోసం సెప్టెంబర్ 26 నుంచి సెప్టెంబర్ 30 వరకు అందుబాటులో ఉంచింది. ఈ క్రమంలో ఒక్కో షేరుకు ఇష్యూ ప్రైస్ బ్యాండ్ ధరను రూ.60 నుంచి రూ.64గా నిర్ణయించింది. అలాగే లాట్ పరిమాణాన్ని 2000 షేర్లుగా నిర్ణయించింది. దీంతో ఇన్వెస్టర్లు ఐపీవోలో పార్టిసిపేట్ చేసేందుకు లేదా బెట్టింగ్ వేసేందుకు కనీసం రూ.1.28 లక్షలు పెట్టుబడిగా పెట్టారు. ఇదే క్రమంలో కంపెనీ యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.6.85 కోట్లను సమీకరించింది. ఐపీవో మొత్తం 40.93 సార్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. రిటైల్ ఇన్వెస్టర్ల కోటా 32.43 రెట్, నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్స్ కేటగిరీలో 76.03 సార్లు, క్వాలిఫైడ్ ఇనిస్టిట్యూషనల్ బయ్యర్స్ కేటగిరీ 29.39 రెట్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. దివ్యధన్ రీసైక్లింగ్ ఇండస్ట్రీస్ కంపెనీ మే 2010లో ప్రారంభించబడింది. కంపెనీ రీసైకిల్ చేసిన పాలిస్టర్ స్టేపుల్ ఫైబర్, రీసైకిల్ పెల్లెట్‌లను తయారు చేస్తుంది. కంపెనీ రీసైకిల్ ఫైబర్, రీసైకిల్ పెల్లెట్లు అనే రెండు వ్యాపార వెర్టికల్స్ కలిగి ఉంది. కంపెనీ ప్రమోటర్లు ప్రతీక్ గుప్తా, వరుణ్ గుప్తా ఐపీవోకి ముందు 94.06 శాతం వాటాలను కలిగి ఉండగా ప్రస్తుతం అది 69.24 శాతానికి తగ్గించబడింది. ప్రస్తుతం కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.126.19 కోట్లుగా ఉంది. కంపెనీ కోక్, సోడా, నీరు, ఇతర పోస్ట్-కన్స్యూమర్ బాటిళ్లకు ఉపయోగించే.. బాటిళ్ల నుంచి రీసైకిల్ పాలిస్టర్ స్టేపుల్ ఫైబర్ అని పిలువబడే సింథటిక్ ఫైబర్‌ను ఉత్పత్తి చేస్తుంది.



ఒకే వేదిక.. 4 పెళ్లిళ్లు.. స్టార్ క్రికెటర్ వివాహంలో విచిత్రం

ఒక వేదికపై సహజంగా ఒకటే పెళ్లి జరుగుతుంది.. కొన్ని సందర్భాల్లో మహా అంటే రెండో వివాహం కూడా చేస్తుంటారు.. అక్కడే మూడో జంటకు పెళ్లి అంటే మాత్రం కాస్త విచిత్రమే.. ఒక వేదికపై సహజంగా ఒకటే పెళ్లి జరుగుతుంది.. కొన్ని సందర్భాల్లో మహా అంటే రెండో వివాహం కూడా చేస్తుంటారు.. అక్కడే మూడో జంటకు పెళ్లి అంటే మాత్రం కాస్త విచిత్రమే.. అయితే, ఇక్కడ నాలుగో జంటకూ పెళ్లి జరిగింది.. వినడానికి వింతగా ఉన్నా ఇది నిజం. మరింతగా చెప్పుకోవాలంటే అదో స్టార్ క్రికెటర్ ఇంట వివాహం.. జరిగింది మన దేశంలో కాదు.. విదేశంలో.

వార్న్ తర్వాత అతడే అద్భుతం ప్రపంచ క్రికెట్ లో దాదాపు అంతం అయింద నుకున్న లెగ్ స్పిన్ కు ప్రాణం పోశాడు ఆస్ట్రేలియా క్రికెటర్ షేన్ వార్న్. మరి అతడి రిటైర్మెంట్ తర్వాత ఎవరా? అని చూస్తుండగా దూసుకొచ్చాడు రషీద్ ఖాన్. అఫ్ఘానిస్థాన్ వంటి కల్లోలిత దేశం నుంచి.. నిత్యం బాంబుల మోత మోగే దేశం నుంచి ఇంతటి ప్రతిభావంతుడు దొరుకుతాడని ఎవరూ అనుకోలేదు. కేవలం 16-17 ఏళ్ల వయసుకే అంతర్జాతీయ క్రికెట్ లోకి వచ్చిన రషీద్.. ఇప్పటివరకు 5 టెస్టులు, 105 వన్డేలు, 93 టి20లు ఆడాడు. ఇక ప్రపంచ వ్యాప్త లీగ్ లకు అయితే లెక్కే లేదు. 20కి పైగా లీగ్ లలో అతడు ఆడుతున్నాడంటేనే అర్థం చేసుకోవచ్చు.

హైదరాబాద్ తో ప్రత్యేక అనుబంధం

అఫ్ఘాన్ క్రికెటర్ కు భారత్ ఎంతో చేసింది. ఇక రషీద్ ఖాన్ కు అయితే ఇంకా చాలా చేసింది. 17 ఏళ్ల రషీద్ ప్రతిభను గుర్తించిన ఐపీఎల్ జట్టు సన్ రైజర్స్ హైదరాబాద్ అతడిని దక్కించుకుంది. 2016 సీజన్ నుంచి 2021 వరకు హైదరాబాద్ ఆడిన రషీద్ తన ప్రతిభతో ఎన్నో మ్యాచ్ లను గెలిపించాడు. దీంతోనే అతడు హైదరాబాదీలకు దగ్గరయ్యాడు. కాగా, రెండు వారాల కిందటే 26వ ఏట అడుగుపెట్టిన రషీద్ ఇప్పుడు ఓ ఇంటి వాడయ్యాడు.

అతడితో పాటు సోదరులూ..

గురువారం రాత్రి జరిగిన రషీద్ ఖాన్ వివాహం ఫొటోలు వైరల్ గా మారాయి. అఫ్ఘానిస్థాన్ రాజధాని కాబూల్ లోని ఇంపీరియల్ కాంటినెంటల్ హోటల్ లో జరిగిన ఈ వేడుకలో అఫ్గాన్ స్టార్ క్రికెటర్లు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ ఫొటోలను క్రికెటర్లు సామాజిక మాధ్యమాల్లో పెట్టడంతో బాగా వైరల్ అయ్యాయి. కాగా, రషీద్ ఎవరిని పెళ్లి చేసుకున్నదీ తెలియరాలేదు. మరోవైపు రషీద్ తో పాటు అతడి ముగ్గురు సోదరులు అమీర్ ఖలీల్, జకియుల్లా, రజా ఖాన్ కూడా గురువారం రాత్రి ఒకేసారి వివాహం చేసుకోవడం గమనార్హం. సంప్రదాయ పష్తూన్ ఆచారాల ప్రకారం వీరు పెళ్లాడారు. మొన్నటివరకు భారత్ లో న్యూజిలాండ్ తో టెస్టు మ్యాచ్ కోసం పర్యటించిన.. నిన్నటివరకు దక్షిణాఫ్రికాతో సిరీస్ లో పాల్గొన్న రషీద్ ఖాన్.. ఇప్పుడు పెళ్లి కొడుకయ్యాడని తెలిసి అభిమానులందరూ ఆశ్చర్యపోయారు. తర్వాత ఆల్ ది బెస్ట్ చెబుతూ పోస్ట్ లు పెడుతున్నారు. రషీద్ ఐపీఎల్ లో ప్రస్తుతం గుజరాత్ టైటాన్స్ కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. సోదరుల సాయంతోనే.. రషీద్.. తన సోదరుల సాయంతోనే క్రికెట్ లో రాణించాడు. నిత్యం బాంబుల మోతతో దద్దరిల్లే అఫ్ఘానిస్థాన్ వంటి సంక్షుభిత దేశం నుంచి రషీద్ ఈ స్థాయికి చేరడం వెనుక అతడి సోదరుల ప్రోత్సాహం ఉంది. ఇప్పుడు వారంతా ఒకేసారి పెళ్లి కొడుకులు కావడం విశేషం.

వికెట్ల వెనుక రక్షకులు..వికెట్ల ముందు హిట్టర్లు..
ఐపీఎల్ లో డిమాండ్

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 18వ సీజన్ కు రంగం సిద్ధం అవుతోంది. ఇండి యన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 18వ సీజన్ కు రంగం సిద్ధం అవుతోంది. మూడు రోజుల కిందట రూల్స్ విడుదల చేసింది బీసీసీఐ. ఇందులో అనేక మార్పులు, విశేషాలు కనిపించాయి. ఈ ఏడాది మెగా వేలం నేపథ్యంలో కఠినమైన నిబంధనలను ప్రవేశపెట్టారు. ఆటగాళ్లకు మ్యాచ్ ఫీజు అదనపు ఆకర్షణ కానుంది. ఒకవేళ వేలంలో కొన్నాక అందుబాటులో లేకుంటే రెండేళ్ల బ్యాన్ విధింపు.. ఎంతమందిని రిటైన్ చేసుకోవాలి? ఇలా పలు అంశాలతో ఐపీఎల్ 18 అభిమానులను అలరించేందుకు సిద్ధ అవుతోంది. ఆరుగురిని అట్టిపెట్టుకుంటే.. వచ్చే సీజన్ కు ఆరుగురు ఆటగాళ్లను అట్టిపెట్టుకునేందుకు (రిటైన్) ఐపీఎల్ పాలకవర్గం ఆమోదం తెలిపింది. కానీ, ఇందులో ఒక రైట్ టు మ్యాచ్ (ఆర్‌టీఎం). రిటైన్ చేసుకున్నవారి కోసం రూ.75 కోట్లు ఖర్చుపెట్టాలి. 2022 తర్వాత ఇప్పుడు మెగా వేలం నిర్వహించనున్నారు. రెండేళ్ల కిందట ఒక్కో ఫ్రాంచైజీ నలుగురిని మాత్రమే రిటైన్ చేసుకునే వీలుండేది. అప్పుడే ప్రవేశపెట్టిన ఇంపాక్ట్ ప్లేయర్ రూల్ చర్చనీయాంశం అయింది. దీనిని వచ్చే సీజన్ లోనూ కొనసాగించనున్నారు. ఒకప్పుడు భారత్ లో వికెట్ కీపర్ అంటే కీపింగ్ కు మాత్రమే పరిమితం. కానీ, మహేంద్ర సింగ్ ధోనీ వచ్చాక ఆ అర్థాన్నే మార్చేశాడు. దీంతో వికెట్ కీపర్ అంటే ఇప్పుడు వికెట్ల వెనుక చురుగ్గా ఉండడమే కాదు.. వికెట్ల ముందు హిట్టింగ్ కూడా చేసేవారనే అభిప్రాయం స్థిరపడిపోయింది. ఈ క్రమంలో యువ కీపర్లకు మాంచి డిమాండ్ నెలకొంది. వచ్చేది మెగా వేలం కాబట్టి హిట్టింగ్ చేయగల కీపర్లకు మహర్దశ పట్టనుంది. చెన్నైకి ధోనీ ఎలాగూ ఉండగా.. ముంబై ఇండియన్స్ కు ఇషాన్ కిషన్ చాన్నాళ్లుగా ఆడుతున్నాడు. ధ్రువ్ జురెల్ ఈ మధ్య దూసుకొచ్చిన ధ్రువ తార.కాస్త వయసు ఎక్కువే అయినా జితేశ్ శర్మ మంచి హిట్టర్. గత సీజన్ లో పంజాబ్ కు మంచి ఇన్నింగ్స్ ఆడాడు. ధ్రువ్ రాజస్థాన్ రాయల్స్ వంటి మంచి జట్టులో ఉన్నాడు. ఎంత ధర పలుకుతారో? కిషన్ ను ముంబై అట్టిపెట్టుకుంటుంది. ఎందుకంటే వారికి మరో కీపర్ లేడు.

నేషనల్ క్రష్.. 2 నెలల బిరుదు మాత్రమే..:
ఒలింపిక్ డబుల్ మెడలిస్ట్

పారిస్ ఒలింపిక్స్ షూటింగ్ లో రెండు పతకాలు సాధించింది హరియాణాకు చెందిన మను బాకర్. అందానికి అందం.. ఆటకు ఆట.. అందుకేనేమో ఆమె ఒలంపిక్స్ లో ఒక మెడల్ కొట్టేసరికి ఫ్యాన్స్ పెరిగిపోయారు.. రెండో మెడల్ కూడా సాధించేసరికి చాలామంది లవర్స్ అయిపోయారు.. మాటా మంతీ సాగించడం ఆలస్యం.. సాటి ఒలింపియన్ తో ముడిపెట్టేశారు.. అదేమీ లేదని తేలినా.. ఆమె స్వదేశానికి చేరినా.. ఆమెపై కథనాలు, ఊహాగానాలు మాత్రం ఆగలేదు. మళ్లీ గురి ఎప్పుడో? పారిస్ ఒలింపిక్స్ షూటింగ్ లో రెండు పతకాలు సాధించింది హరియాణాకు చెందిన మను బాకర్. రికార్డుల్లోకి ఎక్కిన ఆమె అప్పటినుంచి దేశంలో షూటింగ్ కు బ్రాండ్ అంబాసిడర్ గా మారిపోయింది. ఇప్పటికీ ఆ క్రేజ్ ను మను ఆస్వాదిస్తోంది. అయితే, పారిస్ ఒలింపిక్స్ తర్వాత మను మళ్లీ షూటింగ్ లోకి దిగలేదు. ఆమె ఎక్కడకు వెళ్లినా ఇదే ప్రశ్న ఎదురయ్యేది. ప్రస్తుతం మను బాకర్ తనకు దొరికిన ఖాళీ సమయాన్ని ఆస్వాదిస్తోంది. ఇష్టమైన ఆహారం తింటూ నచ్చినట్లుగా గడుపుతోంది. షూటింగ్ వరల్డ్ కప్ ఫైనల్ పోటీలలోనూ పాల్గొనలేదు. ఈ నేపథ్యంలోనే మను మళ్లీ తుపాకీ పడుతుందా? అనే సందేహాలు వచ్చాయి.

పతకం గెలిచినా పాత జీవితమే.. ఒలింపిక్ పతకం గెలిచాక తన జీవితంలో వచ్చిన మార్పు ఏమిటని చాలామంది అడుగుతున్నారని మను తెలిపింది. అయితే.. అప్పటికి, ఇప్పటికి ఏమీ మారలేదని.. తను పాత మనునే అని స్పష్టం చేసింది. ఖాళీ సమయాన్ని ఎంజాయ్ చేస్తున్నట్లు పేర్కొంది. వచ్చే నెల నుంచి మళ్లీ షూటింగ్ ప్రాక్టీస్ మొదలుపెడతానని స్పష్టం చేసింది. నేను నేషనల్ క్రష్ నే కానీ.. మను బాకర్ షూటర్ గా ఎంతటి మేటి క్రీడాకారిణో అందరికీ తెలిసిందే. ఒలింపిక్స్ మెడల్ గెలిచాక ఆ క్రేజ్ మరింత పెరిగింది. దీంతోనే నేషనల్ క్రష్ గా పిలవడం మొదలుపెట్టారు. కానీ.. దీనిని కొట్టిపారేస్తోంది మను.

నేషనల్ క్రష్ అనేది ఒక దశ మాత్రమేనని పేర్కొంది. ప్రతి రెండు నెలలకు ఒకసారి ఈ బిరుదు మారుతుంటుందని తెలిపింది. ఎప్పటికప్పుడు కొత్త నేషనల్ క్రష్ వస్తుంటారని.. ఒలింపిక్ పతకాలు గెలిచాక కూడా తన జీవితంలో ఎలాంటి మార్పు రాలేదని చెప్పుకొచ్చింది. ఒలింపిక్స్ పతకాలు సాధించడంతో అందరూ తనవైపే చూస్తున్నారని, మరిన్ని పతకాలను ఆశిస్తున్నారని వివరించింది.

మళ్లీ 'బూమ్.. బూమ్..' ఈసారి 'టాప్' గేర్ లో..
2016 నుంచి భారత పేస్ బౌలింగ్ లో అత్యంత ప్రధాన ఆటగాడిగా నిలిచాడు జస్ ప్రీత్ బుమ్రా.

హెడింగ్ చూసి.. ఇదేదో మద్యం బ్రాండ్ తిరిగొస్తుందని అనుకోకండి.. విషయం అంతా క్రికెట్ కు సంబంధించినది.. ప్రపంచ క్రికెట్ లో భారత ఆటగాళ్ల ప్రతిభకు సంబంధించినది.. ఇటీవల ముగిసిన బంగ్లాదేశ్ టెస్టు సిరీస్ లో టీమ్ ఇండియా అద్భుత ప్రదర్శన చేసిన సంగతి తెలిసిందే. చెన్నై, కాన్పూర్ లో జరిగిన రెండు టెస్టుల్లోనూ మన జట్టు గెలిచేసింది. చెన్నై టెస్టును మూడు రోజుల్లో ముగించింది. కాన్పూర్ లో అయితే మరీ చెలరేగింది. వర్షం కారణంగా రెండున్నర రోజుల ఆట రద్దయినా టీమ్ ఇండియా దుమ్మరేపింది. బంగ్లాను పసి కూన కంటే దారుణంగా మార్చేసి ఘన విజయం సాధించింది. దీంతో ప్రపంచ టెస్టు చాంపియన్ షిప్ (డబ్ల్యూటీసీ) ఫైనల్ రేసులో బలంగా నిలిచింది. కాగా, భారత జట్టు ఈ నెల 16 నుంచి ప్రారంభమయ్యే మూడు టెస్టుల సిరీస్ లో న్యూజిలాండ్ ను ఎదుర్కోనున్న సంగతి తెలిసిందే. ఆపై ఆస్ట్రేలియాతో ఆస్ట్రేలియాలో ఐదు టెస్టుల సిరీస్ ఆడనుంది. అతడే కీలకం.. 2016 నుంచి భారత పేస్ బౌలింగ్ లో అత్యంత ప్రధాన ఆటగాడిగా నిలిచాడు జస్ ప్రీత్ బుమ్రా. మధ్యలో గాయం కారణంగా ఏడాదిపైగా జట్టుకు దూరమైన అతడు ప్రపంచ బౌలింగ్ ర్యాంకింగ్స్ లోనూ పడిపోయాడు. వన్డే ప్రపంచ కప్ నకు ముందు కోలుకుని వచ్చిన బుమ్రా మరింత ప్రమాదకరంగా మారాడు. టి20 ప్రపంచ కప్ లో సూపర్ గా రాణించాడు. తాజాగా బంగ్లాదేశ్ తో సిరీస్ లో రెండు టెస్టుల్లో 11 వికెట్లు పడగొట్టాడు. రెండో టెస్టులో రెండు ఇన్నింగ్స్ లోనూ మూడేసి వికెట్ల చొప్పున తీశాడు. అసలు పేస్ కు సహకరించని పిచ్ ల పైనా బుమ్రా ప్రతాపం చూపుతుంటాడు. ఈ క్రమంలోనే వచ్చే ఆస్ట్రేలియా సిరీస్ లో బుమ్రా అత్యంత కీలకం కానున్నాడు. కాగా, బుమ్రా తాజాగా 870 రేటింగ్ పాయింట్లతో ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్ లో మళ్లీ అగ్రస్థానానికి వచ్చాడు. ఆశ్చర్యకరంగా అతడు భారత ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ (869)ను వెనక్కునెట్టి నంబర్ వన్ గా నిలిచాడు. బంగ్లా టెస్టు సిరీస్ లో వీరిద్దరూ చెరో 11 వికెట్ల పడగొట్టారు. అశ్విన్ ఒక సెంచరీ కూడా చేయడంతో అతడికే మ్యాన్ ఆఫ్ ద సిరీస్ దక్కింది. ఇద్దరిలో బుమ్రానే పొదుపుగా బౌలింగ్ చేశాడు. కాగా, ఆస్ట్రేలియా పేసర్లు హేజిల్‌వుడ్, కెప్టెన్ పాట్ కమిన్స్, దక్షిణాఫ్రికా స్పీడ్ స్టర్ రబాడ మూడు, నాలుగు, ఐదు స్థానాల్లో ఉన్నారు. టీమ్ ఇండియా ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా ఆరో స్థానంలో కొనసాగుతున్నాడు. ఈ ఏడాది బుమ్రాదే.. ఫిబ్రవరిలో ఇంగ్లాండ్ తో టెస్టు సిరీస్ జరుగుతున్న సమయంలోనూ జస్ప్రీత్ బుమ్రా టాప్ లో నిలిచాడు. అప్పుడూ అశ్విన్ నే వెనక్కునెట్టాడు. టెస్టుల్లో టాప్ ర్యాంక్ సాధించిన భారత పేసర్ గా రికార్డు సృష్టించాడు. కాగా, 2024లో టెస్టుల్లో అత్యధిక తీసిన బౌలర్ బ్రుమానే. మొత్తం 7 మ్యాచ్ లు ఆడి 38 వికెట్లు పడగొట్టాడు. శ్రీలంక స్పిన్నర్ ప్రభాత్ జయసూర్య 7 మ్యాచ్ లలో 38 వికెట్లు తీసినా.. యావరేజ్ లో బుమ్రాదే పైచేయి. తాజాగా ఐసీసీ ప్రకటించిన బ్యాటింగ్ ర్యాంకింగ్స్ లో టీమ్ ఇండియా యువ ఓపెనర్ యశస్వి జైశ్వాల్ రెండు స్థానాలు దూసుకెళ్లి మూడో స్థానానికి చేరాడు. బంగ్లా సిరీస్ లో మూడు అర్ధ సెంచరీలు సాధించడంతో అతడి ర్యాంక్ మెరుగైంది. సీనియర్ బ్యాటర్ విరాట్ కోహ్లీ 6 స్థానాలు ఎగబాకి ఆరో స్థానంలో నిలిచాడు. వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ మూడు స్థానాలు పడిపోయి 9వ స్థానానికి పరిమితమయ్యాడు. కెప్టెన్ రోహిత్ శర్మకు టాప్-10లో చోటు దక్కలేదు. 10వ ర్యాంక్ నుంచి 15వ ర్యాంక్ కు చేరాడు. బ్యాటర్ల జాబితాలో ఇంగ్లండ్ స్టార్ జో రూట్, న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ కేన్ విలియమ్సన్ వరుసగా మొదటి, రెండు స్థానాల్లో ఉన్నారు.

పాకిస్తాన్‌తో తొలి టెస్టు.. బెన్ స్టోక్స్ దూరం!

పాకిస్తాన్‌తో తొలి టెస్టుకు ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ దూరం కానున్నట్లు తెలుస్తోంది. ఈ ఆల్ రౌండర్ ఇంకా మ్యాచ్ ఫిట్‌నెస్ సాధించలేదని సమాచారం. దీంతో ఒలీ పోప్ మరోసారి స్టోక్స్ స్థానంలో జట్టును ముందుకు నడిపించనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. కాగా ది హండ్రెడ్ లీగ్ 2024 సందర్భంగా బెన్ స్టోక్స్ గాయపడిన విషయం తెలిసిందే. నార్తర్న్ సూపర్‌చార్జెర్స్‌కు ప్రాతినిధ్యం వహించిన అతడు తొడకండరాల నొప్పితో జట్టుకు దూరమయ్యాడు. దీంతో స్వదేశంలో శ్రీలంకతో జరిగిన టెస్టు సిరీస్ కూడా ఆడలేకపోయాడు. ఈ క్రమంలో ఒలీ పోప్ సారథ్య బాధ్యతలు చేపట్టగా.. ఇంగ్లండ్ శ్రీలంకపై మూడు టెస్టుల సిరీస్‌ను 2-1తో కైవసం చేసుకుంది. అయితే, కెప్టెన్సీ పోప్ వ్యక్తిగత ప్రదర్శనపై ప్రభావం చూపగా.. అతడు విమర్శల పాలయ్యాడు. ఇదిలా ఉంటే.. ఇంగ్లండ్ జట్టు అక్టోబరు 7 నుంచి పాకిస్తాన్‌తో మూడు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ మొదలుపెట్టనుంది.

ముల్తాన్ వేదికగా ఇరుజట్ల మధ్య తొలి టెస్టు

ఇందుకోసం ఇప్పటికే అక్కడికి చేరుకుంది. ముల్తాన్ వేదికగా ఇరుజట్ల మధ్య తొలి టెస్టు జరుగనుంది. ఈ నేపథ్యంలో ఇంగ్లండ్ ఓపెనర్ జాక్ క్రాలే మాట్లాడుతూ.. స్టోక్స్ గాయం గురించి అప్‌డేట్ ఇచ్చాడు. "ఇంకో రెండు మూడు వైద్య పరీక్షల తర్వాత అతడు మ్యాచ్ ఫిట్‌నెస్ సాధించాడో లేదో తెలుస్తుంది. పూర్తిగా కోలుకున్నాడనే అనుకుంటున్నాం. రిస్క్ తీసుకోవడం అనవసరం మ్యాచ్ ఆడేందుకు తను సిద్ధంగా ఉన్నాడు. అయితే, రిస్క్ తీసుకోవడం అనవసరం. మా జట్టు పటిష్టంగా ఉంది. ఎన్నో ఆప్షన్లు అందుబాటులో ఉన్నాయి. ఆల్‌రౌండర్లుగా రాణించగల సమర్థులు ఉన్నారు. అందుకే.. అతడిపై మేనేజ్‌మెంట్ ఒత్తిడి పెట్టదలచుకోలేదు" అని జాక్ క్రాలే మీడియాతో పేర్కొన్నాడు. కాగా క్రాలే సైతం చేతి వేలికి గాయంతో బాధపడుతున్నాడు. ఈ కారణంగా అతడు శ్రీలంకతో టెస్టులు మిస్సయ్యాడు. అతడి స్థానంలో డాన్ లారెన్స్ ఓపెనింగ్ చేశాడు.

పాక్‌తో టెస్టులకు ఇంగ్లండ్ జట్టు బెన్ స్టోక్స్, గస్ అట్కిన్సన్, హ్యారీ బ్రూక్, బ్రైడన్ కార్సే, జోర్డాన్ కాక్స్, జాక్ క్రాలే, బెన్ డకెట్, జోష్ హల్, జాక్ లీచ్, ఓలీ పోప్, మాథ్యూ పాట్స్, రెహాన్ అహ్మద్, జో రూట్, షోయబ్ బషీర్, జేమీ స్మిత్, ఓలీ స్టోన్, క్రిస్ వోక్స్.

ఈసారి టీ20 వరల్డ్‌కప్ భారత్‌దే..
ఆ ఇద్దరే కీలకం: శ్రీశాంత్

మహిళల టీ20 వరల్డ్‌కప్-2024లో భారత జట్టు తొలి మ్యాచ్‌కు సిద్ధమైంది. శుక్రవారం దుబాయ్ వేదికగా న్యూజిలాండ్ మహిళలతో భారత్ తలపడనుంది. ఈ మ్యాచ్‌లో ఎలాగైనా గెలిచి టోర్నీలో శుభారంభం చేయాలని ఉమెన్ ఇన్ బ్లూ ఉవ్విళ్లూరుతోంది. ఈ నేపథ్యంలో హర్మన్ సేనను ఉద్దేశించి భారత మాజీ పేసర్ శ్రీశాంత్ కీలక వ్యాఖ్యలు చేశాడు. తొలి టీ20 వరల్డ్‌కప్ టైటిల్‌ను కైవసం చేసేకునేందుకు భారత్‌కు అన్ని విధాలుగా అర్హత ఉందని శ్రీశాంత్ అభిప్రాయపడ్డాడు. వరల్డ్‌కప్‌నకు ఎంపిక చేసిన భారత జట్టు అద్భుతంగా ఉంది. టీమ్‌తో పాటు భారత్‌కు గొప్ప కోచింగ్ స్టాఫ్ ఉంది. ముఖ్యంగా హెడ్‌కోచ్ అమోల్ భాయ్ (ముజుందార్) కోసం ఎంత చెప్పకున్న తక్కవే. అతడొక అద్భుతమైన కోచ్. ఈ సారి అతడి నేతృ?త్వంలో భారత్ విశ్వవిజేతగా నిలుస్తుందని అనుకుంటున్నా. కోచ్‌తో పాటు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ కూడా చాలా ఆత్మవిశ్వాసంతో ఉంది. ఈ టోర్నీ ఆరంభానికి ముందు ప్రెస్ కాన్ఫరెన్స్‌ను నేను చూశాను. తమ జట్టు 100 శాతం ఎఫెక్ట్ పెట్టి ఆడితే ఏ జట్టునైనా ఓడించగలదని ఆమె చెప్పుకొచ్చింది అంటూ శ్రీశాంత్ పేర్కొన్నాడు.

ఆ ఇద్దరే కీలకం.. ఈ టోర్నీలో భారత్‌కు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, స్మృతి మంధానలు ఎక్స్ ఫ్యాక్టర్స్(కీలక ఆటగాళ్లగా) మారనున్నారు. హర్మన్ గత కొంత కాలంగా అద్భుతమైన ఫామ్‌లో ఉంది. ఆమె 2017 వన్డే వరల్డ్‌కప్‌లో ఆడిన ఇన్నింగ్స్ మళ్లీ ఈసారి చూడబోతున్నామని నేను అనుకుంటున్నాను. ఆమె ఈ సారి ఏదో మ్యాజిక్‌తో ముం దుకు వస్తుందని నమ్మకం నాకు ఉంది. మరోవైపు స్మృతి మంధాన కూడా సత్తాచాట నుంది. అదేవిధంగా జెమీమా రోడ్రిగ్స్ కూడా అద్భుతమైన ప్లేయర్. వీరుముగ్గరు తమ స్థాయికి తగ్గ ప్రదర్శన చేస్తే భారత్‌కు తిరిగుండదు అని శ్రీశాత్ చెప్పుకొచ్చాడు.

సినీ వాయిస్ CINEMA

ఫూల్ సైడ్ నటాషా ఒంపుల్ సొంపుల్

ఫూల్ సైడ్ పార్టీల్లో చెలరేగిపోవడం నటాషా స్టాంకోవిక్ కి కొత్తేమీ కాదు. హార్థిక్ పాండ్యాతో ప్రేమాయణానికి ముందు ఈ బ్యూటీ హిందీ చిత్రసీమ, బుల్లితెర అనుబంధంతో అప్పట్లోనే రెచ్చిపోయేది. ఇక పెళ్లి తర్వాత నటాషా స్టాంకోవిక్ కొంత ప్రయివేట్ లైఫ్ ని స్థబ్దుగా గడిపేసింది కానీ, ఇప్పుడు మరోసారి తిరిగి చెలరేగిపోతోందని తాజాగా విడుదలైన సోషల్ మీడియా ఫోటోలు వీడియోలు చెబుతున్నాయి. తాజాగా ఫూల్ సైడ్ ట్రీట్ కి సంబంధించిన ఫోటోలు, వీడియోలు అంతర్జాలంలో వైరల్ గా మారుతున్నాయి. హార్థిక్ పాండ్యా నుంచి విడిపోయిన తర్వాత నటాషా పూర్తిగా క్రైసిస్ లో పడిందన్న వాదనకు ఇది చెక్ పెడుతోంది. నటాషా ఫుల్ స్వింగ్ లో ఉంది. పూర్తిగా చిల్లింగ్ గా కనిపించింది. ఒంటరిగా ఉన్నా కానీ, తన ప్రయివేట్ లైఫ్ ని నచ్చినట్టు ఎంజాయ్ చేస్తోంది. ప్రస్తుతం నటాషా ఫూల్ సైడ్ ట్రీట్ కి సంబంధించిన ప్రత్యేక ఫోటోలను యువ తరం అంతర్జాలంలో వైరల్ గా మారుతున్నాయి. నటాషా ఒంపు సొంపుల విందు కళ్ల ముందు సాక్ష్యాత్కరించగా, దీనిపై అభిమానుల నుంచి ఘాటైన కామెంట్లు వచ్చి పడుతున్నాయ్.

అతిలోక సుందరిలా నటించడం అసాధ్యం!

రకుల్ ప్రీత్ సింగ్ కెరీర్ బాలీవుడ్ లో దేదీప్యమానంగా సాగిపోతున్న సంగతి తెలిసిందే.

రకుల్ ప్రీత్ సింగ్ కెరీర్ బాలీవుడ్ లో దేదీప్యమానంగా సాగిపోతున్న సంగతి తెలిసిందే. సౌత్ నుంచి నార్త్ కి వెళ్లిన నాటి నుంచి ఏదో సినిమాతో బిజీగానే ఉంది. ప్రేమించి నిర్మాత జాకీ భగ్నాని వివాహం చేసుకుంది. అతడిప్పుడు కొన్ని ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా రకుల్ భర్తకు సహకారంగా నిలుస్తుంది. తాను చేయాల్సిందల్లా వెనుకుండి చేస్తుంది. జాకీ భగ్నానీ నిర్మించిన సినిమాలు వరుసగా వైఫల్యం చెందడంతోనే ఈపరిస్థితి తలెత్తిందన్నది తెలిసిందే. అయినా రకుల్ వెన్నెంటే ఉండి ధైర్యాన్ని అందిస్తూ ముందుకు సాగుతుంది. ఓ వైపు నటిగా కొనసాగుతూనే మరోవైపు ఇల్లాలుగా ఇంటిని చక్కదిద్దుతుంది. ఆ సంగతి పక్కనబెడితే రకుల్ కి తెలుగు సినిమాలో ఆమధ్య ఓ గొప్ప అవకాశం వచ్చిన సంగతి తెలిసిదే. లెజెండరీ నటులు ఎన్టీఆర్ బయోపిక్ లో భాగంగా శ్రీదేవి పాత్రలో నటించే అవకాశం రకుల్ నే విరించింది. ఎంతో మంది సీనియర్ నటీమ ణులున్నా? వాళ్లందర్నీ కాదని దర్శకుడు క్రిష్ రకుల్ ఏరికోరి తీసుకున్నారు. రకుల్ ఫేస్ కూడా కాస్త శ్రీదేవి రూపానికి దగ్గరగా ఉంటుంది అన్న కారణంగా ఆ ఛాన్స్ వరించింది. దర్శకుడు పెట్టుకున్న నమ్మకాన్ని రకుల్ నిలబెట్టిం దనుకోండి. తాజాగా శ్రీదేవి పాత్ర గురించి తన మనసులో ఏమనుకుంటుందో రివీల్ చేసింది. నా కెరీర్ లో మర్చిపోలేని అద్భుతమైన క్షణాల్లో ఇది ఒకటి. ఇందులో శ్రీదేవి పాత్రలో నటింటచడం అదృష్టంగా భావిస్తున్నా. ఇది నాకు ఓ గొప్ప గౌరవం. నాకు తెలిసి ఆమెలాంటి వారు ఎవరూ ఉండరు. తనలా నటించడం కూడా అసాధ్యం అన్నది నా అభిప్రాయం. ఆమె పాత్ర ఓ గొప్ప అనభూతినిచ్చింది. శ్రీదేవి అన్ని భాషల్లోనూ నటించారు. అలా నటించడం చిన్న విషయం కాదు. మూడు షిఫ్టులు పనిచేసిన నటి. ఆమె అంటేనాకెంతో అభిమానం అన్నారు.

'శ్వాగ్' మూవీ రివ్యూ

నటీనటులు: శ్రీ విష్ణు-రీతూ వర్మ-మీరా జాస్మిన్-దక్ష నగార్కర్-వడివుక్కరసి-గోపరాజు రమణ-సునీల్-రవిబాబు-గెటప్ శీను-పృథ్వీ-శరణ్య ప్రదీప్ తదితరులు **సంగీతం:** వివేక్ సాగర్ **ఛాయాగ్రహణం:** వేదరామన్ శంకరన్ నిర్మాత: టి.జి.విశ్వప్రసాద్ రచన-దర్శకత్వం: హాసిత్ గోలి వైవిధ్యమైన సినిమాలతో హీరోగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న నటుడు శ్రీ విష్ణు. అతడి నుంచి వచ్చిన కొత్త చిత్రం.. శ్వాగ్. ఇంతకుముందు శ్రీ విష్ణుతో 'రాజ రాజ చోర' లాంటి సక్సెస్ ఫుల్ మూవీని అందించిన హాసిత్ గోలి ఈ చిత్రాన్ని రూపొందించడంతో దీనిపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి. క్రేజీ టీజర్.. ట్రైలర్లతో ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించిన 'శ్వాగ్' ఈ రోజే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. దీని విశేషాలేంటో చూద్దాం పదండి. కథ: ఘన చరిత్ర ఉన్న శ్వాగణిక వంశానికి చెందిన భారీ నిధిని వారి వారసులకు అందించాలని మరో వంశానికి చెందిన ప్రతినిధులు ఎదురు చూస్తుంటారు. కానీ శ్వాగణిక వంశ వారసులెవరన్నదే అంతుబట్టకుండా ఉంటుంది. ఈ స్థితిలో ఎస్ఐగా పని చేసే భవబూతి (శ్రీ విష్ణు).. అనుభూతి (రీతూ వర్మ) వేర్వేరుగా తామే శ్వాగణిక వంశ వారసులమని వస్తారు. తర్వాత వీరికి సింగ (శ్రీ విష్ణు) కూడా తోడవుతాడు. వారిలో ఎవరు నిజమైన వారసులనే విషయం తేల్చడానికి కొన్ని పరీక్షలు చేస్తారు. ఈ క్రమంలో అనేక మలుపులు చోటు చేసుకుంటాయి. ఆ మలుపులేంటి.. ఇంతకీ శ్వాగణిక వంశ చరిత్ర ఏంటి.. ఇంతకీ ఈ వంశానికి నిజమైన వారసులెవరు.. ఈ నిధి ఎవరికి దక్కింది.. ఈ ప్రశ్నలన్నింటికీ తెర మీదే సమాధానం తెలుసుకోవాలి.

కథనం-విశ్లేషణ: శ్వాగ్.. ఈ పేరుతో ఓ సినిమా తెరకెక్కడమే చిత్రం. దానికి 'శ్వాగణిక వంశానికి స్వాగతం' అంటూ పెట్టిన క్యాప్షన్ ఇంకా చిత్రంగా అనిపించింది. శ్వాగ్ అంటూ ట్రెండీగా అనిపించే టైటిల్ పెట్టి.. రాజులు రాజ్యాలు వంశాలు అంటూ పాత విషయాలతో కథ నడిపించడమేంటా అనే ఆశ్చర్యం ప్రేక్షకుల్లో కలిగింది. కథేంటో అర్థం కాకపోయినా క్రేజీగా అనిపించిన టీజర్.. ట్రైలర్ 'శ్వాగ్' వ్యవహారమేంటో చూడా లన్న కుతూహలం ఏర్పడింది. హాసిత్ గోలి ప్రేక్షకులు ఊహించలేని మలుపులున్న ఒక క్రేజీ కథతో విన్యాసం చేయాలని ప్రయత్నించాడు. కానీ ఐడియా ఎంత క్రేజీగా ఉన్నా.. దాన్ని అర్థమయ్యేలా.. ఆసక్తి రేకెత్తించేలా నరేట్ చేయడంలోనే సినిమా సక్సెస్ ఆధారపడి ఉంది. ఐతే ప్రేక్షకులకు కొత్తగా ఏదో ఇవ్వాలనే హాసిత్ ప్రయత్నం మెచ్చదగిందే అయినా.. ప్రేక్షకకుల ఆసక్తిని నిలిపి ఉంచలేని కథనం.. సన్నివేశాల్లో గందరగోళం వల్ల 'శ్వాగ్' అంచనాలను అందుకోలేకపోయింది. అలా అని ఇది తీసిపడేయద్ద సినిమా అయితే కాదు. రొటీన్ కు భిన్నమైన సినిమా చూడాలనుకునేవారిని ఇది ఎంగేజ్ చేస్తుంది. 'శ్వాగ్' ప్రోమోలు చూస్తే ఇది ఆడ-మగ తేడాల గురించి చర్చిస్తూ.. ఇద్దరి మధ్య ఆధిపత్య పోరు నేపథ్యంలో నడిచే కథలా అనిపిస్తుంది. దాని మీద కొంత కథ నడిచినా.. అంతకుమించిన విషయం ఇందులో ఒకటి ఉంది. ఆడ.. మగ కాని వ్యక్తులు కుటుంబం నుంచి సమాజం వరకు ఎదుర్కొనే ఇబ్బందులు.. వివక్ష గురించి ఇందులో చాలా హృద్యంగా చెప్పే ప్రయత్నం చేశాడు హాసిత్ గోలి. సమాజంలో ఆడవాళ్ల కంటే వీళ్లు ఎదుర్కొనే వివక్ష పెద్దదని.. ఇది ఇంటి నుంచే మొదలవుతుందని.. ఏ రకమైన లింగ వివక్షా సమర్థనీయం కాదని చెప్పడం ఈ కథ ఉద్దేశం. ఐతే మన మెదళ్లలో ఏళ్ల నుంచి నాటుకుపోయిన అభిప్రాయాల కారణంగా ఇలాంటి విషయాలు తెర మీద చర్చిస్తే కొంత ఇబ్బందిగా అనిపించడం సహజం. 'శ్వాగ్'ను ఒక క్రేజీ ఎంటర్టైనర్ గా భావించి థియేటర్లకు వెళ్లే ప్రేక్షకులకు ఈ అంశం షాక్ ఇస్తుంది. హాసిత్ గోలి ఒక నిబద్ధతతో ఈ టాపిక్ ను డీల్ చేశాడని అర్థమవుతుంది.

కానీ వినోదాన్ని ఆశించే ప్రేక్షకులకు మెలో డ్రమటిక్ మూవీని చూపించడం రుచించకపోవచ్చు. కానీ కాస్త మనసు పెట్టి చూస్తే ఆ అంశం హృద్యంగా అనిపిస్తుంది. ఈ అంశాన్ని ప్రేక్షకులందరూ ఒకేలా తీసుకోకపోవచ్చు. అదే సమస్య. 400 ఏళ్ల కిందటి నేపథ్యంతో మొదలుపెట్టి ఇప్పటి కాలం వరకు వివిధ దశల్లో 'శ్వాగ్' కథను నడిపించాడు దర్శకుడు. శ్వాగణిక అనే వంశానికి చెందిన భారీ నిధిని ఎవరు చేసుకుంటారనే నేపథ్యంలో ఈ కథను మొదలుపెట్టిన తీరు ఆసక్తి రేకెత్తిస్తుంది. భవభూతి.. అనుభూతి.. సింగ.. ఈ ముగ్గురి పాత్రలకు సంబంధించిన బ్యాక్ స్టోరీలతో ప్రథమార్థం సాగుతుంది. ఇందులో భవభూతి కథ ఆసక్తి రేకెత్తిస్తుంది. తన భార్యగా చేసిన మీరా జాస్మిన్ నటన.. తన పాత్ర సినిమాకు పెద్ద బలం. ఆ ఎపిసోడ్ వరకు ఆసక్తికరంగా డీల్ చేసిన హాసిత్.. అనుభూతి.. సింగ్ పాత్రల విషయంలో మాత్రం నిరాశపరిచాడు.

నరేషన్లో కన్ఫ్యూజన్ ప్రేక్షకులకు కొంత చికాకు పెడుతుంది. ఐతే పడుతూ లేస్తూ సాగే 'శ్వాగ్' ప్రథమార్థం విరామ సమయానికి మంచి మలుపు తీసుకుంటుంది. ఆడ వేషంలో శ్రీవిష్ణు పాత్ర ప్రవేశంతో సినిమా ఆసక్తికరంగా మారుతుంది. ఇంటర్వెల్ క్రేజీగా అనిపిస్తుంది. ఇక ద్వితీయార్థంలో ఒకప్పుడున్న మాతృస్వామ్య వ్యవస్థ గిట్టని ఓ రాజు.. దాన్ని మార్చి పితృస్వామ్య వ్యవస్థను ఎలా నెలకొల్పాడు అన్నది కొంచెం క్రేజీగా చూపించాడు హాసిత్ ఇందులో. ఐతే రాజుల కాలం నాటి ఆ ఎపిసోడ్ ఫన్నీగా అనిపిస్తుంది తప్ప కథకు అవసరమైన బలాన్ని తీసుకు రాలేకపోయింది. ఇక శ్రీ విష్ణునే పోషించిన హిజ్రా పాత్ర మీదే ద్వితీయార్థంలో చాలా వరకు కథ నడుస్తుంది. అది పూర్తిగా ఎమోషనల్ టచ్ తో సాగడం వల్ల ద్వితీయార్థం ప్రేక్షకులకు భారంగా అనిపిస్తుంది. రాను రాను కథలో వేగం మరీ నెమ్మదించడంతో ప్రేక్షకులు బోర్ ఫీలవుతారు. కానీ తర్వాత ఏం జరుగుతుంది.. ఈ కథ ఎలా ముగుస్తుంది అనే ఆసక్తి ప్రేక్షకులను చివరి వరకు కూర్చునేలా చేస్తుంది. పతాక సన్నివేశాలు బాగున్నాయి. అక్కడ మంచి డైలాగులు పడ్డాయి. చివరగా ఇచ్చిన సందేశం గొప్పగా అనిపిస్తుంది. ఈ కథను ఇంకా వినోదాత్మకంగా.. గందరగోళం తగ్గించి చెప్పాల్సిందనిపిస్తుంది. భిన్న పాత్రల్లో శ్రీ విష్ణు పెర్ఫామెన్స్ అదిరిపోయినా.. కథ కొత్తగా అనిపించినా.. ఇచ్చిన సందేశం బాగున్నా.. ఏదో మిస్ అయిన ఫీలింగ్ కలుగుతుంది 'శ్వాగ్'లో. నటీనటులు: శ్రీ విష్ణుకు ఇది కెరీర్లో ఎప్పటికీ గుర్తుండిపోయే సినిమా. ఐదు భిన్నమైన పాత్రలు.. వాటిలో మరెన్నో వేషాలతో అతను ప్రేక్షకులను విస్మయానికి గురి చేస్తాడు. ఏ పాత్రకు ఆ పాత్ర వేరుగా అనిపించేలా అతను పెర్ఫామ్ చేసిన తీరు అసామాన్యం. ముఖ్యంగా హిజ్రా పాత్రలో విష్ణు అప్పీయరెన్స్.. తన నటన గురించి ఎంత చెప్పినా తక్కువే. ఇలాంటి పాత్రను ఇంత కన్విన్సింగ్ గా చేయడం చిన్న విషయం కాదు. మిగతా పాత్రల్లోనూ తను రాణించాడు. ఆయా పాత్రలకు తగ్గట్లుగా మేకప్.. హావభావాల విషయంలో అతనెంత కష్టపడి ఉంటాడో అర్థం చేసుకోవచ్చు. ఇలాంటి భిన్నమైన కథకు ఓకే చెప్పడం కూడా అభినందనీయం. మీరా జాస్మిన్ రెండో ఇన్నింగ్స్ లో బెస్ట్ రోల్ చేసింది. ఆమె చూడ్డానికి చక్కగా అనిపించడమే కాక.. చక్కగా నటించి మెప్పించింది.

రీతూ వర్మ పాత్ర అనుకున్నంత స్థాయిలో లేదు. మహారాణిగా కాసేపు ఓకే అనిపించినా.. అక్కడ తన పరిధి తగ్గిపోయింది. మోడర్న్ అమ్మాయిగా తన పాత్ర.. నటనలో ఏమంత్ర ప్రత్యేకత కనిపించదు. దక్ష నగార్కర్ క్యారెక్టర్ నామమాత్రం. వడి వుక్కరసి.. గోపరాజు రమణ సహాయ పాత్రల్లో ఆకట్టుకున్నారు. సునీల్ జస్ట్ ఓకే అనిపించాడు. రవిబాబు.. గెటప్ శీను బాగానే చేశారు. మిగతా నటీనటులు మామూలే. సాంకేతిక వర్గం: నవతరం దర్శకులు రూపొందించే ఇలాంటి వైవిధ్యమైన చిత్రాలకు వివేక్ సాగర్ ఆస్థాన సంగీత దర్శకుడు అయిపోయాడు. అతను ఎప్పట్లాగే నేపథ్య సంగీతంతో ఆకట్టుకున్నాడు.

ఆద్యంతం మంచి జోష్ తో నడుస్తుంది సంగీతం. ఐతే పాటలు ఇంకా మెరుగ్గా ఉండాల్సింది. శ్రీ విష్ణు-మీరా జాస్మిన్ మధ్య వచ్చే మెలోడీ కొంచెం ప్రత్యేకంగా అనిపిస్తుంది. మిగతా పాటలు సాధారణం. వేదరామన్ శంకరన్ ఛాయాగ్రహణం బాగుంది. నిర్మాణ విలువలు సినిమాకు పెద్ద ప్లస్. ఇలాంటి కథను నమ్మి రాజీ లేకుండా నిర్మించడం అభినందనీయం.

హీరో-దర్శకుడు కాంబినేషన్ చూసి ఇది చిన్న సినిమా అనుకుంటాం కానీ.. ఆ ఫీలింగ్ రాకుండా రిచ్ గా తీశారు. ఇక రైటర్ కమ్ డైరెక్టర్ హాసిత్ గోలి స్క్రిప్టు విషయంలో ఎంతో కసరత్తు చేసిన విషయం అర్థమవుతుంది. ప్రేక్షకుల అంచనాలకు అందని విధంగా కథను నడిపించాలనే అతడి తపన ప్రశంసనీయం. కానీ ఎంత కొత్తగా ప్రయత్నించినా.. అది కన్విన్సింగ్ గా ఉండడం కీలకం. 'శ్వాగ్' ఆ విషయంలోనే తడబడింది. విడివిడిగా కొన్ని ఎపిసోడ్ల వరకు ఓకే అనిపించినా.. ఓవరాల్ గా 'శ్వాగ్'తో హాసిత్ అంచనాలను అందు కోలేకపోయాడు. చివరగా: శ్వాగ్.. క్రేజీ కథలో సోసో కథనం రేటింగ్-2.5/5

హీరోయిన్‌తో స్టార్ హీరో నిశ్చితార్థం గమ్మత్తు!

ఓవైపు భార్యతో విడాకుల బ్యాటిల్ నడిపిస్తున్నాడు జయం రవి. తన అనుమతి లేకుండా విడాకులు ఇవ్వలేడని అతడి భార్య ఆర్తి అంటున్నారు

ఓవైపు భార్యతో విడాకుల బ్యాటిల్ నడిపిస్తున్నాడు జయం రవి. తన అనుమతి లేకుండా విడాకులు ఇవ్వలేడని అతడి భార్య ఆర్తి అంటున్నారు. ఈ విడాకుల వివాదంలో ప్రముఖ గాయని కంవైద్యురాలి పాత్ర గురించి చాలా చర్చ సాగుతోంది. అయితే ఇలాంటి సమయంలో ఊహించని ట్విస్టు. జయం రవి ప్రముఖ హీరోయిన్ ప్రియాంక మోహనన్ తో నిశ్చితార్థం చేసుకున్నారు. అందుకు సంబంధించిన ఫోటో ఒకటి అంతర్జలంలో వైరల్ గా మారింది. అయితే ఇందులో నిజం ఎంత? అన్నది ఆరా తీస్తే.... ప్రస్తుతం తన భార్య ఆర్తి నుండి విడాకులు తీసుకునే ప్రక్రియలో ఉన్న జయం రవి తన తదుపరి చిత్రం బ్రదర్ విడుదల ప్రచారానికి సిద్ధమవుతున్నాడు. ఈ చిత్రంలో జయం రవి, ప్రియాంక మోహన్ జంటగా నటిస్తున్నారు. ఈ పెళ్లి ఫోటో ఆ సినిమాలోనిదేనని తెలిసింది. భార్య ఆర్తితో ఫ్రాంక్ ఫోటో అని దీనిని అనుకోవాలి. ఆ ఫోటోలో జయం రవి, ప్రియాంక నిశ్చితార్థం పూర్తి చేసుకుని పెళ్లి కోసం సిద్ధంగా ఉన్న జంటలా కనిపించారు. ఈ ఫోటో X లో విస్తృతంగా షేర్ అయింది. ఇది అభిమానులను గందరగోళానికి గురిచేసింది. బ్రదర్ రొ మాంటిక్ కామెడీ మూవీ. దీనికి ఎం రాజేష్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రాన్ని ఆగస్టు 2022లో ప్రకటించారు. దీపావళి సందర్భంగా అక్టోబర్ 31న విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నారు. అభిమానులు సినిమా చూడటానికి ఆసక్తిగా ఉండగా జయం రవి వ్యక్తిగత జీవితం ఇప్పుడు కొద్ది రోజులుగా చర్చనీయాంశమైంది. గత నెలలో జయం రవి తన భార్య ఆర్తి నుండి విడిపోతున్నట్లు ప్రకటించిన తర్వాత అభిమానులకు షాక్ ఇచ్చారు. ఈ నిర్ణయం వెనుక గల కారణాలను ఆయన వెలడించలేదు. ఆర్తి తన సమ్మతి లేకుండా విడాకులు ప్రకటించారని సోషల్ మీడియాలో తెలిపారు. విడిపోయినట్లు వార్తలు, సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్నానని ఆమె తెలిపింది. విడిపోతున్నట్టు జయం తనకు తెలియజేయలేదని ఆమె వెల్లడించారు. జయం రవి- ఆర్తి జంట 2009 లో వివాహం చేసుకున్నారు. వారికి ఇద్దరు కుమారులు ఉన్నారు. బ్రేకప్ ప్రకటన తర్వాత గాయని -ఆధ్యాత్మిక వైద్యురాలు కెనిషా ఫ్రాన్సిస్‌తో జయం రవి స్నేహంగా ఉన్నాడని ప్రచారం సాగింది.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No 3-168, Pedda Brahmangaruveedi, Rajavaram, Rajavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin 533346. Ph 08246033999, 9246823333, 8099966647, Printed at Kumar Publications, H.No 9-125, Indiramma Colony, Rajavaram, Rajavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin 533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com